ninadam.in
తెలుగు దినపత్రిక
# నినాదం
నిఖార్సైన జర్నలిజం
గురువారం, సెప్టెంబరు 4, 2025 | సంపుటి - 21 | సంచిక 350 | వెల - 7 | పేజీలు - 12 - 8
Published from Hyderabad, Vijayawada Circulated from TS and AP.. Hyderabad, Karimnagar, Khammam, Mahabubnagar, Nalgonda, Nizamabad, Warangal, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Ananthapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam

## భగ్గుమంటున్న బంగారం ధరలు

### లక్షా పదివేల దిశగా పరుగులు



**న్యూఢిల్లీ,సెప్టెంబర్3(నినాదం):** బంగారం ధరలు భగ్గుమంటున్నాయి. గత 10 రోజులుగా పెరుగుతూ వస్తున్న గోల్డ్ రేట్స్.. ఎప్పుడూ లేని విధంగా కొత్త గరిష్ఠాన్ని తాకాయి. బుధవారం బులియన్ మార్కెట్‌లో 24 క్యారెట్ల 10 గ్రాముల పసిడి ధర రూ.1,06,970గా.. 22 క్యారెట్ల ధర రూ.98,050గా ట్రేడ్ అవుతోంది. ఈరోజు 24 క్యారెట్ బంగారం 10 గ్రాముల ధర రూ.880.. 22 క్యారెట్ బంగారం రూ.800 పెరిగింది. ఈ 10 రోజుల్లోనే ఏకంగా 5 వేలకు పైగా పెరగడం విశేషం.

▸▸తరువాయి 2లో..

## ఓటేస్తే భవిష్యత్‌కు గ్యారెంటీ అన్నారు



- యూరియా బస్తా కూడా ఇవ్వలేక పోతున్నారు
- రెండేళ్లుగా రైతులకు వరుస ఎరువుల కష్టాలు
- ఉల్లి ధరలు పతనమైనా పట్టించుకోవడం లేదు
- మార్కెట్ స్థిరీకరణ డబ్బులు ఏం చేశారు
- ఎక్స్ వేదికగా జగన్ విమర్శలు

చంద్రబాబూ.. మీకు ఓటేస్తే భవిష్యత్తుకు గ్యారంటీ- అన్నారు. కాని, రైతులకు గతంలో సులభంగా దొరికే బస్తా యూరియా కూడా ఇవ్వలేకపోతున్నారు.. ఇంత అధ్వాన్నంగా ప్రభుత్వాన్ని నడుపుతారా అంటూ వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు.

## సొంతంగా ఆదాయ వనరులపై దృష్టి

5

- స్థానిక సంస్థల బలోపేతానికిచర్యలు
- ఆదాయాల ఆధారంగా కేటగిరీలుగా విభజన
- 5వ రాష్ట్ర ఆర్థిక సంఘం సభ్యులతో చంద్రబాబు



స్థానిక సంస్థల బలోపేతానికి కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాలు అందించే ఆర్థిక సాయంతో పాటు- సొంత ఆదాయ వనరులు పెంచుకోవడం ద్వారా వేగంగా అభివృద్ధి సాధించడంపై అధికారులు దృష్టి పెట్టాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సూచించారు. వెనకబడిన, తలసరి ఆదాయం తక్కువ ఉన్న స్థానిక సంస్థలను కేటగిరీలుగా విభజించాలని ఆదేశించారు.

## కుమార్తెతో దర్శనమిచ్చిన కిమ్

### ఆమె తదుపరి కొరియా నేత అంటూ ప్రచారం

**బీజింగ్, నినాదం:** చైనా మిలిటరీ డే పరేడ్‌కు హాజరైన ఉత్తర కొరియా అధ్యక్షుడు కిమ్ జోంగ్ ఉన్ తన కుమార్తె కిమ్-జు-యేతో కనిపించారు. ఆయన వెంట తన 13 ఏళ్ల కుమార్తె కిమ్-జు-యే విదేశీ పర్యటనకు రావడం ఇదే తొలిసారి. దీంతో కిమ్ తర్వాత పాలనా పగ్గాలు ఆమె అందుకోనున్నారనే వార్తలకు ఇది సంకేతమని విశ్లేషకులు పేర్కొంటున్నారు. రెండో ప్రపంచయుద్ధంలో జపాన్‌పై విజయం సాధించి 80 ఏళ్లు పూర్తయిన సందర్భంగా చైనా ఏర్పాటు-చేసిన ఆయుధ ప్రదర్శన, సైనిక కవాతులో కిమ్‌తో పాటు- ఆయన కుమార్తె పాల్గొంది. కిమ్ బుల్లెట్ ప్రూఫ్ రైలులో మంగళవారం బీజింగ్‌కు చేరుకున్న విషయం తెలిసిందే. రైలు నుంచి దిగివస్తున్న సమయంలో ఆమె కిమ్ వెనక ఉన్నట్లు- అంతర్జాతీయ మీడియా వర్గాలు వెల్లడిరచాయి. మొదటిసారిగా 2022లో కిమ్ తన కుమార్తెను ప్రపంచానికి పరిచయం చేశారు. ఖండాంతర బాలిస్టిక్ క్షిపణి ప్రయోగస్థలం వద్దకు ఆమెను వెంట తీసుకువచ్చారు. అనంతరం 2023లో మిలిటరీ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా రాజధాని నగరం ప్యాంగ్యాంగ్‌లో ఐసీబీఎంలు, ఇతర ఆయుధాలను ప్రదర్శించిన సమయంలో కిమ్-జు-యే కనిపించింది. నాటినుంచి పలు అధికారిక కార్యక్రమాలకు కూడా హాజరవుతోంది. ఇలా పదేపదే కుమార్తెతో ప్రత్యక్షమవడం వెనక.. భవిష్యత్తులో పగ్గాలు తన వారసులకే దక్కుతాయన్న సంకేతాలను కిమ్ పంపుతున్నారని విశ్లేషకులు భావిస్తున్నారు. కిమ్-జు-యే మొదటిసారి కనిపించినప్పుడు ఆమె కిమ్ 'ప్రియమైన కుమార్తె'గా అక్కడి మీడియా అభివర్ణించింది. అనంతరం గౌరవనీయమైన కుమార్తె అంటూ ప్రస్తావించింది. ఈ విశేషణాన్ని అత్యంత గౌరవనీయులకు మాత్రమే ఉపయోగిస్తారు. ప్రస్తుతం ఆమె వయస్సు 13 ఏళ్లే కావడంతో.. వారసత్వ పగ్గాలు అప్పగించడానికి చాలా సమయం ఉందని ఉత్తర కొరియా వ్యవహారాలను గమనించే కొందరు నిపుణులు విశ్లేషిస్తున్నారు. కాగా దక్షిణకొరియా నిఘా వర్గాల ప్రకారం కిమ్‌కు ముగ్గురు పిల్లలు. తొలి సంతానం కుమారుడు. కిమ్ అనంతరం ఆయనకు రెండో సంతానంగా పుట్టిన కుమార్తె కిమ్-జు-యే అధికారాన్ని చేపట్టే అవకాశం ఉందని స్థానిక అధికారిక వర్గాలు పేర్కొంటున్నాయి.



6

## నా ఆరోగ్యం బాగానే ఉంది..

### పుకార్లను నమ్మకండి..

### మీడియా ముందు ప్రత్యక్షమైన ట్రంప్

ట్రంప్ ఆరోగ్యంగా లేరంటూ అమెరికా అధ్యక్షుడు అనారోగ్యంగా ఉన్నారని సోషల్‌మీడియాలో ఇటీవల రకరకాల ప్రచారాలు జరిగాయి. కొద్దిరోజులుగా ట్రంప్ బహిరంగంగా కనిపించకుండా ఉండటంతో తీవ్ర సందేహాలు, అనుమానాలు వ్యక్తమయ్యాయయి. పైగా ఆయన కుడిచేతిపై గాయాలతో కనిపించడం ఈ అనుమానాలను మరింత పెంచింది. వీటన్నింటిపై తాజాగా ట్రంప్ స్పందించారు. తాజాగా ఓవల్ ఆఫీసులో మీడియా ముందుకొచ్చిన ఆయన.. వాటన్నింటినీ ఫేక్ న్యూస్ అని ఆయన కొట్టిపారేశారు.



2

## విదేశాల నుంచి ఆగిన యూరియా దిగుమతులు

### కొరత అందుకేనని వెల్లడించిన కేంద్రం

### వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్రావు

**న్యూఢిల్లీ, నినాదం:** యుద్ధాల కారణంగా కేంద్రం ఇతర దేశాల నుంచి యూరియా దిగుమతి చేసుకోలేదని, అందువల్లనే కొరత ఏర్పడిరదని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. ఢిల్లీలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. దేశంలో యూరియా సరైన సమయంలో ఉత్పత్తి చేయలేదన్నారు. దేశవ్యాప్తంగా ఉన్న కొరత తెలంగాణను కూడా పీడిస్తోందని పేర్కొన్నారు.



2

## కేసీఆర్ వదిలిన బాణం కవిత

### పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్

**హైదరాబాద్, నినాదం:** కేసీఆర్ కుటుంబ సభ్యులు అవినీతి సొమ్మును పంచుకొని ఇప్పుడు తిట్టుకుంటున్నారని టీ-పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ అన్నారు. ఎమ్మెల్సీ కవిత వ్యాఖ్యలపై ఆయన స్పందించారు. కవిత చెప్పిన విషయాలన్నీ వాస్తవమేనని, రాష్ట్రంలో పదేళ్లపాటు- యథేచ్ఛగా దోపిడీ జరిగిందన్నారు. పంపకాల్లో విభేదాలు వచ్చి ఇప్పుడు బయటపడుతున్నారు. వాళ్ల పార్టీ లేకుండా వారే చేసుకుంటున్నారు. కవిత ఇన్నిరోజులు బాణాన్ని కేటీఆర్ మీదకు ఎక్కుపెట్టారు. అకస్మాత్తుగా ఆ బాణాన్ని హరీశ్‌రావు మీదకు తిప్పారు. అమెరికా వెళ్లి వచ్చాక కవిత వైఖరిలో మార్పు కనిపించింది. కవిత.. కేసీఆర్ వదిలిన బాణమని నా సందేహం. కేసీఆర్ కుటుంబంలో ఇది కొత్త నాటకం అని అన్నారు.

## కాంగ్రెస్ అంటేనే పేదలపక్షం

### ఇందిరమ్మ ఇల్లు లేని ఊరు ఉండదు

### ఆ బాధ్యతను నెరవేరుస్తున్న పొంగులేటి

- పదేళ్లుగా లేని రేషన్ కార్డులు ఇచ్చాం
- పేదలందరికి సన్నబియ్యం సరఫరా
- బిఆర్ఎస్ సచ్చిన పాము.. దానిని మళ్లీ మళ్లీ చంపడమెందుకు?
- లక్షకోట్లను పంచుకోవడంలో కేసీఆర్ కుటుంబంలో కలహాలు
- వారు కత్తులతో పొడుచుకుంటున్నారు
- వారి పంచాయితీలో తలదూర్చే సమయంమాకెక్కడిది
- ఇందిరమ్మ ఇళ్ల ప్రారంభంలో సిఎం రేవంత్ రెడ్డి



**ఖమ్మం ప్రతినిధి, సెప్టెంబర్3(నినాదం):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో సీఎం రేవంత్ రెడ్డి, జిల్లా ఇంచార్జి మంత్రి వాకాటి శ్రీహరి, రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, ఎంపిలు బలరాం నాయక్, రామ సహాయం రఘురాం రెడ్డి లతో కలిసి పర్యటించారు. జిల్లా పర్యటనకు విచ్చేసిన ముఖ్యమంత్రికి కలెక్టర్ జితేష్ వి. పాటిల్, ఎస్పి బి. రోహిత్ రాజు ఘన స్వాగతం పలికారు. బెండలపాడు గ్రామంలోని పూర్తయిన ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశ కార్యక్రమంలో ముఖ్యమంత్రి పాల్గొని ఇందిరమ్మ ఇండ్ల పైలాన్ ను ఆవిష్కరించి లబ్ధిదారులతో కాసేపు ముచ్చటించారు.

▸▸తరువాయి 2లో..

హనుమాన్ గుడి లేని ఊరు ఉండొచ్చు గానీ.. ఇందిరమ్మ ఇల్లు లేని ఊరు ఉండదని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. పేదలందరికీ ఇళ్లు వచ్చేలా చేయాలన్నా.. ధరణి భూతం నుంచి రైతులకు విముక్తి కల్పించాలన్నా సమర్థుడైన మంత్రి కావాలని భావించా. అందుకే, పార్టీ అధిష్ఠానాన్ని ఒప్పించి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డికి గృహ నిర్మాణ, రెవెన్యూ శాఖలు అప్పగించా. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ కార్యక్రమాన్ని మంత్రి విజయవంతం చేశారని అన్నారు.

## పాలమూరును ఎండబెట్టిన కెసిఆర్

- ఎంపిగా గెలిపించినా పట్టించుకోని నేత
- తెలంగాణ వస్తే అభివృద్ధి జరుగుతుందని మోసపోయాం
- గ్రీన్ ఛానల్ ద్వారా ప్రాజెక్టులకు నిధులు మంజూరు
- మూసాపేట కార్నింగ్ కంపెనీలో రెండో యూనిట్ ప్రారంభం
- అవకాశాలను అంది పుచ్చుకోవాలని సీఎం రేవంత్ పిలుపు



వివరాలు 2

## కేటీఆర్‌కూ ఇదే గతే..

### బీఆర్ఎస్‌ను హస్తగతం చేసుకునే కుట్రలు

- నన్ను బయటకు పంపేందుకు ఎప్పటినుంచో ప్లానులు
- కెసిఆర్ ఇది గుర్తించి ముందుకు సాగాలి
- గుంటనక్కలు హరీష్, సంతోష్‌ల పట్ల జాగ్రత్త
- రేవంత్‌తో కుమ్మక్కయిన హరీష్ రావు
- మీడియా సమావేశంలో కవిత సంచలన వ్యాఖ్యలు



**హైదరాబాద్, (నినాదం):** బిఆర్ఎస్‌ను హస్తగతం చేసుకునేందుకు గుంటనక్కల్లా చుట్టూ చేరిన హరీష్ రావు, సంతోష్ రావులతో జాగ్రత్త అంటూ కెసిఆర్ తనయ కవిత హెచ్చరించారు. అధికారంలో ఉండగా అడ్డగోలుగా సంపాదించుకున్న వీరు ఇప్పుడు మీకు కూడా ఎసరు పెట్టే పనిలో ఉన్నారు..తస్మాత్ జాగ్రత్త అని అన్నారు. అన్నా రామన్నా నీవు కూడా వరితో జాగ్రత్త అంటూ హెచ్చరికలు చేశారు.

- రెండు దశాబ్దాలు పార్టీ కోసం కష్టపడ్డా
- ఇదా నాకు దక్కిన గౌరవం
- పార్టీకి, ఎమ్మెల్సీ పదవికి కవిత రాజీనామా
- సస్పెండ్ చేయడంతో నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడి
- సంతోష్‌కు ధనదాహం ఎక్కువే
- పోచంపల్లి శ్రీనివాసరెడ్డితో వెంచర్లు
- హరీష్ రావు బబుల్ షూటర్
- సమస్యను సృష్టించి సాల్వ్ చేసానని చెప్తాడు : కవిత

2 6 లో..

## కన్న తల్లే కడతేర్చింది



- వీడిన వర్షిణీ హత్య మిస్టరీ
- ప్రియుడితో కలిసి భర్త.. కూతురు హత్య
- వివరాలు వెల్లడించిన ఎస్పీ కిరణ్ ఖరే
- 24గంటల్లో మిస్టరీ ఛేధించిన పోలీసులు

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలం మేడిపల్లి అటవీ ప్రాంతంలో అనుమానస్పద స్థితిలో మృతి చెందిన కప్పల వర్షిణీ హత్య మిస్టరీ వీడింది. పోలీసుల విచారణలో కన్నతల్లే ప్రియుడితో కలిసి హత్య చేసిందని తేలింది. సభ్య సమాజం సిగ్గుపడే రీతిలో జరిగిన ఈ సంఘటన రాష్ట్ర వ్యాప్తంగా కలకలం రేపింది. హత్య కేసును ఛేధించి నిందితులను అరెస్ట్ చేసిన విషయాన్ని జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే వెల్లడించారు. బుధవారం కాటారం పోలీస్‌స్టేషన్ ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన సంఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు తెలిపారు. గత నెల 28న కాటారం పోలీస్ స్టేషన్ పరిధిలో కమలాపూర్ క్రాస్ రోడ్డు సమీపంలో గుర్తు తెలియని యువతి మృతదేహం నేషనల్ హైవే పక్కన పడి ఉందని, శవానికి చుట్టు పక్కల క్షుద్ర పూజలు చేసినట్టుగా ఆనవాళ్లు ఉన్నాయని

▸తరువాయి 2లో..

## వచ్చే ఎన్నికల్లో తెలంగాణలో బీజేపీదే అధికారం



- రామచంద్రరావు అధ్యక్షుడు కావడంతో కార్యకర్తల్లో విశ్వాసం
- గోల్కొండ కోటపై కాషాయ జెండా ఎగరేయడం తథ్యం
- కేంద్ర హోమ్ శాఖ సహాయ మంత్రి బండి సంజయ్

2

**కరీంనగర్, సెప్టెంబర్ 3(నినాదం):** బీజేపీ స్టేట్ చీఫ్ ఎన్. రామచంద్రరావు పార్టీకి చేసిన సేవలు, త్యాగాలు, ప్రజల కోసం చేసిన పోరాటాలు అనేకం.అని కేంద్ర మంత్రి బండి సంజయ్ అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, కష్టపడి పనిచేస్తే పదవులు దక్కుతాయనడానికి రామచంద్రరావు ఉదాహరణ. అన్నారు. ఎంతో మంది కార్యకర్తలు అరెస్టైతే కోర్టుల్లో వాదించి వారిని విడిపించిన నాయకుడు రామచంద్రరావు. బీజేపీలో అద్భుతమైన లీగల్ టీం ఉంది. కాంగ్రెస్ కు సరైన లీగల్ టీం లేదు కాబట్టే అన్నింట్లోనూ ఫెయిలవుతున్నారు.

### కాళేశ్వరం అవినీతిపై కావాలనే కాలయాపన

ఫోన్ ట్యాపింగ్‌పై ఎందుకు అడగడం లేదు

మీడియాతో మంత్రి బండి సంజయ్

## 6న హైదరాబాద్ గణేశ్ నిమజ్జనం

### హాజరవుతున్న హోంమంత్రి అమిత్ షా

**హైదరాబాద్, నినాదం:** హైదరాబాద్‌లో నిర్వహించే గణేశ్ నిమజ్జనంలో పాల్గొనేందుకు ఈ నెల 6న కేంద్ర హోంశాఖమంత్రి అమిత్ షా రానున్నారు. మోజంజాహి మార్కెట్ వద్ద గణేశ్ విగ్రహాలకు స్వాగతం పలికి ప్రసంగిస్తారు. ఆరోజు మధ్యాహ్నం 1:10కి ప్రత్యేక విమానంలో బేగంపేట విమానాశ్రయానికి చేరుకుంటారు . అక్కడి నుంచి నేరుగా ఐటీసీ కాకతీయకు చేరుకుంటారు. భోజన విరామం అనంతరం మధ్యాహ్నం 2 నుంచి 3 గంటల వరకు బీజేపీ ముఖ్య నేతలతో భేటీ-కానున్నారు. రాష్ట్రంలో నెలకొన్న తాజా రాజకీయ పరిస్థితులు, పార్టీ బలోపేతం, స్థానిక సంస్థల ఎన్నికల సమాయత్తంపై ఆరా తీయనున్నట్లు- పార్టీ వర్గాలు తెలిపాయి.

2

## భారత్‌లో ఆశ్రయం పొందుతున్న హిందువులకు ఊరట

### పాస్‌పోర్టు లేకున్నా ముస్లిమేతర శరణార్థులకు ఆశ్రయం

పాకిస్థాన్, బంగ్లాదేశ్, అఫ్గానిస్థాన్ నుంచి వచ్చి భారత్‌లో ఆశ్రయం పొందుతున్న మైనార్టీలకు కేంద్రం ఊరట కల్పించింది. వివిధ రకాల కారణాలతో డిసెంబరు 31, 2024 తేదీ లోపు భారత్‌కు వచ్చిన ముస్లిమేతర శరణార్థుల వద్ద పాస్‌పోర్టు, ఇతర పత్రాలు లేకపోయినా వారు భారత్‌లో ఉండేందుకు అనుమతిస్తున్నట్లు కేంద్ర హోంశాఖ వెల్లడించింది.

## భగ్గుమంటున్న బంగారం ధరలు

మొదటిపేజీ తరువాయి

చరిత్రలో ఎన్నడూ లేని విధంగా బంగారం లక్షా పది వేల రూపాయల చేరువకు వచ్చేసింది. హైదరాబాద్ మార్కెట్‌లో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,06,970గా.. 22 క్యారెట్ల ధర రూ.98,050గా కొనసాగుతోంది. విశాఖ, విజయవాడలో కూడా ఇవే ధరలు కొనసాగుతున్నాయి. దేశ రాజధాని ఢిల్లీలో 24 క్యారెట్ బంగారం 10 గ్రాముల ధర రూ.1,07,120గా.. 22 క్యారెట్ ధర రూ.98,200గా ట్రేడ్ అవుతోంది. ధరలు పెరుగుతుండడంతో సామాన్యులు కంగారుపడి పోతున్నారు. ఇక దీపావళి నాటికి బంగారం ధరలు ఎలా ఉంటాయో అని –టె–న్షన్ పడుతున్నారు. మరోవైపు వెండి ధర కూడా బంగారం బాటలోనే నడుస్తోంది. గత ఐదు రోజులుగా వెండి పెడుతోంది. బులియన్ మార్కెట్‌లో కిలో వెండిపై ఈరోజు రూ.900 పెరిగి.. రూ.1,27,000గా నమోదైంది. హైదరాబాద్ మార్కెట్‌లో కిలో వెండి లక్షా 37 వేలుగా ఉంది. బుధవారం ఉదయం 10 గంటల వరకు గుడ్ రిటర్న్స్ వెబ్‌సైట్లో నమోదైన గోల్డ్, సిల్వర్ ధరలు ఇవి. ప్రాంతాల వారీగా ధరల్లో మార్పులు ఉంటాయన్న విషయం తెలిసిందే.

## విదేశాల నుంచి ఆగిన యూరియా దిగుమతులు

రాష్ట్రానికి 9.8 లక్షల టన్నుల్లో 5.3 లక్షల టన్నులే సరఫరా చేశారు. ప్రతి నెలలో పంపిణీ చేయాల్సిన యూరియాలో కోత పెట్టారు. సెప్టెంబర్‌లో రావాల్సిన 1.6 లక్షల టన్నులు సరఫరా చేయలేదు. ఇతర దేశాల నుంచి వస్తోన్న యూరియానే సరఫరా చేస్తున్నారు. రామగుండం పరిశ్రమ నుంచి కూడా ఒక్క బస్తా ఇవ్వలేదు. కొరత కారణంగా రాష్ట్ర రైతులు ఆందోళనలో ఉన్నారు. అన్ని పంటలకు సెప్టెంబర్‌లో యూరియా చివరి కోటా వేయాల్సి ఉంటుందన్నారు. ఇటీవల భారీ వర్షాల వల్ల ఆరేడు జిల్లాల్లో అన్ని శాఖల్లో తీవ్ర నష్టం సంభవించింది. రాష్ట్రంలో పంటలు, రోడ్లు, మౌలిక సౌకర్యాలు దెబ్బతిన్నాయి. చేనేత రంగంపై పన్నులు ఉండకూడదని కేంద్రంపై ఒత్తిడి తెస్తున్నాం. వ్యవసాయ పరికరాలపై జీఎస్టీ రద్దు చేయాలని కేంద్రాన్ని కోరుతున్నాం. ఆయిల్‌పామ్ దిగుమతిపై సుంకాలు 40 శాతానికి పెంచాలని తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. భారత రాష్ట్ర సమితి నుంచి కవిత సస్పెన్షన్ వ్యవహారంతో తమకు సంబంధం లేని వ్యవహారం అని తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. కాళేశ్వరం వ్యవహారాన్ని సీబీఐ విచారణకు ఇచ్చినట్లు– తెలిపారు. ఏది ఉన్నా.. వాళ్లే చూసుకుంటారన్నారు. ఇదిలావుంటే ఢిల్లీ పర్యటనలో భాగంగా కేంద్ర వ్యవసాయ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌ని తెలంగాణ రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కలిశారు. ఆయిల్ పామ్ గెలలకు టన్నుకు రూ. 25000 కనీస మద్దతు ధర కల్పించేలా ఆయిల్ పామ్ దిగుమతి సుంకాన్ని 44 శాతానికి పెంచాలని మంత్రి విజ్ఞప్తి.చేశారు. తెలంగాణలోని నారాయణపేట, ములుగు, కొమురంభీం ఆసిఫాబాద్, సంగారెడ్డి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలను ప్రధాన్ మంత్రీ ధన్–ధాన్య కృషి యోజన పథకంలో చేర్చాలని విజ్ఞప్తి చేశారు. వ్యవసాయ యంత్రాలపై, మైక్రో ఇరిగేషన్ పరికరాలపై ఉన్న 12 శాతం జిఎస్టీని మినహాంచాలని విజ్ఞప్తి చేశారు. పాస్ఫరస్, పొటాషియం, సల్ఫర్ వంటి పోషకాలపై సబ్సిడీ పెంచి యూరియాతో సమానంగా ధరలో సమతుల్యత తీసుకురావాలని మంత్రి తుమ్మల కోరారు.

## తెలంగాణలో బీజేపీదే అధికారం

మొదటిపేజీ తరువాయి

రామచంద్రరావు అధ్యక్షుడు కావడం కార్యకర్తల్లో విశ్వాసం ఏర్పడిందన్నారు. తెలంగాణలో ఎప్పుడు ఎన్నికలు జరిగినా రామచంద్రరావు నాయకత్వంలో బీజేపీ అధికారంలోకి రావడం ఖాయం. రామచంద్రావు ఆధ్వర్యంలో గొల్లకొండ కోటపై కాషాయ జెండా ఎగరేయడం తథ్యం. బీఆర్ఎస్ పార్టీ పేరెత్తితే జనం అసహ్యించు కుంటున్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆ పార్టీతో కుమ్మక్కై వత్తాసు పలుకుతున్నారు. కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో అత్యధిక సీట్లను గెలిపించి రామచంద్రరావుకు అప్పగిస్తా. పోటీ చేసే అభ్యర్థులను గెలిపించే బాధ్యత నాది అన్నారు.కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో బీజేపీ సింబల్ పై పోటీ చేసే బీజేపీ అభ్యర్థులను గెలిపించండి. ఏ గ్రామంలోనైతే బీజేపీ అభ్యర్థిని ఎంపీటీసీగా గెలిపించు కుంటారో ఆ గ్రామానికి 5 లక్షల రూపాయలు ఇస్తా. ఏ మండలంలోనైతే బీజేపీ అభ్యర్థిని జడ్పీటీసీని గెలిపించుకుంటారో ఆ మండలానికి 10 లక్షలు ఇస్తా. దీంతోపాటు మొన్నటి దాకా సర్కార్ స్కూళ్లలో చదివే టెన్త్ క్లాస్ విద్యార్థులకు సైకిళ్లను పంపిణీ చేసినం. బీజేపీని గెలిపించిన వెంటనే 9వ తరగతి విద్యార్థులకు కూడా త్వరలోనే సైకిళ్లను ఇస్తా. మోదీ బర్త్ డే కానుకగా వాటిని పంపిణీ చేస్తా. వచ్చే ఏడాది విద్యా సంవత్సరం ఆరంభంలోనే 1 నుండి 6వ తరగతి చదివే విద్యార్థులందరికీ మోదీ కిట్స్ ఇస్తామన్నారు.ఈ కార్యక్రమం లో జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణ రెడ్డి, మాజీ ఏంఎల్ఏ బోడిగె శోభ, మాజీ మేయర్ సునీల్ రావు, మాజీ డ్యాపుటి మేయర్ గుగ్గిళపు రమేష్, మాజీ కార్పొరేటర్స్, కొలగాని శ్రీనివాస్, పార్లమెంట్ కన్వీనర్ ప్రవీణ్ రావు తదితరులు పాల్గొన్నారు.




## కాళేశ్వరం అవినీతిపై కాలయాపన

కాళేశ్వరం అవినీతిపై ఎన్డీఎస్ఏ, విజిలెన్స్ రిపోర్టులు వచ్చాక కూడా కాలయాపన చేశారని, ఇప్పుడు సీబీఐకి అప్పగిస్తున్నారని కేంద్రమంత్రి బండి సంజయ్ విమర్శించారు. మరి ఫోన్ ట్యాపింగ్ కేసును సీబీఐకి ఎందుకు ఇవ్వట్లేదో చెప్పాలని డిమాండ్ చేశారు. కవిత భారత రాష్ట్ర సమితికి రాజీనామా చేస్తే ఏంటని ప్రశ్నించారు. కాళేశ్వరం నుంచి దృష్టి మరల్చేందుకే కవిత అంశం ముందుకు వచ్చిందన్నారు. కాళేశ్వరం, గొర్రెలు, బర్రెల కుంభకోణంపై చర్చ జరగాలని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ అవకతవకలపై సీబీఐ వేయాలని తొలుత డిమాండ్ చేసింది తామేనని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ స్పష్టం చేశారు. అయితే తమ డిమాండ్‌పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రెండేళ్ల కాలయాపన చేశారని మండిపడ్డారు. బుధవారం కరీంనగర్‌లో కేంద్ర మంత్రి బండి సంజయ్ మాట్లాడుతూ.. జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ రిపోర్ట్ ఆధారంగా సీబీఐ విచారణ ఎలా చేస్తుందంటూ ఆయన సందేహం వ్యక్తం చేశారు. కమిషన్ రిపోర్ట్ బీఆర్ఎస్ చేతిలో పెట్టి.. సీబీఐతో విచారణా అని ఆయన వ్యంగ్యంగా ప్రశ్నించారు. ఘోష్ కమిషన్ రిపోర్ట్ బీఆర్ఎస్‌కు ఇచ్చి.. దొంగ చేతికి సీఎం రేవంత్ రెడ్డి తాళాలు ఇచ్చారంటూ ఎద్దేవా చేశారు. కాళేశ్వరంలో అవినీతి జరిగిందంటూ బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ బిడ్డ కవిత చెప్పిందని ఈ సందర్భంగా కేంద్ర మంత్రి బండి సంజయ్ గుర్తు చేశారు. కేసీఆర్ బిడ్డ రాజీనామా చేస్తే ఏమవుతుందంటూ కేంద్ర మంత్రి బండి సంజయ్ సందేహం వ్యక్తం చేశారు. కవితను సస్పెండ్ చేస్తే ఎం? చేయకపోతే ఎం? అంటూ అభిప్రాయపడ్డారు. పార్టీ అంతర్గత వ్యవహారాన్ని కావాలనే బయటకు తెచ్చారని ఆయన పేర్కొన్నారు. కాళేశ్వరం అవినీతిని డైవర్ట్ చేయడానికే.. తెరపైకి కవిత అంశం తీసుకు వచ్చారని కేంద్ర మంత్రి సంజయ్ విశ్లేషించారు. కవిత ఎపిసోడ్‌తో తెలంగాణకు ఏమైనా లాభం ఉందా? అంటూ బండి సంజయ్ ప్రశ్నించారు.

# కాంగ్రెస్ అంటేనే పేదలపక్షం

మొదటిపేజీ తరువాయి



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చంద్రుగొండ మండలం బెండాలపాడులో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు ఏర్పాటు చేసిన గృహ ప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న అనంతరం దామరచర్లలో నిర్వహించిన బహిరంగసభలో సీఎం ప్రసంగించారు. ఇల్లులేని ప్రతి పేదవాడికి ఇల్లు ఇస్తామని గతంలో వైఎస్ఆర్ ప్రకటించారు. రాష్ట్రంలో 2004 నుంచి 2014 మధ్య 22 లక్షల ఇందిరమ్మ ఇళ్లను కాంగ్రెస్ ప్రభుత్వం కట్టించి ఇచ్చింది. ఇందిరమ్మ ఇళ్లలోకి పేదలు ప్రవేశించినప్పుడు వచ్చే ఆనందం వెలకట్టలేనిది. పేదల కష్టాలు మాకు తెలుసు కాబట్టే .. పేదరికాన్ని రూపుమాపాలని నిర్ణయించుకున్నాం. రాష్ట్ర ప్రజలకు పదేళ్లపాటు–.. కొత్త రేషన్ కార్డులు అంటే ఏంటో తెలియదు. మా ప్రభుత్వం రాగానే లక్షలాది రేషన్ కార్డులు, ఇళ్లు ఇచ్చాం. మేము ఏ బియ్యం తింటున్నామో.. పేదలకూ అవే సన్నబియ్యం ఇస్తున్నాంఅని రేవంత్‌రెడ్డి అన్నారు. బీఆర్ఎస్ విషనాగు. ఈ పాములో కాలకూట విషం ఉంది. అయితే, ప్రజలు దాని కోరలు ఎప్పుడో పీకేశారని సీఎం రేవంత్‌రెడ్డి తీవ్రంగా విమర్శించారు. హరీష్ రావు సీఎం రేవంత్ రెడ్డితో కుమ్మక్కయ్యారంటూ కవిత చేసిన వ్యాఖ్యలపైనా ఆయన స్పందించారు. లక్ష కోట్లు– దోచుకున్న వ్యక్తి ఇంట్లో కలహాలు మొదలయ్యాయి. పంపకాల్లో తేడాలు వచ్చి ఒకరినొకరు కొట్టుకుంటున్నారు. అక్క, అన్న, చెల్లి, బావ ఒకరినొకరు కత్తులతో పొడుచుకుంటున్నారు. దోపిడీ సొమ్ము వాళ్లింట్లో చిచ్చు పెట్టింది. సంపాదించుకున్న టీవీలు, పేపర్ల కోసం కొట్టుకుంటున్నారు. వాళ్లు వాళ్లు కొట్టు–కుంటూ మాపై నిందలు వేస్తున్నారు. మీ పంచాయితీల్లోకి మమ్మల్ని లాగొద్దు.

చచ్చిన పామును మళ్లీ చంపాల్సిన అవసరం మాకేముంది. బీఆర్ఎస్ ను ప్రజలే బొందపెట్టారని సీఎం రేవంత్ మండిపడ్డారు. దామరచర్ల బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ, సొంతిల్లు అనేది ప్రతి పేదవాడి జీవితస్వప్నం అని.. గత పదేళ్లు పేదలకు ప్రభుత్వ ఇళ్లు దక్కలేదని అన్నారు. ఏటా 2 లక్షల ఇళ్లు కట్టినా పదేళ్లలో 20 లక్షల మందికి వచ్చేవని.. కానీ డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు అంటూ గత ప్రభుత్వం ప్రజలను మభ్యపెట్టిందని విమర్శించారు. ఇప్పుడు ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల కళ్లలో ఆనందం కనబడుతోంది. అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. బీఆర్ఎస్ తెచ్చిన ధరణికి పాతరేసి భూభారతి తీసుకొచ్చి రైతుల సమస్యలు పరిష్కరించామని వెల్లడిరచారు. మునుపెన్నడూ లేని విధంగా రేషన్ షాపుల్లో సన్నబియ్యం సరఫరా చేస్తున్నామని అన్నారు. మన పిల్లలు బర్రెలు, గొర్రెలు కాచుకోవాలని కేసీఆర్ పార్టీ వాళ్లు అంటారని.. వాళ్ల పిల్లలు మాత్రం చదువుకుని రాజ్యం ఏలి దోచుకుంటారట అంటూ తీవ్రంగా విమర్శించారు. టీవీలు, పేపర్లు సంపాదించుకున్నారు.. వాటి కోసం కొట్టు–కుంటు–న్నారని ఆరోపించారు. దోపిడీ సొమ్మే ఇవాళ వాళ్ల మధ్య చిచ్చు పెట్టిందని, వాటాల కోసం వాళ్లు వాళ్లు కొట్టుకుంటూ మాపై నిందలు వేస్తున్నారని ఫైర్ అయ్యారు. బీఆర్ఎస్ పార్టీని ప్రజలే బొంద పెట్టారని.. సచ్చిన పామును చంపాల్సిన అవసరం మాకేముందని ఎద్దేవా చేశారు. మీ కుటుంబ పంచాయితీలోకి మమ్మల్ని లాగొద్దని హెచ్చరించారు. బెండాలపాడులో ఇందిరమ్మ ఇళ్ల పైలాన్???ను ఆవిష్కరించారు సీఎం రేవంత్. అనంతరం ఇందిరమ్మ ఇళ్లను ప్రారంభించి లబ్దిదారులతో కలిసి గృహ ప్రవేశం చేశారు. తెలంగాణ తొలి దశ ఉద్యమం ఖమ్మం జిల్లా పాల్వంచలోనే మొదలైందని, ఖమ్మం జిల్లా ప్రజల తెలంగాణకు దిశ దిశను చూపించారన్నారు. ప్రజలు కష్టాల్లో ఉన్నప్పుడు అండగా నిలబడాలని కమ్యూనిస్టులు కాంగ్రెస్‌తో కలిశారు. ఇది ఎన్నికల స్టంట్ కాదు. ప్రజలు ఆలోచన చేయాలి. రోటి, కప్డా, మకాన్ అనే నినాదాన్ని నాడు ఇందిరమ్మ కొనసాగిస్తే, అదే నినాదాన్ని నేడు కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తోంది. దివంగత నేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి గల్లీ గల్లీ.. ఊరు ఊరు తిరిగి ప్రతి పేదవాడికి 25 లక్షల ఇండ్లు కట్టించి ఇచ్చారు. ఇందిరమ్మ ఇండ్లు ఉన్న ఊర్లోనే ఓట్లు– అడుగుతామని 2023 ఎన్నికల్లో కేసీఆర్‌కు సవాలు విసిరా. పేదలు ఇందిరమ్మ ఇళ్లలోకి గృహ ప్రవేశం చేసినప్పుడు కలిగిన ఆనందం నేను జూబ్లీహిల్స్‌లో గృహప్రవేశం చేసిన రోజు కూడా రాలేదన్నారు. 4500 ఇండ్లు కేవలం అశ్వరావు పేటకు ఇచ్చా. కొందరికి పేదరికం అంటే ఎక్స్ కర్షన్.. మేము పేద వర్గంలో పుట్టి పెరిగి, వారితో అన్ని సమానంగా పంచుకున్నాం. పేదలుగా బతకడం మా జీవన విధానం. పేదరికం తెలిసి, కుటుంబ సభ్యులుగా భావించే పార్టీ కాంగ్రెస్ పార్టీ. ఇందిరమ్మను పేద ప్రజల గుండెల్లో అమ్మలా గుడి కట్టుకున్నారు. పేదలు కళ్లు కాయలు కాసేలా వేచి చూసిన గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఎలాంటి సంక్షేమం అందలేదు. ఉమ్మడి ఖమ్మం జిల్లా సమయ స్ఫూర్తి కలిగిన జిల్లా. అందుకే ఈ జిల్లా నుంచి ముగ్గురు మంత్రులను చేశాం. ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీకి అండగా ఉండాలి. పదేళ్లు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి ఉండి ఉంటే పేద వర్గాల కష్టాలు తీరిపోయేవని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ ఎంపీ పోరిక బలరాం నాయక్, రాష్ట్ర హౌజింగ్ ఎండి వి.పి. గౌతం, సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి, వైరా మాలోతు మాలోతు రాందాస్ నాయక్, ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, రాష్ట్ర ఇరిగేషన్ అభివృద్ధి సంస్థ చైర్మన్ మువ్వా విజయ్ బాబు, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర రావు, అదనపు కలెక్టర్ లు, భద్రాచలం సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ట, స్వయం సహాయక సంఘ సభ్యులు, ప్రజలు, సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# కన్న తల్లే కడతేర్చింది

మొదటిపేజీ తరువాయి

సమాచారం వచ్చిందన్నారు. ఈ క్రమంలో ఎస్సై ఆకుల శ్రీనివాస్, సిఐ నాగార్జున రావు, డిఎస్పి సూర్యనారాయణ సంఘటన స్థలానికి వెళ్లి పరిశీలించగా చనిపోయిన యువతి చిట్యాల మండలం ఒడితల గ్రామానికి చెందిన కప్పల వర్షిణిగా గుర్తించారు. అయితే ఈ యువతి గత నెల 03 నుండి కనిపించడం లేదని వర్షిని తల్లి కప్పల కవిత చిట్యాల పోలీస్ స్టేషన్ లో 06న ఫిర్యాదు చేసిందని, తన కూతురు గురించి తాను, కుటుంబ సభ్యులు పోలీసులు యువతి ఆచూకీ కోసం గాలిస్తున్నారని తెలిపిందన్నారు. ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు క్షుద్ర పూజల కోసం చంపి ఉంటారని అనుమానం వ్యక్తం చేస్తూ ఫిర్యాదు చేసింది. హత్య కేసు నమోదు చేసిన కాటారం డిఎస్పి సూర్యనారాయణ ఆధ్వర్యంలో సిఐ నాగార్జున రావు విచారణ చేపట్టారు. ఈనెల 02న సిఐ నాగార్జున రావు తన సిబ్బందితో గంగారం క్రాస్ రోడ్ సమీపంలో వాహన తనిఖీ చేస్తుండగా టీవీఎస్ ఎక్సెల్ మోటార్ సైకిల్ పై మృతురాలి తల్లి కప్పల కవిత, మరొక వ్యక్తితో కొయ్యూరు నుండి కాటారం వైపుగా వస్తుండగా పోలీసులను చూసి తమ వాహనాన్ని అక్కడే వదిలేసి పారిపోయే ప్రయత్నం చేశారు. పోలీసులు వెంబడించి పట్టుకొని విచారించగా నేరాన్ని అంగీకరించినట్లు తెలిపారు. చిట్యాల మండలం ఒడితల గ్రామానికి చెందిన కప్పల కుమారస్వామి అను వ్యక్తికి తన మొదటి భార్య చనిపోగా గత 24 సంవత్సరాల క్రితం కొయ్యూరు మండలం తాడిచెర్ల గ్రామానికి చెందిన మాదర వేణి కవితను రెండో వివాహం చేసుకోగా వీరి ఇరువురికి ఇద్దరు ఆడసంతానం ఉన్నారు. పెద్దమ్మాయి వర్షిని, చిన్నమ్మాయి హన్సిక అని తెలిపారు. చిన్నమ్మాయికి వివాహమై ఇంటి నుండి వెళ్లిపోగా ఓడతల గ్రామంలో పెద్దమ్మాయి వర్షిని తోపాటు భార్యాభర్తలు వ్యవసాయం చేసుకుంటూ జీవిస్తున్నారు. గత ఐదు సంవత్సరాల క్రితం కవిత భర్తకు పక్షవాతం వచ్చి ఇంటికి పరిమితమైనట్లు వివరించారు. కవితకు తన గ్రామానికి చెందిన అవివాహితుడైన జంజర్ల రాజ్ కుమార్ అనే వ్యక్తితో పరిచయం ఏర్పడి అక్రమ సంబంధం గా మారింది. గత మూడు సంవత్సరాల నుండి వీరు ఇరువురు తరచూ కలుసుకునేవారు. ఈ విషయం కొన్ని నెలల క్రితం కుమారస్వామికి తెలియడంతో కుటుంబంలో తరచూ తగాదాలు జరిగేవి. రాజ్ కుమార్ కవితలు ఇరువురు కలుసుకునుటకు భర్త అడ్డం వస్తున్నాడని అతని అడ్డును తొలగించాలని జూన్ 25 న తన కూతురు ఇంట్లో లేని సమయంలో పక్షవాతంతో మంచంపై పడుకొని ఉన్న భర్తను కవిత కదలకుండా కాళ్లు పట్టుకోగా రాజ్ కుమార్ నోరు మూసి గొంతు నొలిమి హత్య చేసి అక్కడి నుండి వెళ్లి పోగా కవిత తన భర్త అనారోగ్య కారణంతో చనిపోయాడని ఊరివారిని బంధువులని నమ్మించి అంత్యక్రియలు జరిపించిందన్నారు. అటు తర్వాత కొన్ని రోజులకు ఈ విషయమై తన పెద్ద కూతురైన వర్షిని



తరచూ తన తల్లిని నిలదీయడం, తన తల్లిని కలవడానికి తరచూ వస్తున్న రాజ్ కుమార్ ని అడ్డుకోవడంతో ఈ ఒక్క అమ్మాయిని అడ్డు తొలగిస్తే తమ అక్రమ సంబంధానికి ఎటువంటి అడ్డంకులు ఉండవని రాజ్ కుమార్ తెలుపగా దానికి అంగీకరించిన కవిత ఇద్దరు కలిసి ముందస్తు పన్నాగంతో గత నెల 02 అర్ధరాత్రి సమయంలో ఇంట్లో గాఢ నిద్రలో ఉన్న తన కూతురు వర్షినిని తన భర్తను చంపిన విధంగానే ఇరువురు కలిసి హత్య చేసి మృతురాలని తన ఇంట్లో ఉన్న సంచిలో మూటకట్టి ఇంటి వెనకాల ఉన్న చెట్ల పొదలలో దాచిపెట్టారని, అదే రోజు రాత్రి సమయంలో మూటను అక్కడి నుండి ఒడిదల గ్రామ శివారులో ఉన్న గవర్నమెంట్ హాస్పిటల్ వెనకాల ఉన్న దుబ్బగట్టుగుట్ట చెట్ల పొదలలో పడవేసినట్లు తెలిపారు. గత నెల 06 కప్పల కవిత చిట్యాల పోలీస్ స్టేషన్ కి తన బంధువుల ఒత్తిడి మేరకు తన కూతురైన వర్షిని కనిపించడం లేదని ఫిర్యాదు చేయగా చిట్యాల పోలీస్ స్టేషన్లో మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారని, అది అలా ఉండగా దుబ్బ గట్టుగుట్టలో దాచిన శవంను రాజకుమార్ రెండు రోజులకు ఒకసారి వెళ్లి చూసి వస్తూ ఆ శవాన్ని ఎవరైనా చూస్తే వారి ఇరువురి పైకి వస్తుందనే భయంతో గత నెల 25న యూరియా సంచిలో ఉంచి దానికి తాడు కట్టి తనకు చెందిన టీవీఎస్ ఎక్సెల్ మోటార్ సైకిల్ పైన మధ్యలో శవాన్ని ఉంచుకొని ఒడిదల గ్రామం నుంచి తీసుకొని వచ్చి కమలాపూర్ క్రాస్ రోడ్ దాటిన తర్వాత కాటారం వైపుగా నేషనల్ హైవే కి పక్కన పడవేశాడని, ఈ హత్య వారి పైకి రాకూడదని పోలీసుల దృష్టి మరల్చడం కోసం రాజకుమార్ శవం పైన పసుపు కుంకుమ చల్లి నిమ్మకాయలు ఉంచి శవం చుట్టూ ఇనుప మేకులు కొట్టి క్షుద్ర పూజలు చేసి చంపినట్లుగా చిత్రీకరించి అక్కడ నుండి ఒడితల గ్రామానికి వెళ్లిపోయిందన్నారు. ఈ విషయాలు బయటకి వస్తుందన్న భయంతో రాజ్ కుమార్ తో కలిసి గ్రామం నుండి వెళ్లిపోయి మహారాష్ట్రలో ఏదో ఒక పని చేసుకుంటూ ఇద్దరం కలిసి జీవిద్దామనే ఆలోచనతో ఇరువురు వెళ్తుండగా పోలీసులు పట్టుకుని అరెస్టు చేసి రిమాండ్ నిమిత్తం కోర్టుకు తరలించినట్లు వివరించారు. కాగా ఈ హత్య కేసులను చాకచక్యంగా చేదించిన కాటారం డీఎస్పీ సూర్యనారాయణ, విచారణ అధికారి సిఐ నాగార్జున రావు, కాటారం ఎస్సై శ్రీనివాస్, సిబ్బందిని జిల్లా ఎస్పీ శ్రీ కిరణ్ ఖరే ప్రత్యేకంగా అభినందించారు.

## పాలమూరును ఎండబెట్టిన కెసిఆర్

మహబూబ్ నగర్ :
ఒకప్పుడు పాలమూరు వలసల జిల్లాగా ఉండేదని సీఎం రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. ఎక్కడ తట్ట పని, పార పని ఉన్నా పాలమూరు జిల్లా వారే కూలీలని తెలిపారు. అందుకు ప్రధాన కారణం మనం చదువులో వెనకబడి ఉండటమే అని పేర్కొన్నారు. స్వరాష్ట్రం వస్తే.. అభివృద్ధి జరుగుతుందని భావించామని చెప్పుకొచ్చారు. కానీ తెలంగాణ వచ్చాక కూడా అభివృద్ధి జరగలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ముసాపేట మండలం వేముల కార్నింగ్ కంపెనీలో రెండవ యూనిట్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు..అప్పట్లో పాలమూరు విశ్వవిద్యాలయం కేవలం ఒక ఏ కాలేజీలా మాత్రమే ఉండిరదని సీఎం రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. ఇప్పుడు రాష్ట్రాన్ని నడిపించే అవకాశం వచ్చిందని తెలిపారు. ఇపుడు విద్యా, ఉపాధి, అవకాశాలను జిల్లా అంది పుచ్చుకుంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అప్పట్లో దివంగత నేత ఇందిరా గాంధీ ఎస్సీ,ఎస్టీలకు భూములు అసైన్ చేసిందని పేర్కొన్నారు. ఇపుడు చదువుకుంటేనే తలరాత మారుతుందని స్పష్టం చేశారు. మీరు చదువుకోవాలంటే కావలసిన వసతుల కల్పన బాధ్యత తాను తీసుకుంటానని భరోసా ఇచ్చారు. గ్రీన్ ఛానల్ ద్వారా జిల్లా ప్రాజెక్టులకు నిధులు మంజూరు చేస్తున్నామని చెప్పారు.పాలమూరు జిల్లా ఒకనాడు వలసలకు మారుపేరు అని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. మహబూబ్‌నగర్ జిల్లా మూసపేటలో సిఎం రేవంత్ రెడ్డి పర్యటించారు. అనంతరం ఏర్పాటు– చేసిన సభలో ఆయన మాట్లాడారు.

## 6న హైదరాబాద్ గణేశ్ నిమజ్జనం

మధ్యాహ్నం 3 నుంచి 3:30 వరకు భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి 46 ఏళ్ల ప్రయాణంపై ఐటీసీ కాకతీయలో ఏర్పాటు చేసే ఫోటో ఎగ్జిబిషన్‌ను కేంద్ర హోంమంత్రి ప్రారంభించి.. కమిటీ– సభ్యులతో గ్రూప్ ఫోటో దిగనున్నారు. 3:30 నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఎస్ఎస్‌బీ 28వ బెటాలియన్ హెడ్‌క్వార్టర్స్‌కి వర్చువల్‌గా శంకుస్థాపన చేస్తారు. ఐటీసీ కాకతీయ నుంచి సాయంత్రం 4 గంటలకు మెజాంజాహీ మార్కెట్ వినాయక చౌక్‌కు చేరుకుని గణనాథులకు స్వాగతం పలకడంతో పాటు– గణేష్ శోభాయాత్రను ఉద్దేశించి ప్రసంగిస్తారని భాజపా వర్గాలు తెలిపాయి.

## భారత్‌లో ఆశ్రయం పొందుతున్న హిందువులకు ఊరట

న్యూఢిల్లీ, నినాదం:

పాకిస్థాన్, బంగ్లాదేశ్, అఫ్గానిస్థాన్ నుంచి వచ్చి భారత్‌లో ఆశ్రయం పొందుతున్న మైనార్టీలకు కేంద్రం ఊరట కల్పించింది. వివిధ రకాల కారణాలతో డిసెంబరు 31, 2024 తేదీ లోపు భారత్‌కు వచ్చిన ముస్లిమేతర శరణార్థుల వద్ద పాస్‌పోర్టు, ఇతర పత్రాలు లేకపోయినా వారు భారత్‌లో ఉండేందుకు అనుమతిస్తున్నట్లు కేంద్ర హోంశాఖ వెల్లడిరచింది. ఆయా దేశాల నుంచి వచ్చిన హిందువులు, క్రైస్తవులు, సిక్కులు, జైనులు, బౌద్ధులు, పార్సీలకు భారత పౌరసత్వం కల్పిస్తామని పేర్కొంటూ నోటిఫికేషన్ జారీ చేసింది. అయితే గతేడాది అమల్లోకి వచ్చిన పౌరసత్వ సవరణ చట్టం(సీఏఏ) ప్రకారం.. 2014 డిసెంబరు 31 కంటే ముందు పాకిస్థాన్, బంగ్లాదేశ్, అఫ్గానిస్థాన్‌ల నుంచి వలస వచ్చిన ముస్లిమేతర శరణార్థులకు మాత్రమే భారత పౌరసత్వం కల్పించనున్నట్లు– కేంద్రం వెల్లడిరచింది. తాజాగా ఈ పౌరసత్వ నిబంధనలకు సడలింపులు కల్పిస్తూ ఈ నిర్ణయం తీసుకుంది. పౌరసత్వ సవరణ చట్టం(సీఏఏ) 2025లో భాగంగా ఈ చర్యలు తీసుకుంటు–న్నట్లు– కేంద్ర హోంశాఖ తన ఉత్తర్వుల్లో పేర్కొంది. 'అఫ్గానిస్థాన్, బంగ్లాదేశ్, పాకిస్థాన్‌లలో మతపరమైన హింసల కారణంగా భయంతో డిసెంబరు 31, 2024 తేదీలోపు భారత్‌ను ఆశ్రయించిన ముస్లిమేతర శరణార్థులకు భారత పౌరసత్వం ఇవ్వడానికి కేంద్రం చర్యలు తీసుకుంటు–ంది. చెల్లుబాటు– అయ్యే గుర్తింపు పత్రాలు లేకపోయినా భారత్‌లో నివసించవచ్చు. ఇకపై వారికి న్యాయపరమైన అడ్డంకులు తొలగిపోతాయి. దశాబ్దాలతరబడి కాందిశీకుల్లా బతుకుతున్న వారికి గౌరవప్రదమైన జీవితం లభిస్తుంది. దేశంలో ఎక్కడి–కైనా వారు రాకపోకలు సాగించొచ్చు. ఆస్తులు కొనవచ్చని హోంశాఖ వెల్లడిరచింది. పాకిస్థాన్, బంగ్లాదేశ్, అఫ్గానిస్థాన్‌ల నుంచి వలస వచ్చిన ముస్లిమేతర శరణార్థుల వద్ద తగిన పత్రాలు లేకపోయినా వారికి సత్వరం మన పౌరసత్వాన్ని ఇచ్చేందుకు కేంద్ర ప్రభుత్వం గతేడాది పౌరసత్వ సవరణ చట్టం–2019 ని అమల్లోకి తెచ్చింది. సీఏఏ –2019 చట్టం ప్రకారం.. పాకిస్థాన్, బంగ్లాదేశ్, అఫ్గానిస్థాన్‌ల నుంచి వలస వచ్చిన ముస్లిమేతర శరణార్థుల వద్ద తగిన పత్రాలు లేకపోయినా వారికి సత్వరం భారత పౌరసత్వాన్ని ఇచ్చేలా కేంద్రం నిబంధనల్ని రూపొందించింది.

# కేటీఆర్‌కూ ఇదే గతే : కవిత

మొదటిపేజీ తరువాయి

నన్ను పార్టీ నుంచి బయటకు పంపడానికి కారణమైన వీరు మన కుటుంబం విచ్ఛిన్నం కావాలని పన్నాగం పన్నారని అన్నారు. బిఆర్ఎస్‌లోని కొందరు తనపై పనిగట్టుకుని దుష్ప్రచారం చేశారని ఎమ్మెల్సీ కవిత ఆరోపించారు. మాజీ మంత్రి హరీశ్‌రావు, మాజీ ఎంపీ సంతోష్‌ను ఉద్దేశించి ఆమె ఈ వ్యాఖ్యలు చేశారు. భారత రాష్ట్ర సమితి నుంచి సస్పెండ్ చేసిన నేపథ్యంలో కవిత మీడియా సమావేశం నిర్వహించారు. హైదరాబాద్‌లోని తెలంగాణ జాగృతి కార్యాలయంలో మాట్లాడుతూ.. భారత రాష్ట్ర సమితి ప్రాథమిక సభ్యత్వానికి, ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేస్తున్నట్లు ఈ సందర్భంగా కవిత ప్రకటించారు. పార్టీలో ఉంటూ కేవలం డబ్బు సంపాదించుకోవాలనే ఆలోచన ఉన్నవాళ్లు, వ్యక్తిగత లబ్ధి పొందాలనుకునే వాళ్లు మేం ముగ్గురం కలిసి ఉండకూడదని ఇలా కుట్రలు చేశారని కవిత ఆరోపించారు. ఈ సందర్భంగా ఆమె సంచలన వ్యాఖ్యలు చేశారు. మా కుటుంబం బాగుండొద్దు.. మేం విచ్ఛిన్నమైతేనే వాళ్లకు అధికారం వస్తుంది. నేను, నాన్న, అన్న కలిసి ఉండటం చాలా మందికి ఇష్టం లేదు. దీనిలో భాగంగా మొదటిగా నన్ను బయటకు పంపించారు. అదిక్కడితో ఆగదు. నాన్నా.. మీ చుట్టూ ఏం జరుగుతుందో ఓసారి చూసుకోండి. రేపటి నాడు ఇదే ప్రమాదం రామన్న (కేటీ–ఆర్)కు, మీకూ పొంచి ఉంది. భారత రాష్ట్ర సమితిని హస్తగతం చేసుకునే కుట్రలోనే నన్ను బయటకు పంపించారని కవిత వ్యాఖ్యానించారు. అక్రమ కేసులు పెట్టి తిహార్ జైలులో ఐదున్నర నెలలు ఉండి వచ్చాక గతేడాది నవంబర్ 23 నుంచి ప్రజాక్షేత్రంలో ఎన్నో కార్యక్రమాలు చేపట్టానని కవిత తెలిపారు. గురుకులాలు, బీసీ రిజర్వేషన్లు, మహిళలకు రూ.2500 ఆర్థిక సాయం అందించాలని పోస్ట్ కార్డు ఉద్యమం చేశామన్నారు. తెలంగాణ తల్లి స్వరూపాన్ని మార్చినపుడు గళమెత్తినట్లు– చెప్పారు. బనకచర్ల, భద్రాచలం సమీపంలోని ముంపు గ్రామాల అంశాలపై రౌండ్ టేబుల్ సమావేశాలు నిర్వహించినట్లు– కవిత తెలిపారు. సీఎం సొంత జిల్లాలో భూనిర్వాసితులకు అండగా ఉన్నామని చెప్పారు. 47 నియోజకవర్గాల్లో పార్టీ కార్యకర్తలను కలుపుకొని.. గులాబీ కండువాలతో అనేక ప్రజాసమస్యలపై మాట్లాడామన్నారు. ఇవన్నీ పార్టీ వ్యతిరేక కార్యక్రమాలు ఎలా అవుతాయని ఆమె ప్రశ్నించారు. ఈ అంశంపై భారత రాష్ట్ర సమితి పెద్దలు పునరాలోచన చేయాలన్నారు. కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా బీసీల అంశంపై మాట్లాడుతుంటే పార్టీకి వ్యతిరేకంగా మాట్లాడుతున్నట్లు– చిలువలు పలువలుగా ప్రచారం చేశారు. సామాజిక తెలంగాణకు కట్టుబడి ఉన్నానని చెప్పాను. దానిలో తప్పేముంది? నా తండ్రి కేసీఆర్ చిటికెన వేలు పట్టుకుని ఓనమాలు నేర్చుకున్నా. ఆయన స్ఫూర్తితోనే సామాజిక తెలంగాణ అని మాట్లాడా. స్వతంత్ర భారతంలో దళితులకు మూడెకరాల భూమి ఇస్తానని చెప్పిన గొప్ప నాయకుడు కేసీఆర్. చెప్పింది చెప్పినట్లు– ఆయన చేశారు. ప్రతి కులాన్ని కాపాడుకునే ప్రయత్నం చేశారు. అది సామాజిక తెలంగాణ కాదా? నేనేమైనా తప్పు మాట్లాడానా? సామాజిక తెలంగాణ భారత రాష్ట్ర సమితికి అవసరం లేదా? భౌగోళిక తెలంగాణ వస్తే సరిపోతుందా? బంగారు తెలంగాణ అంటే హరీశ్‌రావు, సంతోష్ ఇళ్లల్లో బంగారం ఉంటే అవుతుందా?సమాజంలో ప్రతి ఒక్కరూ బాగుంటేనే బంగారు తెలంగాణ అవుతుందని అంటూ అనేక విషయాలన మీడియాముందుంచారు. తనపై ఎలా కుట్రలు సాగించారో సోదాహరణంగా వివరించారు. నేను రామన్నను గడ్డం పట్టుకొని, బుజ్జగించి అడుగుతున్నా. ఒక చెల్లిని, మహిళా ఎమ్మెల్సీని.. నాపై కుట్రలు జరుగుతున్నాయని గతంలో తెలంగాణ భవన్‌లో ప్రెస్‌మీట్ పెట్టి చెప్పా. మీరు వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఉన్నారు. ఏం జరిగిందో నాకు ఫోన్ చేయరా అన్నా? నేను కూర్చొని ప్రెస్‌మీట్ పెడితేనే న్యాయం జరగలేదంటే.. మామూలు మహిళా కార్యకర్తకు పార్టీలో అన్యాయం జరిగితే స్పందిస్తారా.. నాకైతే అనుమానమే. హరీశ్‌రావు, సంతోష్ గురించి ఆలోచించాలని కేసీఆర్‌కు బిడ్డగా చెబుతున్నా. తెలంగాణ ఉద్యమంలో మొదటినుంచీ హరీశ్‌రావు లేరు. పార్టీ పెట్టిన 10 నెలల తర్వాత వచ్చారు. సీఎం రేవంత్‌రెడ్డికి హరీశ్‌రావు ఎప్పుడో లొంగిపోయారు. ఆయన్ను గమనించుకో రామన్న అంటూ హెచ్చరించారు.



సీఎం రేవంత్‌రెడ్డి, హరీశ్‌రావు ఒకే విమానంలో ప్రయాణించారా? లేదా? చెప్పాలి. సంతోష్, హరీశ్‌రావు గ్యాంగ్‌లు భారత రాష్ట్ర సమితికి పట్టిన జలగలని కవిత తీవ్రస్థాయిలో విమర్శించారు. కాళేశ్వరంలో అవినీతికి హరీష్ రావే కారణమన్నారు. తుమ్మడిహట్టి నుంచి మార్చిందే హరీష్ రావని అన్నారు. హరీష్ రావు మీద ఆరోపణలు వచ్చిన పాల సరఫరా, ఫామ్ హౌజ్ గురించి మరుసటి రోజే మాయం అయ్యాయని అన్నారు. ఆనో ట్రబుల్ షూటర్ కాదు...ట్రబుల్ క్రియేటర్ అని ఘాటు విమర్శలు చేశారు. మెగా కాంట్రాక్టర్‌తో పోచంపల్లి మోకిల్లాలో 750 కోట్ల విల్లా ప్రాజెక్టులు చేపట్టారని అన్నారు. ఇవన్ఈన గుర్తించి కుటుంబాన్ని విచ్ఛిన్నం చేస్తున్న ఈ ఇద్దరిపట్ల జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించారు. పార్టీకి కూడా ఇదో హెచ్చరిక అన్నారు.

HDFC BANK

**హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్**

బ్రాంచ్: నెం. 3-6-310, హైదర్‌గూడ రోడ్, బషీర్‌బాగ్, హైదరాబాద్-500 029.
టెలిఫోన్: 18002100018/040-66588491 - CIN: L65920MH1994PLC080618, వెబ్‌సైట్: www.hdfcbank.com

**స్వాధీనతా ప్రకటన**

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్స్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ("సదరు చట్టము") క్రింద హెచ్‌డిఎఫ్‌సి ... మార్చి 2023 ప్రకారం గౌరవ NCLT-ముంబయిచే ఆమోదించబడిన విలీన పథకం ప్రకారం హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్ తో విలీనమైన పూర్వపు హెచ్‌డిఎఫ్‌సి ... అధీకృత అధికారి సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని రూల్ 3తో చదువబడే చట్టంలోని సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాల ... పేర్లకు ఎదురుగా తెలిపిన మొత్తాలను వర్తించు రేట్ల వంతున దానిపై వడ్డీ, చెల్లింపు తేదీ మరియు/లేదా వసూలు అయ్యేంత వరకు అనుషంగిక ఖర్చులు, వ్యయాల ... నుంచి 60 రోజులలోగా చెల్లించవలసిందిగా దిగువ రుణగ్రహీత(లు)ను కోరుతూ సదరు చట్టములోని సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసులు జారీ చేశారు.

| క్ర. సం. | రుణగ్రహీత పేరు | బకాయి మొత్తములు | డిమాండ్ నోటీసు తేది | స్వాధీనతా తేది | స్థిరాస్తి/సెక్యూర్డ్ ఆస్తి వివరణ |
|---|---|---|---|---|---|
| 1 | శ్రీ జోగునూరి మధు దివాకర్ (రుణగ్రహీత) | 29-ఫిబ్రవరి-2024* నాటికి రూ. 73,22,991/- (రూపాయలు డెబ్బై మూడు లక్షల ఇరవై రెండు వేల తొమ్మిది వందల తొంభై ఒక్కటి మాత్రమే) | 30-మార్చి-2024 | 29-ఆగస్టు-2025 (లాంఛనప్రాయ స్వాధీనతా) | తెలంగాణ రాష్ట్రం, రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి మం॥, ఖాజాగూడ గ్రా॥ ... 119, 120/పి, 122/పి, 124/పి, 125, 126, 127, 129, 132/పి, 133 ... 142/ఏ, 142/ఏఏ, 143/పి, 144, 145/పి, 146/పి, 147/పి, 150/పి, 151 ... 39.16 చ॥గ॥ల అవిభాజ్యవాటా భూమిలో స్టిల్ట్ లెవెల్‌లో 140 చ॥అ॥ల ఒక ... బిల్టప్ ఏరియా కలిగి "జైన్స్ కార్లటన్ క్రీక్" పేరు గల ప్రాజెక్ట్ నందు బ్లాక్-బి ... యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: ఖాళీ ప్రదేశం, దక్షిణం: ఖాళీ ప్రదేశం, తూర్పు ... |

*వర్తించు విధముగా తదుపరి వడ్డీ, చెల్లింపు తేదీ మరియు/లేదా వసూలు అయ్యేంత వరకు అయిన అనుషంగిక ఖర్చులు, వ్యయాలు, ఛార్జీలు మొదలైన వాటితో.
అయితే, పైన తెలిపిన రుణగ్రహీత/లు బకాయి మొత్తాలు చెల్లించడములో విఫలమైనందున హెచ్‌డిఎఫ్‌సి యొక్క అధీకృత అధికారి/లు సదరు నిబంధనలలోని నిబం... సెక్షన్ 13(4) క్రింద అతనికి/వారికి సంక్రమించిన అధికారాలను వినియోగించుకొంటూ పైన తెలిపిన స్థిరాస్తి(లు)/సెక్యూర్డ్ ఆస్తి(లు) పైన తెలిపిన తేదీన లాంఛన ... ముఖ్యముగా పైన తెలిపిన రుణగ్రహీత/లుకు మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలముగా తెలియజేయడమైనది.
సదరు ఆస్తి(లు)/సెక్యూర్డ్ ఆస్తి(లు)తో వ్యవహరించరాదని సదరు స్థిరాస్తి(లు)/సెక్యూర్డ్ ఆస్తి(లు)తో జరిపే ఏ వ్యవహారమైన హెచ్‌డిఎఫ్‌సి తనఖాకు లోబడి ఉంటుందని ముఖ్యంగా పైన తెలిపిన రుణగ్రహీత(లు)ను మరియు సాధారణ ప్రజలను ఇందుమూలముగా హెచ్చరించడమైనది.
సెక్యూర్డ్ ఆస్తి(లు) విడిపించుకోవడానికి లభించు సమయం విషయములో చట్టములోని సెక్షన్ 13 సబ్ సెక్షన్ (8)లోని నిబంధనలు రుణగ్రహీత(లు)ను దృష్టికి తీసుకురావడమైనది.

ప్రదేశం: హైదరాబాద్
తేది: 03.09.2025
నమోదిత కార్యాలయము: హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ హౌస్, సేనాపతి బాపట్ మార్గ్, లోయర్ పరేల్ (వెస్ట్), ముంబయి-400013.
హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్ తరపున
సం/- అధీకృత అధికారి

kotak

**కోటక్ మహీంద్రా బ్యాంక్ లిమిటెడ్**

రిజిస్టర్డ్ కార్యాలయము: 27-బికెసి, సి-27, జి-బ్లాక్, బాంద్రా కుర్ల కాంప్లెక్స్, బాంద్రా (ఈ), ముంబయి-400051.
బ్రాంచ్ ఆఫీస్: 2వ అంతస్తు, అడ్మాస్ ప్లాజా, 166/16, సిఎస్‌టి రోడ్, కొలివేరి విలేజ్, కుంచి కుర్వే నగర్, కలినా శాంతాక్రూజ్ (ఈ), ముంబయి -400 098.

**డిమాండ్ నోటీసు**

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3(1)తో చదవబడుతూ సెక్షన్ 13(2) క్రింద. సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (సదరు చట్టం) క్రింద కోటక్ మహీంద్రా బ్యాంక్ లిమిటెడ్ (KMBL) .యొక్క ...

... వ్యయాలు మరియు పరిణామాల వద్ద సదరు ... క్రింద పై సెక్యూర్డ్ ఆస్తులపై KMBL ముందుకెళ్లడం ... లీజు ద్వారా కాని లేదా ఇతర విధంగా కానీ పై సదరు ... లేదా దాని క్రింద ఏర్పాటు కాబడిన నిబంధనల యొక్క ... / లేదా జరిమానా కూడా అర్హులవుతారు.

తేది: 04.09.2025
ప్రదేశం: ముంబయి
సం/- అధీకృత అధికారి,
కోటక్ మహీంద్రా బ్యాంక్ లిమిటెడ్

**BRANCH SHIFTING**

మా విలువైన కస్టమర్ల కోసం, మా
SURYAPET - NALLALA BHAVI ROAD
బ్రాంచ్ నూతన ప్రాంగణం లోనికి
03.12.2025 నుండి మార్చబడు
తుంది. నూతన చిరునామా క్రింద
ఇవ్వబడినది;

Muthoot Finance Ltd
Ground floor, Building No.1-6-151/1,
Beside Vanijya Bhavan, Old Ramalingeshwara
Theater Road, Near Red Bucket, Suryapet,
Suryapet District, Telangana State, Pin-508213
Phone No - 08684220345,
09188904340, 08138949817.
Email id : mgsur3517@muthootgroup.com

"ఏదైనా ఫిర్యాదు ఉంటే
దయచేసి 0484 4804074
కు కాల్ చేయండి".

మీ నిరంతర చేయూత మరియు
మద్దతును కోరుతున్నాము.

Muthoot Finance
A Muthoot M George Enterprise

**IN THE COURT OF THE 1st ADDITIONAL SENIOR CIVIL JUDGE, MEDCHAL-MALKAJGIRI DISTRICT, AT: MALKAJGIRI**
**O.S. No. 574 OF 2025**

Between:
**Smt. D.V. Sabitha & another** ...Plaintiffs
**AND**
**THE TAHSILDAR,** Alwal Mandal & another ..Defendants
To,
**ALL CONCERNED**

**NOTICE**

Please take notice that the above named Plaintiff's filed suit for declaration, declaring that the Plaintiff's are the sole legal heirs of the deceased Sri. D.V.N.Sastry, died on 6/7/2023 in respect of the estate i.e., suit schedule property. The above suit is posted to **22/09/2025** for your appearance. You are hereby summoned to appear either in person or through an Advocate with your defence, if any at 10=30 AM on the above said date before the Hon'ble Court, failing which the suit will be heard and decided exparty.

**(SUIT SCHEDULE PROPERTY)**

All that House bearing H.No. 1-23-151, on Plot No. 213, forming part of Survey No. 323, 324, 330 to 336, 339 and 428, admeasuring 225.56 Sq.yards, or 188.59 Sq.meters, situated at Bhoodevi Nagar, Venkatapuram, Alwal under Greater Hyderabad Municipal Corporation, Alwal Circle, the then Malkajgiri Mandal, Ranga Reddy District now newly formed as Alwal Mandal, Medchal District, bounded by: **North**: 30.0' Wide Road, **South**: Plot No. 205, **East**: Plot No. 214, **West**: Plot No. 212.

**(BY ORDER OF THE HON'BLE COURT)**
Sd/- **CH. UMA SANKER,**
Advocate,
Chamber 401, 4th Floor, Tirumala Towers, Judges Colony, Malakpet, Hyderabad-500036. Cell: 9440966130

**NCC బ్లూవాటర్ ప్రొడక్ట్స్ లిమిటెడ్**
(CIN: L05005TG1992PLC014678)
రిజిస్టర్డ్ ఆఫీస్: NCC హౌస్, మాదాపూర్, హైదరాబాద్ - 500081
ఇ-మెయిల్: investors@nccbpl.com ఫోన్: 040-2326 8888

**AGM & ఇ-ఓటింగ్ నోటీసు**

ప్రదేశం: హైదరాబాద్
తేది: 03-09-2025
NCC బ్లూవాటర్ ప్రొడక్ట్స్ లిమిటెడ్ తరపున
అడిషనల్ డైరెక్టర్ & సిఇఓ

## విఘ్నేశ్వర ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో సామూహిక కుంకుమార్చన



**నర్సంపేట, సెప్టెంబర్ 3(నినాదం):** నర్సంపేట పట్టణంలోని 15వ వార్డు తెలంగాణ కాలనీలో గణపతి నవరాత్రి ఉత్సవంలో భాగంగా విఘ్నేశ్వర ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో మహిళా భక్తులతోబుధవారం సామూహిక కుంకుమార్చన ఏర్పాటు చేయడమైనది. ఈ కార్యక్రమానికి మహిళలు పెద్ద ఎత్తున వచ్చి మహాలక్ష్మి దేవిని ఆరాధించారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త పవన్ శర్మ అయ్యగారు హాజరై కుంకుమార్చన ద్వారా ఆధ్యాత్మిక శోభ వెల్లువిరుస్తుంది అన్నారు. కేవలం నవరాత్రుల్లోనే కాకుండా నిజ జీవితంలో కూడా ఇలాంటి ఆధ్యాత్మిక,ధార్మికత, ప్రవృత్తి , సాంస్కృతి, జీవన విధానాలలో మార్పు తీసుకు రావాలన్నారు. ఈ కార్యక్రమంలో మహిళల భక్తులు పాల్గొన్నారు.

**యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**
Union Bank of India — A Government of India Undertaking
మహబూబ్‌నగర్ రీజియన్

**బంగారు ఆభరణముల వేలము ప్రకటన**

ఈ క్రింద చూపబడిన యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, శాఖలోని ఖాతాదారులు, తమ బంగారు వస్తువుల హామీపై వ్యవసాయేతర అవసరాలకై పొందిన అప్పులు తిరిగి చెల్లించమని అనేక డిమాండ్ నోటీసులు ఇచ్చినను అప్పులు తిరిగి చెల్లించని కారణముగా బ్యాంక్ నిబంధనల ప్రకారం తేది: **12.09.2025, సాయంత్రం 4.00 గం॥లకు** యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఈ క్రింది శాఖలో బహిరంగ వేలము వేయబడును.
ఈ క్రింద సూచించిన వివరములు తేది: 03.09.2025 నాటి వరకు అందుబాటులో ఉన్నవి. తేది: 04.09.2025 తరువాత చోటుచేసుకొనే మార్పులను వేలము రోజు పరిగణనలోకి తీసుకోబడదు.

**బంగారు ఆభరణముల వేలం వేయు వివరములు**

| క్ర.సం. | రుణగ్రహీత పేరు | ఖాతా నెం. | మొత్తం బరువు గ్రా॥లో |
|---|---|---|---|
| | **చిట్యాల బ్రాంచ్, నల్గొండ జిల్లా** | | |
| 1 | పోతురాజు భాగ్యమ్మ | 132216540005191 | 10.70 గ్రాములు |
| 2 | పోతురాజు భాగ్యమ్మ | 132216540005192 | 26.20 గ్రాములు |
| | **ధన్వాడ బ్రాంచ్, నారాయణపేట జిల్లా** | | |
| 1 | లంకాల్ లలితమ్మ | 011616630002707 | 40.00 గ్రాములు |
| 2 | ఎడ్డి మొల్కమోల పుష్ప | 011616630002835 | 10.60 గ్రాములు |
| | **మోమిన్‌పేట్ బ్రాంచ్, వికారాబాద్ జిల్లా** | | |
| 1 | చింతలపల్లి సురేష్ | 086316540004514 | 30.00 గ్రాములు |
| | **నకిరేకల్ బ్రాంచ్, నల్గొండ జిల్లా** | | |
| 1 | గిల్లా దాకయ్య | 126616540006156 | 45.30 గ్రాములు |
| | **కొండ మల్లేపల్లి బ్రాంచ్, నల్గొండ జిల్లా** | | |
| 1 | తోటకూరి ధనమ్మ | 214116540015428 | 24.70 గ్రాములు |
| | **రాజోలు బ్రాంచ్, జోగులాంబ గద్వాల జిల్లా** | | |
| 1 | పి గిద్దా రెడ్డి | 093016540003069 | 100.00 గ్రాములు |
| 2 | పి గిద్దా రెడ్డి | 093016540003476 | 48.00 గ్రాములు |

**షరతులు:** 1) ఖాతాదారులలో ఎవరైనా బ్యాంకు వారి నోటీసులు ఏ కారణము చేతనైనా అందని యెడల నోటీసు తిరిగి వచ్చిన యెడల వారికి కూడా ఈ ప్రకటన పూర్వకంగా తెలియజేయడమైనదిగా భావించవలెను. 2) ఖాతాదారులు ఎవరైనా మరణించియుండిన యెడల వారి వారసులకు ఈ ప్రకటన పూర్వకంగా తెలియజేయడమైనదిగా భావించవలెను. 3) తాకట్టుదారులు ఇదే చివరి నోటీసుగా భావించి, బకాయి చెల్లించగలరు. తదుపరి ఆక్షేపణలు అంగీకరించబడవు. 4) వేలంనందు పాల్గొనదలచినవారు PAN కాపీతో EMD క్రింద రూ.10,000/- తేది: 12.09.2025, ఉ॥ 10.00 గం.ల నుండి 04.00 గం.లలోపు పైన తెలిపిన శాఖలో చెల్లించి వేలంలో పాల్గొనగలరు. 5) హెచ్చు పాటదారులు మొత్తం పాట సొమ్మును అదే రోజు చెల్లించి వస్తువులను పొందవలెను. 6) ఎటువంటి కారణము లేకుండా వేలం రద్దుగాని, వాయిదా వేయుటకు బ్యాంక్ శాఖ వారికి అధికారము కలదు. 7) వివరాలకు శాఖాధికారిని బ్యాంక్ పనివేళలలో సంప్రదించగలరు.

**తేది: 03.09.2025** సం/- యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

**ఇన్‌ఫ్రానిక్స్ సిస్టమ్స్ లిమిటెడ్**
INFRONICS
CIN: L72200TG2000PLC033629

**25వ వార్షిక సాధారణ సమావేశం సందర్భంగా షేర్ హోల్డర్లకు నోటీసు**

AGM నిర్వహించుటకోసం ఇచ్చిన AGM నోటీసులో పేర్కొన్న వ్యాపారం లావాదేవీలను నిర్వహించుటకోసం వీడియో కాన్ఫరెన్సింగ్ ("VC") ఇతర ఆడియో విజువల్ విధానాల ("OAVM") ... ఇన్‌ఫ్రానిక్స్ సిస్టమ్స్ లిమిటెడ్ ("కంపెనీ") యొక్క 25వ వార్షిక సాధారణ సమావేశం ("AGM") సెప్టెంబర్ 30, 2025న మంగళవారం నాడు ఉదయం 10:00 గంటలకు [IST] ...

ప్రదేశం: హైదరాబాద్
తేది: సెప్టెంబర్ 03, 2025
ఇన్‌ఫ్రానిక్స్ సిస్టమ్స్ లిమిటెడ్ తరపున
సం/-
కంపెనీ సెక్రెటరీ & కంప్లయన్స్ ఆఫీసర్
M.No. A66004

**కెర్నెక్స్ మైక్రోసిస్టమ్స్ (ఇండియా) లిమిటెడ్**
కార్పొరేట్ గుర్తింపు నెం. (CIN) -L30007TG1991PLC013211
ఇమెయిల్: acs@kernex.in, వెబ్‌సైట్: www.kernex.in

**వీడియో కాన్ఫరెన్సింగ్ (VC) లేదా ఇతర ఆడియో విజువల్ విధానాల (OAVM) ద్వారా నిర్వహించబడును కంపెనీ యొక్క 33వ వార్షిక సర్వసభ్య సమావేశం నోటీసు**

కార్పొరేట్ చిరునామా
కెర్నెక్స్ మైక్రోసిస్టమ్స్ (ఇండియా) లిమిటెడ్
... TSIIC లేఅవుట్, సర్వే నెం.1/1, కంచ ఇమారత్, రావిర్యాల్ (గ్రామం),
మహేశ్వరం మండలం, రంగారెడ్డి (జిల్లా) హైదరాబాద్- 501510
ఇమెయిల్: acs@kernex.in టెలి నెం: +91-8414667600

కెర్నెక్స్ మైక్రోసిస్టమ్స్ (ఇండియా) లిమిటెడ్ తరపున
సం/-
తేదీ: 03.09.2025 ప్రసాద రావు కె
ప్రదేశం: హైదరాబాద్ కంపెనీ సెక్రటరీ

# నేరాలను నియంత్రించడంలో సీసీ కెమెరాల పాత్ర కీలకం

**సీసీ కెమెరాల ఏర్పాటుతో నేరాలను అరికట్టవచ్చు**

**వనపర్తి ఎస్పీ రావుల గిరిధర్ వెల్లడి**



**వనపర్తి ప్రతినిధి, సెప్టెంబర్ 3(నినాదం) :** నేరాలను నియంత్రించడంలో నిందితులను గుర్తించడంలో సీసీ కెమెరాలు పాత్ర కీలకమని వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ అన్నారు. వనపర్తి జిల్లా పెబ్బేరు మండలం అయ్యవారిపల్లిలో 12, తిప్పాయిపల్లిలో 6 సీసీ కెమెరాలను గ్రామస్తులు, గ్రామ రైతుకమిటీ, మహిళ సంఘాల సహకారంతో ప్రధాన చౌరస్తాల్లో ఏర్పాటు చేసిన 18 అధునాతన సీసీ కెమెరాలను బుధవారం ఎస్పీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఒక్క సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానమని, సీసీ కెమెరాలు 24 గంటలు నిరంతరం పనిచేస్తాయని తెలిపారు. జిల్లాలో నేరాల అదుపు చేయడానికి పోలీసులతోపాటు ప్రజలను, స్వచ్ఛంద సంస్థలను, గ్రామ రైతు కమిటీ మహిళా సంఘాలను భాగస్వామ్యం చేయడం ఎంతో ఆనందంగా ఉందని అన్నారు. ప్రస్తుతం అధునాతన టెక్నాలజీ అందుబాటులో ఉన్నందున ప్రతి ఒక్కరు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని, అందుకు గ్రామస్తులు స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలని, పోలీసుల సహకారంతో అయ్యవారిపల్లి, తిప్పాయపల్లి గ్రామాలలోనే కాకుండా పెబ్బేరు మండలంలో మొత్తం సీసీ కెమెరాలు ఏర్పాటుకు ప్రతి ఒక్కరి సహకారం అవసరముంటుందని తెలిపారు. జిల్లాలో నేరాలు నిర్మూలించడానికి, ఎలాంటి అల్లర్లు జరగిన సీసీ కెమెరాల ద్వారా గుర్తించి నిందితులను అరెస్టు చేయడం జరుగుతుందని చెప్పారు. అయ్యవారిపల్లి, తిప్పాయిపల్లి గ్రామాల నుండి కాకుండా వనపర్తి కమాండ్ కంట్రోల్ నుండి వీక్షించడం జరుగుతుందని తెలిపారు. కావున ప్రతి ఒక్కరు స్వచ్ఛందంగా సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. ఈ సందర్భంగా గ్రామంలో అధునాతన సీసీ కెమెరాలు ఏర్పాటుకు ముందుకు వచ్చిన గ్రామస్తులను ఎస్పీ అభినందించి వారిని ఘనంగా సన్మానించారు. వీరిని ఆదర్శంగా తీసుకొని జిల్లాలో ప్రతి ఒక్కరూ సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు. తమ తమ నివాస ప్రదేశాల్లో అర్ధరాత్రి వేళల్లో ఎవరైనా వ్యక్తులు అనుమానాస్పదంగా కనిపిస్తే వెంటనే పోలీసువారికి సమాచారం అందించాలని కోరారు. తెల్లవారుజామున ఇండ్ల ముందు వాకిలి శుభ్రం చేసేటప్పుడు, రోడ్లపై వాకింగ్ చేసే సమయాల్లో బంగారు ఆభరణాలను ధరించరాదని సూచించారు. దొంగతనాల నివారణకు, రోడ్డు ప్రమాదాల్లో వాహనాలను గుర్తించేందుకు సీసీ కెమెరాలు పోలీసు వారికి ఎంతో ఉపయోగపడుతున్నాయని తెలిపారు. తిప్పాయిపల్లి గ్రామం హనుమాన్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయక మండపాన్ని సందర్శించారు. ఆనందోత్సవాల మధ్య వినాయక నిమజ్జనం కార్యక్రమం నిర్వహించుకోవాలని యూత్ సభ్యులను కోరారు. ఈ కార్యక్రమంలో కొత్తకోట సీఐ రాంబాబు, పెబ్బేరు ఎస్సై యుగంధర్ రెడ్డి, మాజీ సింగల్ విండో చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, తిప్పాయిపల్లి మాజి సర్పంచ్ రమాదేవి మహేశ్వరెడ్డి, రిటైర్డ్ ఎంఈఓ చెన్నయ్య, అయ్యవారిపల్లి మాజీ సర్పంచ్ ప్రభాకర్ గౌడ్, అయ్యవారిపల్లి గ్రామ పోలీసు అధికారి వెంకటేశ్వర్ రెడ్డి, తిప్పాయిపల్లి గ్రామ పోలీసు అధికారి ఆంజనేయులు, గ్రామస్తులు, యువకులు, ప్రజా ప్రతినిధులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు



**ఆల్టం క్రెడో హోమ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్**
Altum Credo Home Finance
రిజిస్టర్డ్ కార్యాలయము: 7వ అంతస్తు, కల్పతరు ఇన్ఫినియా, వాక్‌దేవాడి, శివాజీనగర్, పూణె-411005, మహారాష్ట్ర, (ఇండియా)

**డిమాండ్ నోటీస్**

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3(1)తో చదవబడు సెక్షన్ 13(2) క్రింద నోటీసు. సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (సదరు చట్టము) క్రింద ఆల్టం క్రెడో హోమ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్ (ACHFL) తరపున ...

తేది: 04.09.2025
ప్రదేశం: మహబూబ్‌నగర్, తెలంగాణ
సం/- అధీకృత అధికారి
ఆల్టం క్రెడో హోమ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్ (ACHFL)

kotak **కోటక్ మహీంద్రా బ్యాంక్ లిమిటెడ్**

**స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తి కొరకు)**

తేది: 01.09.2025
ప్రదేశం: ముంబయి
అధీకృత అధికారి
కోటక్ మహీంద్రా బ్యాంక్ లిమిటెడ్

# నిబంధనలు ఉల్లంఘించిన ఉపాధ్యాయుడు సస్పెండ్

**జిల్లా గిరిజన సంక్షేమ శాఖ ఉపసంచాలకులు ఆర్. రమాదేవి**

**ఆసిఫాబాద్, సెప్టెంబర్ 3 (నినాదం) :** విధులలో నిబంధ నలు ఉల్లంఘించిన ఎస్.జి.టి. జె.విలాస్ ను విధులనుండి సస్పెండ్ చేయడం జరిగిందని జిల్లా గిరిజన సంక్షేమ శాఖ ఉప సంచాలకులు ఆర్. రమాదేవి ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా లోని జైనూర్ మండలం సుకుద్ పల్లి ఆశ్రమ ఉన్నత పాఠశాలలో ఎస్.జి.టి.గా పని చేస్తున్న జె.విలాస్ విధులకు మద్యం సేవించి హాజరయ్యా రని గ్రామస్తు లు చేసిన ఫిర్యాదు మేరకు చేసిన విచారణలో ఎస్.సి. ఆర్.పి., జైనూర్ సూచన ప్రకారం ఉట్నూర్ సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారి ఆదేశాల మేరకు ప్రభుత్వ నియమ, నిబంధనల ప్రకారం సదరు ఎస్.జి.టి.ను విధుల నుండి సస్పెండ్ చేయడం జరిగిందని, క్రమశిక్షణ చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

# స్థానిక సంస్థల తుది జాబితా విడుదల

## కలెక్టర్ బాదావత్ సంతోష్



**నాగర్‌కర్నూల్‌ప్రతినిధి, సెప్టెంబర్3 (నినాదం):** స్థానిక సంస్థల ఓటర్ల తుదిజాబితాను నాగర్ కర్నూల్ జిల్లాఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మంగళవారం రాత్రివిడుదల చేశారు. రాష్ట్రఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జిల్లాలో ఓటర్ల ముసాయిదాను ప్రకటించారు.అన్ని మండలాల్లో అధికారులు ఆయా జాబితాలను గ్రామ పంచాయతీ బోర్డుల పై అతికించి వాటిపై గత ఆగస్టు 30 వరకు అభ్యంతరాలను స్వీకరించారు.31న వాటిని పరిశీలించి మంగళవారం తుదిఓటర్ల జాబితాను ప్రకటించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. మంగళవారం ప్రకటించిన తుది ఓటర్ల జాబితాప్రకారం నాగర్‌కర్నూల్ జిల్లాలో 460 గ్రామపంచాయతీలు, 4102 వార్డులు, 4102 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని, జిల్లా వ్యాప్తంగా ఓటర్ల జాబితా ప్రకారం 6,47,342 ఓటర్లు ఉన్నారని, అందులో 3,23,016 మంది పురుషులు, 3,24315 మంది మహిళా ఓటర్లు, 11 మంది ఇతరులు ఉన్నారని కలెక్టర్ తెలిపారు. రాష్ట్ర ఎన్నికల సంఘం వెబ్సైట్లో ఎన్నికల ఓటర్ల గ్రామ పంచాయితీల వారీగా జాబితా వివరాలు పొందుపరచడం జరిగిందని జిల్లాలోని ఓటర్లు తమ ఓటు వివరాలను జాబితాలో చూసుకోవచ్చు అనికలెక్టర్ బాదావత్ సంతోష్ తెలిపారు.నాగర్ కర్నూల్ జిల్లాలో 2025 గ్రామపంచాయతీ సాధారణ ఎన్నికలకు తుదిఓటరు జాబితా, జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, పర్యవేక్షణలో 20 మండలాల్లోని 460 గ్రామ పంచాయతీలకు సంబంధించిన గ్రామవారి, వార్డు వారి ఓటర్ల వివరాలు, పోలింగ్ కేంద్రాల జాబితా అధికారికంగా ప్రకటించారు. రాష్ట్ర ఎన్నికల కమిషన్ షెడ్యూల్ ప్రకారం (TSEC) గ్రామ పంచాయతీ వారిగా వార్డ్ GP Wise తుది ఓటరు జాబితాను ఆగస్ట్ 28, 2025న ప్రకటించింది. నాగర్ కర్నూల్ జిల్లాలో 20 మండలాలకు చెందిన 460 పంచాయతీల ఓటరు వివరాలను PDF రూపంలో అధికారిక వెబ్‌సైట్లో పొందుపరిచారు. సాధారణ ఎన్నికల ప్రాధాన్యత స్థానిక పాలనను, ప్రజాస్వామ్య విలువలను పటిష్టంగా నిర్వహించేందుకు గ్రామ పంచాయతీ సాధారణ ఎన్నికలు నిర్వహించబడతాయి, ఎన్నికల నిర్వహణ కోసం జిల్లాలోని ప్రతి గ్రామానికి పోలింగ్ బూత్‌లు ఏర్పాటు, కొత్తగా నమోదు అయిన లేదా అర్హత కలిగిన ఓటర్లు తుది ఓటరు జాబితాకు చేర్చబడ్డారు అని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ తెలిపారు.

# స్థానిక ఎన్నికలకు జంకుతున్న సర్కార్

## బిఆర్ఎస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు



**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి (నినాదం):** రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించడానికి జంకుతోందని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షులు రేగా కాంతారావు ఆరోపించారు. ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను ఇప్పటికీ నెరవేర్చని కారణంగానే లోకల్ బాడీ ఎలక్షన్స్‌లో ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రజలు తీర్పు ఇస్తారనే భయంతో ఎన్నికలు వాయిదా వేసుకునే మార్గాలు రాష్ట్ర ప్రభుత్వం వెతుక్కుంటోందని ఆయన ఆరోపించారు. అందుకే ఒకవైపు స్థానిక సంస్థల ఎన్నికలు జరుపుతామని చెబుతూనే మరోవైపు గతంలో హైకోర్టు ఇచ్చిన ఆదేశాలను పునః పరిశీలించాలని కోర్టుకు వెళ్లడం రాష్ట్ర ప్రభుత్వ ద్వంద్వ వైఖరికి నిదర్శనం అన్నారు. గ్రామపంచాయతీ, మండల, జిల్లా పరిషత్‌ల ఎన్నికలు గడువు ప్రకారం నిర్వహించక పోవడంతో హైకోర్టు రాష్ట్ర ప్రభుత్వానికి మొట్టికాయలు వేసి సెప్టెంబర్ 30 కల్లా నిర్వహించాలని గడువు విధించిందని గుర్తు చేశారు. ఆ గడువు పొడిగించాలని మళ్లీ హైకోర్టుని ప్రభుత్వం ఆశ్రయించడాన్ని బట్టి చూస్తే ఎన్నికల నిర్వహణపై ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని స్పష్టమవుతోందని అన్నారు. ప్రభుత్వం ప్రస్తుత తరుణంలో ఏ ఎన్నికలు పెట్టినా ప్రజల తీర్పు ప్రభుత్వానికి వ్యతిరేకంగా బిఆర్ఎస్ పార్టీకి అనుకూలంగా ఉంటుందని స్పష్టం చేశారు.స్థానిక సంస్థల ఎన్నికలను సెప్టెంబరు 30 లోగా నిర్వహించాలని గతంలో ఇచ్చిన ఆదేశాలను పునఃపరిశీలించాలని కోరుతూ రాష్ట్ర ప్రభుత్వం తరపున అడ్వకేట్ జనరల్ ఎ. సుదర్శన్ రెడ్డి హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. గడువు పెంచాలని కోరడానికి గల కారణాలను ఏజీ కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. ఈ నేపథ్యంలో ఈ పిటిషన్ పై హైకోర్టు ఎలాంటి ఆదేశాలు ఇస్తుందనేది రాజకీయ వర్గాల్లో ఉత్కంఠ నెలకొంది. స్థానిక సంస్థల ఎన్నికల విషయమై రాష్ట్ర ప్రభుత్వ వైఖరి పట్ల భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఓటర్లు, పోలింగ్ కేంద్రాల తుది జాబితా పబ్లిష్ చేయగానే ఎన్నికల నోటిఫికేషన్ వస్తుందని అందరూ ఆశించారు. ఈలోగా ప్రభుత్వం హైకోర్టుకు వెళ్లిన వార్త రాజకీయ శ్రేణులను ఒక్కసారిగా తీవ్ర నిరాశా నిస్పృహలకు గురిచేసిందని చెప్పవచ్చు.

## ఘనంగా పవన్ జన్మదిన వేడుకలు



**ఖమ్మం, సెప్టెంబర్ 3(నినాదం):**ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు మంగళవారం మున్నూరు కాపు సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఖమ్మం నగరంలోని ఆర్జేసి కళాశాల ప్రాంగణంలో ఘనంగా జరిగాయి. కార్యక్రమానికి ఉమ్మడి రాష్ట్ర కాపు జెఏసి అధ్యక్షులు చందుజనార్దన్ ముఖ్యఅతిథిగా హాజరై కేక్‌కట్ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పవన్‌కళ్యాణ్ అవమానాల్ని, కష్టాలను ఎదుర్కొని ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రిగా ఎన్నుకోబడి దేశ ప్రధాని సైతం గౌరవించ బడేలా కాపుల గౌరవాన్ని పెంచారన్నారు. తెలంగాణాలో మున్నూరుకాపులను క్రమంగా తక్కువ చూపుతూ చివరికి మంత్రిపదవి కూడా నోచుకోని పరిస్థితి సృష్టించారని అన్నారు.పవన్‌కళ్యాణ్‌ను ఆదర్శంగా తీసుకొని తెలంగాణాలో అత్యధికంగా ఉన్న మున్నూరు కాపులు బీసీలను కలుపుకొని రాజ్యాధికారం దిశగా పయనించాలని పిలుపునిచ్చారు.

## భక్తిశ్రద్ధ.. పూజలతోనే సంతృప్తి..

### నాగర్ కర్నూల్ డిఎస్పి బుర్రి శ్రీనివాస్



**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, సెప్టెంబర్3(నినాదం):** వినాయక మండపాల నిర్వాహకులు విగ్రహాల ఎత్తులను చూడకుండా భక్తులు ఆకర్షించేలా సంప్రదాయాలకు అనుగుణంగా అలకరించి భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించాలని నాగర్ కర్నూల్ డిఎస్పి బుర్రి శ్రీనివాస్ అభిప్రాయం వ్యక్తం చేశారు జిల్లా కేంద్రంలోని హాకిం వీధిలో త్రిదళన్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయక మండపాన్ని ఆయన సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా నిర్వాహకులు ఆయనను సన్మానించారు. ఆయన మాట్లాడుతూ నిమజ్జన కార్యక్రమానికి నిర్వాహకులు పోలీసులకు సహకరించాలని ఆకాంక్షించారు.డీజేలా ఏర్పాటు వల్ల అనేకసమస్యలు ఏర్పడే ప్రమాదం ఉందని అందుకే పోలీసుశాఖ ఆధ్వర్యంలో అవగాహన కల్పించడం జరుగుతుందని వివరించారు. కార్యక్రమంలో నిర్వాహకులు ప్రవీణ్ నిఖిల్ చందు ఈశ్వర్ చంద్రకాంత్ కే నితిల్ సాయి భరత్ నంబి మణికంఠ బాలు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం సభకు తరలిన మొద్దులాగూడెం కాంగ్రెస్ శ్రేణులు



**దమ్మపేట, సెప్టెంబర్ 3(నినాదం):** ముఖ్యమంత్రి ముఖ్యఅతిథిగా బెండాలపాడు గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశాలకు విచ్చేయుచున్న సందర్భంగా మండల పరిధిలోని మొద్దులగూడెం గ్రామం నుండి బుధవారం కాంగ్రెస్ నాయకులు భారీగా తరలి వెళ్లారు. ఈ సందర్భంగా గ్రామ శాఖ అధ్యక్షుడు మోరంపూడి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ సామూహిక ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశాలు భద్రాద్రి సన్నిధిలో జరగటం శుభ సూచికమనీ, ఈ కార్యక్రమం విజయవంతంకావడానికి అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ చేసిన కృషి మరువలేనిదని కొనియాడారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇళ్లు ఇచ్చే బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వానిదని అన్నారు. ఈ కార్యక్రమంలో యువనాయకులు దొడ్డా నరేష్, కర్లపూడి బాలు, బొంతు రాజశేఖర్, నక్కా తనోజ్, కందుకూరు అర్జున్, తదితరులు పాల్గొన్నారు.

## గణనాథులను నిమజ్జనం చేసేందుకు ఏర్పాట్లు చేయాలి

### కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశం



**వనపర్తి ప్రతినిధి, సెప్టెంబర్ 3 (నినాదం)** ఈ నెల 5,6 తేదీల్లో నల్ల చెరువు, అమ్మ చెరువులను వినాయక నిమజ్జనం కోసం అధికారులు కట్టదుట్టమైన ఏర్పాట్లు చేశారు. బుధవారం నల్లచెరువు పరిసరాల్లో ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి పరిశీలించారు.వనపర్తి పట్టణం, వనపర్తి మండలంలో 450 విగ్రహాలు ఉన్నట్లు టౌన్ ఎస్ఐ హరిప్రసాద్ తెలిపారు. ఏర్పాట్ల తీరుపై మున్సిపాలిటీ డీఈ మహమ్మద్ యూనుస్‌ను అడిగి తెలుసుకున్నారు.ఎలాంటి అవాంఛనీయ సంఘటనను చోటుచేసుకోకుండా అధికారులనుఅప్రమత్తం చేయాలని సూచించారు. చెరువులో ప్రమాద స్థలాలు ఎక్కడెక్కడ ఉన్నాయని అడిగి తెలుసుకున్నారు. నిమజ్జన కార్యక్రమానికి కావలసిన సదుపాయాలు అన్నింటిని ఏర్పాటు చేయాలన్నారు. ముందస్తుగా సహాయక చర్యలు చేపట్టే వారికి కావలసిన సేఫ్టీ పరికరాలను సమకూర్చాలన్నారు. కలెక్టర్ వెంట ఏఈలు, మున్సిపల్ సానిటేషన్ ఇన్స్పెక్టర్ ఉమామహేశ్వర్ రెడ్డి పలువురు ఉన్నారు

# కార్పొరేటర్ అసమర్థత... అధికారుల నిర్లక్ష్యం

## విరసి 7 వ డివిజన్ మురికి కూపం

### సిపిఐ(ఎం) సర్వేలో పలు సమస్యలు వెలుగులోకి..

### వెంటనే పరిష్కరించాలని సిపిఐ(ఎం) డివిజన్ కార్యదర్శి వై విక్రం, హవేలి కార్యదర్శి తిరుపతి డిమాండ్



**ఖమ్మం, సెప్టెంబర్ 3(నినాదం):** ఖమ్మం కార్పొరేషన్ ఏడో డివిజన్ కార్పొరేటర్ అసమర్థత వల్ల, అధికారుల నిర్లక్ష్యంతో కానాపురం హవేలీ టేకులపల్లి, లక్ష్మీనగరం, శ్రీకృష్ణ నగర్ ప్రాంతాలు మురికివాడల్లా తయారై స్థానిక ప్రజలు అసౌకర్యంతో , అనారోగ్యాలతో సతమతమవుతున్నారని సిపిఐ(ఎం) ఖమ్మం డివిజన్ కార్యదర్శి వైవిక్రం, హవేలి మండల కార్యదర్శి దొంగల తిరుపతిరావు ఆవేదన వ్యక్తం చేశారు. సిపిఐ(ఎం) టేకులపల్లి గ్రామశాఖ ఆధ్వర్యంలో స్థానిక సమస్యలపై సర్వే నిర్వహించగా అనేక సమస్యలు వెలుగులోకి వచ్చాయని ముఖ్యంగా డ్రైనేజీ వ్యవస్థ లేక మురుగునీరు అలాగే వర్షపు నీరు తోడై రోడ్లు ,ఖాళీ స్థలాలు చెరువులను తలపించే స్థితిలో ఉన్నాయని ఆరు నెలల క్రితం మంత్రి తుమ్మల నాగేశ్వరరావు 40 లక్షల రూపాయలు నిధులతోస్వయంగా శంకుస్థాపన చేసిన డ్రైనేజీకి ఇంతవరకు మోక్షం లేదని దీనివల్ల అక్కడ స్థానిక ప్రజలు దుర్వాసనల మధ్య మురికి కూపంలో జీవించాల్సి వస్తుందని అన్నారు. అదేవిధంగా బండ పాలెం పవర్ గ్రిడ్ మోతబడినప్పటికీ దానికి సంబంధించిన కరెంటు స్తంభాలు కరెంటు వైర్లు తీసివేయక పోవడం వల్ల నడిరోడ్డు మీద కరెంటు స్తంభాలు ఉండటం వల్ల స్థానిక ప్రజలు రాకపోకలకు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వెంటనే ఆ కరెంటు స్తంభాలు వైర్లు తొలగించాలని నాయకులు డిమాండ్ చేశారు. అలాగే కేసీఆర్ డబల్ బెడ్రూమ్స్ నుంచి వచ్చే మురుగు నీరు అంతా శ్రీకృష్ణ నగర్, లక్ష్మీ నగర్ లలో ఆగిపోవడం వల్ల స్థానిక ప్రజలు అసౌకర్యానికి గురవుతున్నారని, పశువుల ఆస్పత్రి ప్రారంభించినప్పటికీ అక్కడడాక్టర్లు లేకసిబ్బంది లేక అది ప్రజలు ఉపయోగించుకునే స్థితిలో లేకపోవడం దురదృష్టం అని అన్నారు. డివిజన్లో ఇన్ని సమస్యలు ఉన్నప్పటికీ స్థానిక కార్పొరేటర్ ఏ మాత్రం పట్టించుకోకుండా తిరిగితే కుదరదని ప్రజలు తిరగబడే రోజులు దగ్గర పడ్డాయని సిపిఐ(ఎం) నాయకులు హెచ్చరించారు. ప్రజలకు జవాబుదారీగా ఉండాల్సిన కార్పొరేటర్, అధికారులు సమస్యలు పట్టించుకోకుండా వేలకు వేలు పన్నులు కడుతున్న ప్రజలకే తిరిగి నోటీసులు ఇవ్వడం సిగ్గుచేటు అని అన్నారు. పిల్లల్లో మీరు బయటికి రావద్దని ప్రజలకు నోటీసులు ఇవ్వడం ఏమైనాచర్య అని ఇప్పటికైనా అధికారులు తమ బాధ్యతగా స్థానిక సమస్యలను పరిష్కరించకపోతే భవిష్యత్తులో సిపిఐ(ఎం)పార్టీ ఆధ్వర్యంలో ఆందోళనకు దిగుతామని వారు హెచ్చరించారు. కార్యక్రమంలో సిపిఐ(ఎం) ఖమ్మం జిల్లా కమిటీ సభ్యులు పిన్నింటి రమ్య, స్థానిక నాయకులు పోతురాజు వెంకటి, చిలకల వెంకటేశ్వర్లు, ధనియాకుల నాగేశ్వరరావు, పెద్ది నాగయ్య, గాలి అంజయ్య, పందుల నాగమణి, వేదగిరి మురహరి, కుర్రి రామారావు, రేగళ్ల ఆదినారాయణ, పి వెంకటరెడ్డి, చిత్తారు వెంకటేశ్వర్లు, దొంతెనబోయిన వినోద్, పెంద్ర గురువయ్య తదితరులు పాల్గొన్నారు.

## నియామక పత్రాలు ఇచ్చేందుకు

# సన్నాహక ఏర్పాట్లు చేయాలి

## వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశం




**వనపర్తి ప్రతినిధి, సెప్టెంబర్ 3 (నినాదం) :** ప్రభుత్వం ఇటీవల నిర్వహించిన గ్రామ పాలన ఆఫీసర్స్ ఎగ్జామ్స్ లో ఉతీర్ణులైన లబ్ధిదారులకు సెప్టెంబర్ 5న నియామక పత్రాలను హైదరాబాద్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అందజేస్తారని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి చెప్పారు. వనపర్తి జిల్లాలో ఉత్తీర్ణత సాధించిన లబ్ధిదారులను తరలిం చేందుకు ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ ఆదేశించారు.బుధవారం కలెక్టరేట్ కాన్ఫ రెన్స్ హాల్లో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో ఆయా జిల్లా కలెక్టర్లతో సిసిఎల్ ఉన్నతాధికారి లోకేష్ కుమార్ మాట్లాడారు. అలాగే వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ని గ్రామ పాలన ఆఫీసర్స్ ఉత్తర్వుల నివేదికపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఇప్పటివరకు జిల్లాలో 15 మండలాల పరిధిలో ఉన్న 228 గ్రామపంచాయతీల్లో 133 క్లస్టర్స్ ఉండగా అందులో 135 మంది ఎగ్జామ్స్ రాయగా109 మంది అభ్యర్థుల అర్హుల జాబితాను అధికారులు తయారు చేశారు. ప్రస్తుతం గ్రామపంచాయతీ పాలన ఆఫీసర్స్ లుగా 81 మందికి నియామక పత్రాలను ఇచ్చేందుకు ఏర్పాట్లు చేశారు. అర్హులైన లబ్ధిదారులను హైదరాబాదుకు తీసుకెళ్ళేందుకు పూర్తి ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అధికారులను కోరారు. ఈ సమావేశంలో రెవెన్యూ కలెక్టర్ ఖీమ్యా నాయక్, కలెక్టరేట్ పరిపాలనాధికారి, ఆర్డీవో సుబ్రహ్మణ్యం పలువురు పాల్గొన్నారు.

# కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌ను కలిసిన మంత్రి తుమ్మల

## పామాయిల్ గెలలకు 25000 మద్దతు ధర కల్పించాలని కోరిన తుమ్మల



**దమ్మపేట, సెప్టెంబర్ 3(నినాదం)** రాష్ట్ర అభివృద్ధే లక్ష్యంగా నిత్యం రైతు సమస్యల పరిష్కార దిశగా కృషి చేస్తూ ప్రజల మధ్యన ఉంటూ ప్రజా నాయకుడిగా, రైతు బాంధవుడిగా పేరుగాంచిన తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ, చేనేత, మార్కెటింగ్,శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఢిల్లీ పర్యటనలో భాగంగా రైతు సమస్యలపై కేంద్ర వ్యవసాయ శాఖామంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ను బుధవారం కలిసి రైతు సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ఈసందర్భంగా రాష్ట్రం లోని పామాయిల్ సాగు అభివృద్ధి చెందుతున్న దిశలో పామాయిల్ టన్నుకు 25వేల రూపాయలు మద్దతు ధర కల్పించాలని, ఆయిల్ ఫామ్ దిగుమతి సుంకాన్ని 44 శాతానికి పెంచాలని కేంద్ర మంత్రిని కోరారు. తెలంగాణ రాష్ట్రంలోని ములుగు, నారాయణపేట, కొమరం భీమ్, ఆసిఫాబాద్,సంగారెడ్డి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలను ప్రధానమంత్రి ధన్- ధాన్య కృషి యోజన పథకంలో చేర్చాలని ఆయన తెలిపారు. ఈక్రమంలోనే వ్యవసాయ యంత్రాలపై మైక్రో ఇరిగేషన్ పరికరాలపై ఉన్న 12 శాతం జీఎస్టీ ని మినహాయించి రైతులను ఆదుకోవాలని కోరారు. అంతేకాకుండా ఫాస్పరస్ పి, పొటాషియం కెసల్ఫర్ ఎస్ వంటి పోషకాలపై సబ్సిడీ పెంచి యూరియాతో సమానంగా ధరలో సమతుల్యతను తీసుకురావాలని మంత్రి తుమ్మల కేంద్రమంత్రి చౌహాన్ కోరారు ఈ దిశలోనే ఆయిల్ ఫామ్ పంట సాగు చేస్తున్న రైతు లను కేంద్ర ప్రభుత్వం నుండి అందే సబ్సిడీలను రైతు లకు సకాలంలో అందేలా కృషి చేయాలని ఆయన అన్నారు. రైతును రాజు చేసే దిశలో రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న పలు రైతు సంక్షేమ కార్యక్రమాలకు కేంద్రం బాసటగా నిలవాలని ఆయన కేంద్ర మంత్రిని కోరారు మంత్రి తుమ్మల విజ్ఞప్తికి సానుకూలంగా స్పందించిన కేంద్ర వ్యవసాయశాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ మంత్రి తుమ్మల వినతులను త్వరలోనే పరిష్కరిస్తారనని హామీ ఇచ్చినట్లు సమాచారం..

## లడ్డు కైవసం చేసుకున్న

# బాబు దంపతులు





**గుండాల,సెప్టెంబర్ 2 (నినాదం న్యూస్ ):** మండల పరిధిలోని మర్కోడు గ్రామపంచాయతీ అంబేద్కర్ కాలనీలో ఏర్పాటు చేసిన వినాయకుడి మండపం వద్ద గణనాథుడు ఐదు రోజులపాటు అత్యంత ఘనంగా భక్తులు భక్తిశ్రద్ధలతో శ్రీవరసిద్ధి విఘ్నేశ్వరునికి పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. అత్యంత పూజలు అందుకున్న గణేశుడు లడ్డు కీసరి బాబు, సుజాత దంపతులు 7016 కైవసం చేసుకున్నారు. అనంతరం గణనాథుడి విగ్రహాన్ని డప్పు వాయిద్యాల నడుమ గ్రామ పురవీధుల్లో శోభయాత్ర నిర్వహించి గంగమ్మ ఒడిలో నిమజ్జనం చేశారు.

# ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలి

## వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి





**మునుగోడు,( నినాదం):** ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు బాధ్యతతో నాణ్యతమైన విద్యను నేర్పించి,కార్పొరేటు వ్యవస్థకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలని, చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి అన్నారు. బుధవారం చౌటుప్పల్ మున్సిపాలిటీ తంగడపల్లి జిల్లా ప్రజా పరిషత్ హై స్కూల్ లో జరిగిన,మండల స్థాయి బోధనాభ్యాసన సామగ్రి(పి ఎల్ ఎం) మేళా కు ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించి మాట్లాడారు. మండలంలోని వివిధ ప్రాథమికపాఠశాలలో ప్రాక్టికల్‌గా విద్యను బోధించే పరికరాలను పరిశీలించారు.ఈ మేళా వల్ల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు కూడా పోటీ తత్వం పెరిగి సత్ఫలితాలు వస్తాయన్నారు. పలువు రు టీచర్లను అభినందించారు.కార్యక్రమంలో, సింగిల్ విండో చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి ఎంఈఓ గురువ రావు, హెడ్ మాస్టర్ భార్గవి, హర్షవర్ధన్ రెడ్డి. (37) ప్రాథమిక పాఠశాల నుండి టీచర్లు పాల్గొన్నారు.

## సత్య సాయి వికలాంగుల పాఠశాలలో అన్నదానం



**జమ్మికుంట, సెప్టెంబర్ 3 (నినాదం) :** గణపతి నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని జమ్మికుంట ఆదిత్య మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి యజమాన్యం పట్టణంలోని శ్రీ సత్యసాయి వికలాంగుల పాఠశాలలో బుధవారం అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదిత్య ఆసుపత్రి అడ్మినిస్ట్రేటర్ ఎలకదేవేందర్ రెడ్డి మాట్లాడుతూ, గణపతి నవరాత్రులను పురస్కరించుకొని అందరూ అన్నదానం చేస్తున్నారని సత్యసాయి వికలాంగుల పాఠశాలలో మా ఆస్పత్రి పక్షాన పాఠశాలలోని పిల్లలకు అన్నదానం చేయడం జరిగిందని తెలిపారు. ఆ గణపతి దేవుడి దయవల్ల పిల్లలందరూ సుఖ క్షంగా ఉండాలని మేము అడగగానే మాకు సహకరించిన శ్రీ సత్యసాయి వికలాంగుల పాఠశాల వ్యవస్థాపక ఇన్చార్జి సూత్రం బుచ్చిరాములకు వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి మేనేజ్మెంట్ ఎలుక దేవేందర్ రెడ్డి డాక్టర్ ఆకుల శ్రీనివాస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మైనర్ బాలికపై అసభ్య ప్రవర్తన .. వ్యక్తిపై కేసు నమోదు

**వైరా, సెప్టెంబర్ 3 (నినాదం):** మైనర్ బాలికపై అసభ్యప్రవర్తనకు పాల్పడిన వ్యక్తిపై కేసు నమోదైంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. వైరాలో ఓ ఇంట్లో వంట చేస్తున్న మైనర్ బాలికను గమనించిన అదే గ్రామానికి చెందిన దుగ్గిరాల రత్తయ్య (40).. బండి తాళం ఇవ్వమంటూ ఇంట్లోకి చొరబడి బాలిక పట్ల అసభ్యకరంగా ప్రవర్తించాడు. దీంతో ఆమె కేకలు వేస్తూ బయటకు పరుగు తీసింది. కేకలు విన్న స్థానికులు వచ్చి దుగ్గిరాల రత్తయ్యను పట్టుకుని పోలీసులకు అప్పగించారు. నిందితుడు రత్తయ్య గతంలో కూడా కొంతమంది పట్ల అసభ్యంగా ప్రవర్తించాడని స్థానికులు ఆరోపిస్తున్నారు. అతనిపై కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని స్థానికు లు, బంధువులు కోరుతున్నారు. బాలిక ఫిర్యాదు మేరకు వైరా ఎస్సై పి.రామారావు పోక్సో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వివరించారు.

## అన్న ప్రసాద వితరణ



**మునుగోడు సెప్టెంబర్ 3 (నినాదం)** మునుగోడు నియోజకవర్గం. చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో, బుధవారం కామిశెట్టి వెంకటేశం రాణి గుప్త దంపతులు చేత అన్న ప్రసాద వితరణ జరిపించడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా, మాజీ కౌన్సిలర్ సందగల విజయ సతీష్ గౌడ్, మరియు మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుర్వి నర్సింహా గౌడ్ ,సీతారామచంద్రస్వామి దేవాలయం చైర్మన్ బొబ్బిళ్ళ మురళి, ధర్మకర్త కామిశెట్టి చంద్రశేఖర్ గుప్త, సోమారపు సత్యనారాయణ గుప్తా, తడకమల్ల శ్రీనివాస్ గుప్తా, దాచుపల్లి ప్రకాష్ గుప్తా, శ్రీనివాస్, నాంపల్లి రమేష్ గుప్త, మాజీ కౌన్సిలర్ బోడిగే అరుణ బాలకృష్ణ, ప్రముఖ న్యాయవాది ఉడుగు శ్రీనివాస్ గౌడ్, చెరుకు లింగస్వామి గౌడ్, అన్నమని గోవింద్, కాసుల వెంకటేశం, కోసనం రామ్ రెడ్డి, వరకాల రవి, వీసం చంద్రారెడ్డి, రాఘవేంద్ర గుప్త, ఉడుగు రమేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# పాలమూరులో యూరియాకు దిక్కే లేదు

## ఈ ప్రాంత వ్యక్తి సీఎం ఉండి ఏం లాభం..?.. మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి



**వనపర్తి ప్రతినిధి, సెప్టెంబర్ 3 (నినాదం) :** ఉమ్మడి పాలమూరు జిల్లాలో యూరియాకు దిక్కేలేదని, యూరియా కోసం రాత్రింబవళ్లు రైతులు పడిగాపులు కాయాల్సిన పరిస్థితి రావడం కాంగ్రెస్ వైఫల్యానికి పరాకాష్ట అని రాష్ట్ర మాజీ వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి విమర్శించారు. సీఎం రేవంత్ రెడ్డి బుధవారం పాలమూరు పర్యటనలో చేసిన ఆరోపణలపై స్పందించిన ఆయన తీవ్రస్థాయిలోమండిపడ్డారు.ఈప్రాంత వ్యక్తి సీఎంగా ఉండి ఏం లాభమని.. ?యూరియా కోసం రైతులు తండ్లాడుతుంటే అసలు యూరియా కొరత లేదని రేవంత్, యూరియా కోసం రోడ్ల మీదకు వచ్చిన వారు రైతులు కాదని వ్యవసాయ మంత్రి, యూరియా సమస్యను పెద్దగా చిత్రీకరిస్తున్నారని ఇంకో మంత్రి అనడం వారి చిత్తశుద్ధి, నిర్లక్ష్యానికి నిదర్శనమని పేర్కొన్నారు.90 శాతం పనులు పూర్తయిన పాలమూరు- రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని రెండేళ్లుగా పెండింగులో పెట్టారని, వ్యక్తిగత ప్రతిష్ట కోసం కొడంగల్ ఎత్తిపోతల పథకాన్ని చేపట్టారని, కొడంగల్ ఎత్తిపోతలను ఎన్జీటీలో కేసులు వేశారని రేవంత్ ఆరోపించడం హాస్యాస్పదని అన్నారు. వందల కేసులతో పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని అడ్డుకునే ప్రయత్నాలు చేసింది కాంగ్రెస్ పార్టీ అని,నాటి పాలమూరు వలసలు, కరువు, కన్నీళ్లకు కారణమే దశాబ్దాల కాంగ్రెస్, టీడీపీ పాలన అని అన్నారు. తెలంగాణ ఉద్యమానికి పాలమూరు ప్రాతిపదిక అయింది.. పాలమూరు వెతలను శ్రీకృష్ణ కమిటీ ముందు ఉంచడం జరిగింది ..ఈ వెతలకు కారణం గత పాలకులు అన్న విషయం ప్రపంచానికి విదితమేనని చెప్పారు. రెండేళ్లలో పాలమూరుకు ఏం చేశాడో రేవంత్ చెప్పాలి .. ఏం అభివృద్ధి చేశాడని మరోసారి రేవంత్ రెడ్డికి అవకాశం ఇవ్వాలి ?కేసీఆర్ హయాంలో మంజూరైన మెడికల్ కళాశాలను కొడంగల్ కు తరలించిన రేవంత్ రెడ్డి కళాశాలల మంజూరు గురించి మాట్లాడడం విడ్డూరంగా ఉందని మండిపడ్డారు.ఉమ్మడి పాలమూరు జిల్లాలో మెడికల్, ఇంజనీరింగ్ కళాశాలలతో పాటు, ఉన్నత విద్యాసంస్థలు ఏర్పాటు చేసింది కేసీఆర్ హయాంలోనే అన్నది మరిచిపోవద్దని ఆయన హితవు పలికారు. గ్రామాల్లో రోడ్లు, తాగునీరు, సాగునీరు, పారిశుధ్యం, గ్రామాల నుండి మండలం, మండలం నుండి జిల్లాలకు రహదారులు నిర్మించడం జరిగిందని,పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో పాలమూరు ఎక్కడి నుండి ఎక్కడికి వెళ్లింది పాలమూరులో నివసించి ఉంటే తెలిసేదన్నారు. 52సార్లు ఢిల్లీ పర్యటనకు వెళ్లి ఒక్క రూపాయి నిధులు గానీ, ఒక కొత్త కళాశాల గానీ తీసుకురావడంలో విఫలమయ్యారని విమర్శించారు. రేవంత్ రెడ్డికి చిత్తశుద్ధి ఉంటే పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం పనులను యుద్ధప్రాతిపదికన పూర్తిచేయాలని అన్నారు. కాంగ్రెస్ సర్కార్ వైఫల్యం మూలంగా కృష్ణా నీళ్లను ఏపీ ఎత్తుక పోతున్న దని, తెలంగాణ ప్రజల ఆశలు, ఆకాంక్షలను అవహేళన చేసినందుకే తెలంగాణలో టీడీపీ పార్టీ అంతర్ధానం అయిందని మండిపడ్డా రు.ఆత్మాభిమానం, స్వయం పాలన, స్వాభిమానం ప్రతీకగా ఎగిసివచ్చిన తెలంగాణ ఉద్యమం, తెలంగాణ ఆకాంక్ష ఇప్పటికీ రేవంత్‌రెడ్డికి అర్థంకాకపోవడం దురదృష్టకరమని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ ఆకాంక్షలను పట్టించుకోని టీడీపీ తెలంగాణ నుండి అదృశ్యం అవుతుందని చెప్పాం ..అదే జరిగిందని, బీఆర్ఎస్ పార్టీని రేవంత్ రెడ్డి టీడీపీతో పోల్చడం విడ్డూరంగా ఉందన్నారు.

## బ్లాక్ మార్కెట్‌కు తరలుతున్న యూరియా

### రైతులను రోడ్లపై గోస పెట్టిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం



**మిర్యాలగూడ ఆగస్టు3 (నినాదం):** బ్లాక్ మార్కెట్‌కు తరలుతున్న పట్టించుకోని అధికారులు రైతులను గోస పెట్టిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వమని జిల్లా రైతు సమన్వయ సమితి చింత రెడ్డి శ్రీనివాస్ రెడ్డి విమర్శించారు. బుధవారం మిర్యాలగూడ పిఎసిఎస్ వద్ద యూరియా కోసం బారులు తీరిన రైతుల వద్దకు వచ్చి పరిస్థితి తెలుసుకునే ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నాయకులు యూరియాను బ్లాక్ మార్కెట్ కు తరలిస్తున్నారని ఆయన విమర్శించారు. స్థానిక కాంగ్రెస్ నాయకుల కనుసైగల్లో యూరియా తరలి వెళ్తుందని ఆయన అన్నారు. కొందరి కాంగ్రెస్ నాయకుల ఇండ్లలో యూరియాని తరలించి అక్కడ నుండి బ్లాక్ మార్కెట్ కు తరలిస్తున్నారని వెంటనే ఇటువంటి వాటి అధికారులు చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. ప్రభుత్వం గొప్పలు చెప్పుకోవడానికి తప్పితే రైతులను పట్టించుకోవట్లేదని ఆయన విమర్శించారు. వారి వెంట మాజీ సర్పంచులు ప్రసాద్ మాజీ ఎంపీటీసీలు రైతులు తదితరులు ఉన్నారు

# సొంతంగా ఆదాయ వనరులపై దృష్టి

**స్థానిక సంస్థల బలోపేతానికిచర్యలు**

**ఆదాయాల ఆధారంగా కేటగిరీలుగా విభజన**

**5వ రాష్ట్ర ఆర్థిక సంఘం సభ్యులతో చంద్రబాబు**



**అమరావతి, సెప్టెంబర్3 (నినాదం):** స్థానిక సంస్థల బలోపేతానికి కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాలు అందించే ఆర్థిక సాయంతో పాటు- సొంత ఆదాయ వనరులు పెంచుకోవడం ద్వారా వేగంగా అభివృద్ధి సాధించడంపై అధికారులు దృష్టి పెట్టాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సూచించారు. వెనకబడిన, తలసరి ఆదాయం తక్కువ ఉన్న స్థానిక సంస్థలను కేటగిరీలుగా విభజించాలని ఆదేశించారు. దీంతో వాటికి ప్రత్యేక సాయం అందించే వీలు కలుగుతుందన్నారు. స్థానిక సంస్థల వర్గీకరణ ప్రక్రియను నిర్ణీత కాల వ్యవధిలో పూర్తి చేయాలని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సూచించారు. ఇందుకు అవసరమైన చట్టసవరణ చేయాల్సి ఉంటుందని అధికారులు తెలిపారు. బుధవారం సచివాలయంలో 5వ రాష్ట్ర ఆర్థిక సంఘం సభ్యులు ముఖ్యమంత్రితో సమావేశమయ్యారు. ఈ సమావేశంలో ఆర్థిక సంఘం సిఫారుసులను సీఎంకు అందజేశారు. స్థానిక సంస్థల బలోపేతానికి ఆర్థిక-ఆర్థికేతర అంశాలపై ఆర్థిక సంఘం సిఫార్సులు చేసింది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ... 'పంచాయతీల అభివృద్ధికి ఏటా నరేగా సహా వివిధ రూపాల్లో సమకూరుతున్న నిధుల మొత్తాన్ని క్రోడీకరించాలి. పంచాయతీల నిర్వహణకు ఏ మేరకు అవసరాలు ఉన్నాయో గుర్తించాలి. ఈ ప్రక్రియను పూర్తి చేస్తే ఏ విధంగా సాయం అందించాలి...? స్థానిక సంస్థల్ని ఏ విధంగా బలోపేతం చేయాలి...? అనే అంశాలపై విధి విధానాలు రూపొందించడానికి వీలు కలుగుతుంది. ఉపాధి హామీ పథకం కింద పెద్ద ఎత్తున కేంద్రం నుంచి నిధులు వస్తున్నాయి. అయితే ఆ మేరకు ఆస్తుల కల్పన జరుగుతుందో, లేదో అనే విషయాన్ని నిరంతరం పరిశీలించుకోవాలి. స్థానిక సంస్థలు స్వయం సమృద్ధి సాధించేలా అధికారులు ప్రయత్నించాలి. ఇదే విధంగా పట్టణ స్థానిక సంస్థలనూ ఆర్థికంగా బలోపేతం చేస్తూ, మరిన్ని ఆదాయార్జన మార్గాలను అన్వేషించాలి. కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న ఫైనాన్స్ కమిషన్ నిధులతో పాటు-, రాష్ట్ర ప్రభుత్వం కూడా మ్యాచింగ్ గ్రాంట్ ఇచ్చే నిధులను కొంత మేర పెంచితే వాటిని స్థానిక సంస్థలు సద్వినియోగం చేసుకోవాల్సి ఉంటుంది. నిధులు తీసుకోవడంతో పాటు, వాటిని సద్వినియోగం చేసుకునేలా స్థానిక ప్రజాప్రతినిధులు వ్యవహరించాలి. ప్రజలకు ప్రత్యక్షంగా సేవలందించేది స్థానిక సంస్థలు. దీనిని దృష్టిలో పెట్టు-కుని స్థానిక సంస్థల్లో పని చేసే ఉద్యోగులు, ప్రజాప్రతినిధులు విధులు నిర్వర్తించాలి. స్థానిక సంస్థల్లో విధులు నిర్వహించే వారు సమర్థవంతంగా పని చేస్తే... ప్రభుత్వానికి మంచి పేరు వస్తుంది. ఆర్థిక సంవత్సరం చివరికి పంచాయతీల్లో నూ, పట్టణాభివృద్ధి సంస్థల్లోనూ ఆడిటింగ్ పూర్తి చేయాలని అన్నారు. 2019 నుంచి 2024 మధ్య కాలంలో స్థానిక సంస్థలు ఆస్తి పన్నుల వసూళ్లు ఎంత జరిగాయి...? ఇంకెంత బకాయిలు ఉన్నాయో...? లెక్కలు తేల్చాలని అధికారులకు ఉప ముఖ్యమంత్రి సూచించారు. ప్రజలు చెల్లించే పన్నుల వివరాలు ప్రతీది ఆన్‌లైన్ చేయాలని నిర్దేశిరచారు. గ్రామాల్లో పౌల్ట్రీ పరిశ్రమలకు సంబంధించిన వివిధ అంశాలపై పూర్తి స్థాయిలో అధ్యయనం చేయాలని చెప్పారు. గ్రామ ప్రజలకు, పౌల్ట్రీ పరిశ్రమలకు ఇబ్బందిలేని విధానాన్ని తీసుకురావాలన్నారు. ఆర్థికంగా రాష్ట్రం కొన్ని సవాళ్లు ఎదుర్కొంటోందని 5వ రాష్ట్ర ఆర్థిక సంఘం పేర్కొంది. 2023-24 ఆర్థిక సంవసత్సరాన్ని పరిశీలిస్తే రాష్ట్ర సొంత ఆదాయం కన్నా జీతాలు, పెన్షన్లు, వడ్డీ చెల్లింపులకు ఖర్చు పెట్టే మొత్తం 111 శాతంగా ఉందని వెల్లడిరచింది. అంతేకాకుండా... రాజధాని నిర్మాణం, సూపర్ సిక్స్ సంక్షేమ పథకాల అమలు వంటి లక్ష్యాలు ఉన్నాయని స్పష్టం చేసింది. 2025-26 నుంచి 2029-30 వరకు పంచాయతీరాజ్ సంస్థల రిసోర్స్ గ్యాప్ రూ.7,033 కోట్లు- ఉంటుందని ఆర్థిక సంఘం లెక్క తేల్చింది. అలాగే ఇదే కాలానికి పట్టణ స్థానిక సంస్థల రిసోర్స్ గ్యాప్ రూ.2,016 కోట్లుగా ఉంది. అలాగే ఆస్తి పన్నుల డిమాండ్-కలెక్షన్ మధ్య భారీ వ్యత్యాసం ఉందని చెప్పింది. జూన్ 2024 వరకు గత ప్రభుత్వం చెల్లించకుండా వదిలేసిన గ్రామ పంచాయతీల విద్యుత్ బిల్లులు రూ.5,851.58 కోట్లు- ఉన్నాయి. గ్రామ పంచాయతీలకు వివిధ రూపాల్లో నిధుల సవిరీకరణ రూ.2,617 కోట్లుగా ఉంది. ఇందులో అత్యధికంగా సెంట్రల్ ఫైనాన్స్ కమిషన్ అందిస్తున్న గ్రాంట్స్ రూపంలోనే ఉన్నాయి. ఆ తర్వాత ఆస్తి పన్నులతో ఎక్కువ నిధులు సమకూరుతున్నాయి. పంచాయతీరాజ్ సిబ్బందికి ఏటా జీతాల రూపంలో రూ.393.77 కోట్లు-, మున్సిపల్ సిబ్బందికి రూ.1,672.45 కోట్లు- ప్రభుత్వం ఖర్చు చేస్తోంది. ఈ సమావేశంలో రాష్ట్ర 5వ ఆర్థిక సంఘం ఛైర్ పర్సన్ రత్నకుమారి, సభ్యులు ప్రసాదరావు, కృపారావు వివిధ శాఖలకు చెందిన ఉన్నతాధికారులు పాల్గొన్నారు.క

**HINDUJA HOUSING FINANCE**

**హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్**

CIN U65922TN2015PLC10093, www.hindujahousingfinanace.com

హెడ్ ఆఫీస్: నెం. 167-169, 2వ అంతస్తు, లిటిల్ మౌంట్, సైదాపేట్, చెన్నై-600015

**అనుబంధము-IV (రూల్ 8(1)) స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తి కొరకు)**

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 (యాక్ట్ నెం. 2002 యొక్క 54) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూల్ 3తో చదవబడు సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ **హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్.** వారి అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు దిగువ తెలిపిన రుణగ్రహీతలకు/ హామీదారులకు డిమాండ్ నోటీసు జారీచేసి, బకాయి మొత్తమును సదరు నోటీసు స్వీకరణ తేది నుండి 60 రోజులలోపుగా తిరిగి చెల్లించమని వారిని కోరడమైనది. సదరు రుణగ్రహీతలు/ హామీదారులు బకాయి మొత్తం చెల్లించుటలో విఫలమైనందున సదరు చట్టంలోని రూల్ 8తో చదవబడు సదరు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద వారికి సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ ఈ క్రింద తెలిపిన ఆస్తిని క్రింది సంతకందారు భౌతికముగా స్వాధీనం చేసుకోవడమైనదని రుణగ్రహీతలకు, హామీదారులకు మరియు సాధారణ ప్రజానీకానికి తెలియజేయడమైనది.

| క్ర. సం. | దరఖాస్తు నెం. రుణగ్రహీత మరియు సహ-రుణగ్రహీతల పేరు మరియు చిరునామాలు | రావలసిన బకాయి మొత్తం | డిమాండ్ నోటీసు తేది మరియు మొత్తం | భౌతికముగా స్వాధీనతా తేదీ |
|---|---|---|---|---|
| 1 | 1. శ్రీ రంగారెడ్డి గారి రాఘవేంద్ర రెడ్డి. ...రుణగ్రహీత 2. శ్రీమతి రంగారెడ్డి గారి స్వప్న ....సహ-రుణగ్రహీత. ఇరువురి నివాసం: నెం. 1-47, మెయిన్ రోడ్, గుడిపాడు (గ్రా॥), కర్నూలు - 518466. LAN NO: AP/KUR/KURL/A000000586.. | 02/09/2025 | 18.12.2023 రూ. 11,46,000/- (రూపాయలు పదకొండు లక్షల నలభై ఆరు వేలు మాత్రమే) | 01-09-2025 |
| | **ఆస్తి వివరణ:** కర్నూలు ఆర్.ఓ & గూడూరు ఎస్ఆర్ఓ, కర్నూలు జిల్లా, గూడూరు మండలం, గుడిపాడు గ్రామం మరియు గ్రామపంచాయతీ, వార్డు నెం. 1లో ఉన్న సర్వే నెం. 149లో 150.00 చ.గ.ల విస్తీర్ణము, నెం. 1-47 గల గృహము యావదాస్తి. సరిహద్దులు: రిజిస్టర్డ్ సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం. 2634/2009లో పేర్కొన్న విధంగా సరిహద్దులు: ఉత్తరం చాకలి చంద్రన్న ఇల్లు, దక్షిణం: రాస్తా, తూర్పు: రాస్తా, పడమర: చిన్న రామ్‌లింగం ఇల్లు. | | | |

కావున ప్రత్యేకించి రుణగ్రహీతలను/ హామీదారులను మరియు సాధారణ ప్రజానీకమును హెచ్చరించడమేమనగా సదరు ఆస్తితో ఎటువంటి లావాదేవీలు జరుపకూడదనియు ఒకవేళ జరిపినట్లయితే పైన తెలిపిన డిమాండ్ చేసిన మొత్తం మరియు దానిపై తదుపరి వడ్డీ కొరకు హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క ఛార్జీకి లోబడి ఉండును.

ప్రదేశము: కర్నూలు, తేది: 04.09.2025 — సం/- (అధీకృత అధికారి) హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

# 200 కోట్ల యూరియా స్కామ్

**చంద్రబాబు ప్రభుత్వంపై కాకాణి ఫైర్**

**నెల్లూరు, సెప్టెంబర్3 (నినాదం):** యూరియా పేరుతో భారీ స్కామ్ జరిగింది.. రెండు వందల కోట్ల మేర చేతులు మారాయని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి ఆరోపించారు.. నెల్లూరులో మీడియాతో మాట్లాడిన ఆయన. చంద్రబాబు మాటలు ప్రకటనలకే పరిమితం .. యూరియా కొరత ఉండదని రైతులు ఆందోళనలు చేస్తున్నా.. చర్యలు శున్యం అన్నారు.. క్షేత్రస్థాయిలో యూరియా దొరక్క రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.. రైతులు ఎదుర్కొంటు-న్న సమస్యలు వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడుకి క్యాజువల్‌గా అనిపిస్తుందని మండిపడ్డారు.. యూరియా కోసం రైతులు క్యూలో నిలబడితే తప్పేంటని అవమానకరంగా అచ్చెన్నాయుడు మాట్లాడటం దారుణం అన్నారు.. రైతు ప్రయోజనాలను పణంగా పెట్టి ప్రైవేట్ డీలర్లకు యూరియా ఎందుకు ఇస్తున్నారు..? అని ప్రశ్నించారు..

# ఓటేస్తే భవిష్యత్‌కు గ్యారెంటీ అన్నారు

**యూరియా బస్తా కూడా ఇవ్వలేకపోతున్నారు**

**రెండేళ్లుగా రైతులకు వరుస ఎరువుల కష్టాలు**

**ఉల్లి ధరలు పతనమైనా పట్టించుకోవడం లేదు**

**మార్కెట్ స్థిరీకరణ డబ్బులు ఏం చేశారు**

**ఎక్స్ వేదికగా జగన్ విమర్శలు**



**అమరావతి, సెప్టెంబర్3 (నినాదం):** చంద్రబాబూ.. వీరీకు ఓటేస్తే భవిష్యత్తుకు గ్యారంటీ- అన్నారు. కాని, రైతులకు గతంలో సులభంగా దొరికే బస్తా యూరియా కూడా ఇవ్వలేకపోతున్నారు.. ఇంత అధ్వాన్నంగా ప్రభుత్వాన్ని నడుపుతారా అంటూ వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. యూరియా కొరత, రైతుల అవస్థలపై ఆయన ట్వీట్ చేస్తూ.. చంద్రబాబు సర్కార్ నిర్లక్ష్యంపై తీవ్రంగా మండిపడ్డారు. వీరీరు అధికారంలోకి వచ్చింది మొదలు వరుసగా ఈ రెండేళ్లపాటు- రైతులకు ఎరువుల కష్టాలే. బస్తా యూరియా కోసం రోజుల తరబడి రైతులు క్యూల్లో నిలబడే దారుణ పరిస్థితిని ఎందుకు తీసుకొచ్చారు? మరో వైపు తాజాగా ఉల్లి, చీనీ, మినుము ధరలు కూడా పతనమై రైతులు లబోదిబో మంటున్నారు. పరిస్థితులు ఇంత దారుణంగా ఉన్నా వీరీలో కనీసం చలనం లేదు చంద్రబాబూ? అన్నారు. ఏటా ఏ సీజన్‌లో ఎంత విస్తీర్ణంలో పంటలు సాగవుతాయి, ఎరువులు ఎంత పంపిణీ చేయాలన్నదానిపై ప్రతిఏటా ప్రభుత్వంలో జరిగే కసరత్తే కదా. మరి యూరియా సమస్య ఎందుకు వచ్చింది? ఐదేళ్ల మా పాలనలో ఇలాంటి సమస్య ఎప్పుడూ లేదన్నది వాస్తవం కాదా? ఇవాళ వీరీరు వైఫల్యం చెందారంటే ప్రభుత్వం అనేది సరిగ్గా పనిచేయడంలేదనే కదా అర్థం' అంటూ వైఎస్ జగన్ నిలదీశారు. ప్రభుత్వం నుంచి కిందకు వెళ్లిన ఎరువులను వీరీ పార్టీ నాయకులే దారి మళ్లించి అధిక ధరకు అమ్ముకుంటు-న్నారు. మరో వైపు ప్రైవేటు- వ్యాపారులు నల్లబజారుకు తరలించి, వాటిని బ్లాక్ చేసి, బస్తా యూరియా రేటు- రూ.267లు అయితే, దీనికి మరో రూ.200లు అధికంగా అమ్ముకుంటు-న్నారు. అక్రమ నిల్వలపై తనిఖీల్లేవు, ఎవ్వరివీరీదా చర్యల్లేవు. ఆఈ÷రీలకు, ఇఔలకు సరైన కేటాయింపులు లేవు. దీనికి కారకులు వీరీరేకదా చంద్రబాబూ.. మా హయాంలో ఆర్‌బికెల 12 లక్షల టన్నుల ఎరువులను రైతుల వద్దకే స్లపైచేశాం. మార్కెట్ రేటు- కన్నా రూ.50ల తక్కువ రేటుకు రైతుకు అందించగలిగాం. వీరీరెందుకు ఆపని చేయలేకపోతున్నారు చంద్రబాబుగారూ? ఎందుకంటే బ్లాక్ మార్కెట్‌ల నుంచి వీరీ కొచ్చే కవిరీషన్లకోసం కాదా?అన్నారు. మరో వైపు పంటలకు గిట్టుబాటు ధరలు రాక రైతులు లబోదిబోమంటున్నారు. వరుసగా పంటల ధరలు పతనమవుతున్నా, ఈ రెండేళ్లలో వరి, మిరప, పత్తి, జొన్న, కందులు, మినుములు, పెసలు, మొక్కజొన్న, సజ్జ, రాగులు, అరటి, చీనీ, కోకో, పొగాకు ధరలు పడిపోయి రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నా, చిత్తశుద్ధితో ఏరోజూ రైతును ఆదుకోలేదు. క్వింటా ఉల్లి సగటున క్వింటాలుకు రూ.400-500లకు క్షీణించినా పట్టించుకునే నాథుడే లేడు. మరోవైపు ఇదే ఉల్లిని బహిరంగ మార్కెట్లో కిలో రూ.35లకు పైగా అమ్ముతున్నారు. మా ప్రభుత్వ హయాంలో ఉల్లి క్వింటా రూ.4వేల నుంచి రూ.12వేలు అమ్ముడయ్యేది. అంటే కేజీ రూ.40 నుంచి, రూ.120 దాకా రైతులు అమ్ముకున్నారు. ధరలు పతనమైనప్పుడు మా హయాంలో ప్రభుత్వమే జోక్యంచేసుకుని గిట్టు-బాటు- ధరలు కల్పించింది. మా ఐదేళ్ల కాలంలో, రైతులకు ఇలాంటి కష్టకాలం వచ్చినప్పుడు, 9,025 టన్నులను ఉల్లిని ప్రభుత్వమే కొనుగోలు చేసి రైతులకు తోడుగా నిలబడ్డాం. చీనీ ధర కూడా ఇప్పుడు వీరీ హయాంలో పడిపోయి టన్ను రూ.6వేల నుంచి రూ.12వేలు మాత్రమే పలుకుతోంది. మా హయాంలో టన్నుకు కనిష్టంగా రూ.30 వేలు, గరిష్టంగా రూ.1లక్ష ధర రైతులకు లభించింది. కోవిడ్‌లాంటి మహమ్మారి ప్రపంచాన్ని కుదిపేసిన సమయంలో రైతుల వద్ద చీనీ పంట ఉండిపోతే, ప్రభుత్వమే కొనుగోలు చేసి, ప్రత్యేక రైళు ప్రవేశపెట్టి ఒక ప్రభుత్వంగా రైతులను ఆదుకోవడానికి అన్నిరకాలుగా చర్యలు తీసుకున్నాం. ఇప్పుడు ఇంత సంక్షోభం వచ్చినా చంద్రబాబుగారూ వీరీరు పట్టించుకోవడంలేదు. నిద్ర నటించేవాళ్లని ఎవరైనా లేపగలరా?' అంటూ వైఎస్ జగన్ దుయ్యబట్టారు. మేం ఏర్పాటు- చేసిన ధరలస్థిరీకరణ నిధికి ఎగనామం పెట్టారు. దీనికింద రూ.7,802 కోట్లు- ఖర్చుచేసి మేం రైతులకు తోడుగా నిలబడితే వీరీరు ఆ విధానానికి మంగళం పాడారు. వీరీకు ఓటేస్తే భవిష్యత్తుకు గ్యారంటీ- అన్నారు. కాని, రైతులకు గతంలో సులభంగా దొరికే బస్తా యూరియా కూడా ఇవ్వలేకపోతున్నారు. ఇంత అధ్వాన్నంగా ప్రభుత్వాన్ని నడుపుతారా? వీరీరు అధికారంలోకి వచ్చింది మొదలు వరుసగా ఈ రెండేళ్లపాటు- రైతులకు ఎరువుల కష్టాలే. ఏ సీజన్‌లో పంట నష్టం వస్తే, అదే సీజన్ ముగిసేలోపు ఇచ్చే ఇన్‌పుట్ సబ్సిడీ, మరుసటి సీజన్‌లోగా ఇచ్చే క్రాప్ ఇన్సూరెన్స్(పంట నష్టపరిహారం)ను అందించే పద్ధతినీ ధ్వంసంచేశారు. రైతులకు సున్నా వడ్డీ పథకాన్నీ ఎత్తివేశారు. మేం క్రమం తప్పకుండా ఇస్తున్న రైతు భరోసాను ఎత్తివేసి, పీఎం కిసాన్‌తో సంబంధం లేకుండా, రైతులకు పెట్టు-బడి సహాయం కింద ఏడాదికి రూ.20వేలు, అన్నదాత సుఖీభవ పేరుతో ఇస్తామని ఎన్నికల్లో మాట ఇచ్చి, వెన్నుపోటు- పొడిచారు. మొదటి ఏడాది ఎగ్గొట్టారు. రెండేళ్లకు కలిపి రూ.40వేలు ఇవ్వాల్సి ఉంటే ఇచ్చింది రూ.5వేలు మాత్రమే. అదికూడా సుమారు 7 లక్షల మంది రైతు కుటు-ంబాలకు ఎగ్గొట్టారు. అందుకే బాబు ష్యూరిటీ-, మోసం గ్యారంటీ-' అంటూ వైఎస్ జగన్ ఎండగట్టారు.

# యూరియా ఎందుకు దొరకడం లేదో చెప్పండి

**సుగాలి ప్రీతి కుటుంబానికి ఎందుకు న్యాయం చేయలేదు**

**కూటమి ప్రభుత్వంపై బొత్స విసుర్లు**



**కాకినాడ, సెప్టెంబర్3 (నినాదం):** ఊగిపోయి మాట్లాడావు కదా.. ఇప్పుడు ఏమైంది నీ పౌరుషం పవన్ అని శాసన మండలి ప్రతిపక్షనేత బొత్స సత్యానారాయణ ప్రశ్నించారు. కాకినాడలో బొత్స మీడియాతో మాట్లాడారు. కూటమి ప్రభుత్వం రైతులను పట్టించుకునేవారే లేకుండాపోయారు. కూటమి ప్రభుత్వంలో ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారు. ఒక బస్తా యూరియా కోసం రైతులు నానా అగచాట్లు- పడుతున్నారు. వ్యవసాయం దండగ,లాభంలేదని చంద్రబాబు బుర్రలో ఉంది. చంద్రబాబు అధికారంలో ఉంటే అతివృష్టి లేకపోతే అనావృష్టి. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో యూరియా ఎందుకు దొరుకుంతుంది? కూటమి అధికారంలో ఉన్న ఏపీలో యూరియా ఎందుకు దొరకడం లేదు. 9వ తేదీన రైతు సంఘాలతో కలిసి ఉద్యమిస్తాం. ఆర్డీవో ఆఫీసుల్లో వినతి పత్రాలు ఇస్తాం అని బొత్స అన్నారు. 32మంది బలిదానాలతో విశాఖ ఉక్కు పరిశ్రమ వచ్చింది. విశాఖ ఉక్కుపై ప్రజల్ని చైతన్య పరుస్తాం. విశాఖ ఉక్కుకోసం పెద్ద ఎత్తున ఉద్యమిస్తాం. విశాఖ ఉక్కు గురించి సీఎం,డిప్యూటీ సీఎం ఎందుకు మాట్లాడరు. పవన్ కల్యాణ్ ఉగిపోయి మాట్లాడావు కదా.. ఏమైందీ మీ పౌరుషం. ఎన్నికలకు పెద్ద పెద్ద మాటలు మాట్లాడిన వాళ్లు ఇప్పుడు ఏమయ్యారు. విశాఖ ఉక్కుపై ప్రభుత్వ భవిష్యత్తు కార్యచరణ ఏంటీ-? పవన్.. మీరు ఉప్పు కారం తినడం లేదా?. ప్రధాని మోదీతో విశాఖ ఉక్కు గురించి చంద్రబాబు ఏం మాట్లాడారు. 15నెలల్లో కూటమి ప్రభుత్వం రూ.2లక్షల కోట్లు- అప్పు చేసిందని వ్యాఖ్యానించారు. 15 నెలలు గడిచిన సుగాలి ప్రీతి కుటుంబానికి ఎందుకు న్యాయం చేయలేదని ఆయన ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. డిప్యూటీ సీఎం తెలిసి మాట్లాడుతున్నారా? తెలియక మాట్లాడుతున్నారా? అంటూ బొత్స మండిపడ్డారు. దమ్ములు గురించి మాట్లాడటానికి ఇవి మల్ల యుద్ధాలు కాదని ఆయన ఎద్దేవా చేశారు. ప్రతిపక్ష హోదా ఇవ్వండి..అసెంబ్లీ లో తేల్చుకుంటామని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. 15 నెలల్లో రెండు లక్షలు కోట్లు- అప్పులు తెచ్చారని.. ఈ విషయం వాస్తవం కాకపోతే.. వెంటనే బయట పెట్టాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చట్టాన్ని చేతిలో తీసుకుని అక్రమంగా అరెస్ట్ లు చేస్తున్నారని ఆరోపించారు. 2029లో వైసీపీ అధికారంలోకి వస్తుందని.. మళ్లీ జగన్ సీఎం అవుతారని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ప్రభుత్వం తీరు ఎప్పటికప్పుడు ఎండగడుతామని బొత్స అన్నారు.

# మరోమారు పెద్దారెడ్డి రాకకు అడ్డంకి

**తాడిపత్రిలో గోడౌన్ ప్రారంభంతో జనసమీకరణ**

**జెసి ప్రభాకర్ రెడ్డి కొత్త ఎత్తులతో పెద్దారెడ్డికి ఇక్కట్లు**



**అనంతపురం, సెప్టెంబర్3 (నినాదం):** మాజీ ఎమ్మెల్యే, వైసీపీ నాయకుడు కేతిరెడ్డి పెద్దారెడ్డి బుధవారం తాడిపత్రికి వచ్చేందుకు ఏర్పాట్లు- చేసుకున్నారు. సుప్రీంకోర్టు అనుమతి ఉన్నందున ఇక తనకు అడ్డు చెప్పవద్దని ఆయన పోలీసులను కోరినట్లు- తెలిసింది. ఈ విషయం తెలిగాయనే మున్సిపల్ చైర్మన్ జేసీ ప్రభాకర్ రెడ్డి ఎప్పటిలాగే తన ఏర్పాట్లు- తాను ప్రారంభించారు. మార్కెట్ యార్డులో గోడౌన్ ను బుధవారం ప్రారంభిస్తున్నామని, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. దీంతో పట్టణంలో మరోమారు టెన్షన్ వాతావరణం నెలకొంది. వినాయక విగ్రహాల నిమజ్జనోత్సవం సందర్భంగా మూడు రోజుల క్రితం పట్టణంలో ఘర్షణ జరిగింది. టీడీపీకి చెందిన జేసీ ప్రభాకర్ రెడ్డి, కాకర్ల రంగనాథ్ వర్గీయులు పరస్పరం దాడులు చేసుకున్నారు. ఇప్పుడు పెద్దారెడ్డి వచ్చేందుకు సిద్ధం కావడంతో పోలీసులు తలలు పట్టుకుంటున్నారు. పెద్దారెడ్డి తాడిపత్రివైపు వచ్చిన ప్రతిసారీ పోలీసులు అడ్డుకుంటున్నారు. శాంతి భద్రతల సమస్య తలెత్తుతుందని తిప్పి పంపుతున్నారు. దీంతో ఆయన అనంతపురానికి లేదా తిమ్మంపల్లికి పరిమితమౌతున్నారు. కోర్టుల అనుమతి తెచ్చుకున్నా తాడిపత్రిలో అడుగుపెట్టడం ఆయనకు సాధ్యం కాలేదు. ఇన్నాళ్లూ 'రానిచ్చేది లేదు..' అని ఖరాకండిగా చెబుతూ వచ్చిన జేసీ ప్రభాకర్ రెడ్డి. ఇప్పుడు కొత్త పల్లవి అందుకున్నారు. 'నేను కాదు.. ప్రజలు అడ్డుకుంటున్నారు'.. అని అంటున్నారు. పెద్దారెడ్డి వస్తానన్న ప్రతిసారీ ఏదో ఒక కార్యక్రమం పేరిట తన అనుచరగణాన్ని తాడిపత్రికి రప్పించుకుంటున్నారు. ఈ వ్యవహారం పోలీసులకు తలనొప్పిగా మారింది. 2024 ఎన్నికల సమయంలో వైసీపీ, టీడీపీ వర్గీయుల మధ్య ఘర్షణ జరిగింది. దీంతో కేసులు నమోదు చేసిన పోలీసులు రెండు పార్టీల ముఖ్య నాయకులను మూడు నెలలపాటు- తాడిపత్రి నుంచి బహిష్కరించారు. కౌంటింగ్ పూర్తి అయిన మూడు నెలల తరువాత జేసీ ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యే జేసీ అశ్మిత్ రెడ్డి తాడిపత్రికి వచ్చారు. కానీ పెద్దారెడ్డి మాత్రం అడుగుపెట్టడం లేదు. పలుమార్లు కోర్టును ఆశ్రయించి, అనుమతి పొందారు. కానీ శాంతిభద్రతల సమస్య పేరిట పోలీసులు అడ్డుకుంటు-న్నారు. ఇటీ-వల పోలీసులే వెంట ఉండి తాడిపత్రికి వంపాలని కోర్టు ఆదేశించింది. అదే రోజు అనంతపురం రోడ్డులోని ÷-లపై ఓవర్ బ్రిడ్జి వద్ద శివుడి విగ్రహావిష్కరణ పేరిట జేసీ ప్రభాకర్ రెడ్డి తన అనుచరగణాన్ని మోహరించారు. తాజాగా గోడౌన్ ప్రారంభోత్సవం పేరిట అందరినీ తాడిపత్రికి రమ్మన్నారు. గడిచిన 18 నెలలుగా టామ్ అండ్ జెర్రీ గేమ్‌ను తలపించేలా ఇదే తంతు కొనసాగుతోంది.తాడిపత్రికి రావద్దని పెద్దారెడ్డిని పోలీసులు కోరినట్లు- తెలిసింది. పట్టణ సీఐ సాయిప్రసాద్ సెలవులో ఉన్నారు. రూరల్ సీఐ శివగంగాధర్ రెడ్డి ఇన్చార్జిగా ఉన్నారు. పెద్దారెడ్డి వస్తే శాంతిభద్రతల సమస్య తలెత్తుతుందని, టౌన్, రూరల్ ప్రాంతాలలో ఇరువర్గాలను కట్టడి చేయడం సాధ్యం కాదని పోలీసులు ఆందోళన చెందుతున్నారు. రూరల్ సీఐకి రెండు బాధ్యతలు ఇబ్బందికరంగా ఉన్నాయని, ఇతరులకు పట్టణ బాధ్యతలు అప్పగించాలన్న ఆలోచనలో ఉన్నతాధికారులు ఉన్నట్లు- తెలిసింది. అంతవరకూ తాడిపత్రికి రావద్దని పెద్దారెడ్డిని పోలీసులు కోరినట్లు తెలిసింది. దీనికి ఆయన ఒప్పుకోలేదని సమాచారం. తనకు సుప్రీం కోర్టు అనుమతి ఉందని, ప్రతిసారీ అడ్డుకోవడం సరికాదని అన్నట్లు సమాచారం. 'మీరు ఎప్పుడు. వెళ్లమంటే అప్పుడే వెళతా. కానీ మీరు ప్రతి సారీ అడ్డుకుంటు-న్నారు. ఫలానా రోజు అనుమతిస్తామని లిఖితపూర్వకంగా ఇవ్వండి. అప్పుడే మీ మాటలు నమ్ముతా..' అని పెద్దారెడ్డి అన్నట్లు తెలిసింది.

# రాజధానిలో ఉద్యోగుల నివాసాలు

**పరిశీలించిన మంత్రి నారాయణ**



**అమరావతి, సెప్టెంబర్3 (నినాదం):** రాజధాని అమరావతి పరిధిలోని తుళ్లూరు మండలం నేలపాడులో నిర్మాణంలో ఉన్న నాలుగవ తరగతి, గెజిటెడ్ అధికారుల గృహసముదాయాల నిర్మాణ పురోగతిని రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి పి నారాయణ బుధవారం పరిశీలించారు. ఇనుప నిచ్చెన మీదుగా బిల్డింగ్ పైకి చేరుకొని స్లాబ్ పనులను కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. నిర్మాణ సంస్థల ప్రతినిధులు, ఇంజినీర్లతో పనుల పురోగతి గురించి మాట్లాడారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ.. అమరావతి నిర్మాణంలో 13 వేల మంది కార్మికులు ప్రస్తుతం పని చేస్తున్నారని, మరికొంత మంది వచ్చే అవకాశం ఉందని అన్నారు. అధికారుల కోసం ఇళ్ల నిర్మాణం వేగంగా జరుగుతోందని, 720 ప్లాట్లు- సిద్ధమవుతున్నాయని చెప్పారు. కొన్ని ప్లాట్లకు స్లాబ్ పనులు పూర్తయ్యాయని,మరికొన్ని నిర్మాణాలు వివిధ దశల్లో ఉన్నాయన్నారు. నవంబర్ చివరకు నిర్మాణాలు పూర్తయ్యే అవకాశం ఉందన్నారు. అన్ని నిర్మాణాలు పూర్తయిన తర్వాతే అధికారులకు భవనాలు అందచేస్తామన్నారు. రాజధానిపై కొందరు అసత్యాలు ప్రచారం చేస్తున్నారని, అమరావతి గ్రాఫిక్స్ అంటే ప్రజలు క్షమించరని అన్నారు. అమరావతి చాలా సేఫ్ సిటీ-.. అనుమానం లేదన్నారు. అబద్దాలు చెప్పేవారు రాజధానికి వచ్చి నిర్మాణాల పురోగతిని చూడాలన్నారు. ఎవరేన్ని చెప్పినా చెప్పిన మాట ప్రకారం మూడేళ్ళలో రాజధానిని నిర్మిస్తామన్నారు.

# ఉద్యానపంటలతో పాటు పశుపోషణ

**ఉపాధిహామీ పథకం జోడింపుతో ఆదాయం**


**జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**



**విజయవాడ, సెప్టెంబర్3 (నినాదం):** ఉపాధి హామి పథకం అనుసంధానంతో ఉచితంగా పండ్ల, పూల మొక్కల సాగును చేపట్టవచ్చని, ఉద్యాన పంటలతో రైతులకు సుస్థిర ఆదాయాలు లభిస్తాయనడంలో ఎలాంటి సందేహం లేదని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. చందర్లపాడు మండలం, ముప్పాళ్ల గ్రామ రైతు నాగేశ్వరరావు ఉపాధి హామి పథకం కింద ఎకరా విస్తీర్ణంలో వేసిన తైవాన్ జామ తోటను కలెక్టర్ లక్ష్మీశ.. అధికారులతో కలిసి సందర్శించారు. మొత్తం 444 మొక్కలు వేయగా.. పథకం కింద మొదటి ఏడాది రూ. 1,26,110, రెండో ఏడాది రూ. 60,707, మూడో ఏడాది రూ. 64,407 మొత్తం రూ. 2.51 లక్షల సాయం అందుతుంది. గుంతలు తవ్వేందుకు మార్కింగ్ చేసింది మొదలు.. మొక్కల కొనుగోలుకు, రవాణాకు, నాటడానికి, సంరక్షణకు ఇలా వివిధ పనులకు ఆర్థిక సహాయం అందుతుంది. ఉపాధి పథకం ద్వారా ఈ పంట వేసినందుకు చాలా ఆనందంగా ఉందని.. రెండో ఏడాది నుంచి ఆదాయం రావడం మొదలవుతుందని, ఏడాదికి రూ. 2 లక్షల నుంచి రూ. 2.50 లక్షల వరకు ఆదాయం వస్తుందని రైతు చెప్పారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ రైతుల క్షేమం, సంక్షేమానికి ప్రభుత్వాలు అత్యంత ప్రాధాన్యమిస్తున్నాయని.. స్వర్ణాంధ్ర సాధనకు వ్యవసాయ, అనుబంధ రంగాల జీవీఏలో ప్రగతి కీలకమని, ఈ నేపథ్యంలో ఉద్యాన పంటలతో పాటు- పశు పోషణను ప్రోత్సహిస్తున్నట్లు- వివరించారు. జిల్లాలో ఈ ఏడాది నాలుగు వేల ఎకరాల్లో ఉద్యాన పంటల సాగును లక్ష్యంగా నిర్దేశిరచుకోగా దాదాపు లక్ష్యాన్ని చేరుకోవడం జరిగిందన్నారు. రైతులు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పథకాలను సద్వినియోగం చేసుకోవాలని.. పొలం పిలుస్తోంది కార్యక్రమాల ద్వారా సలహాలు సూచనలు అందించడంతో పాటు- అన్ని విధాలా చేయిపట్టి నడిపించడం జరుగుతోందన్నారు. అగ్రి టెక్‌పైనా అవగాహన పెంపొందించుకోవాలని కలెక్టర్ లక్ష్మిశ సూచించారు. కార్యక్రమంలో డ్వామా పీడీ ఎ.రాము, నందిగామ ఆర్డీవో కె.బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# తిరుమలలో భక్తులకు మోసం..

**• సీరియస్ వార్నింగ్ ఇచ్చిన టీటీడీ**



**తిరుమల, సెప్టెంబర్3 (నినాదం):** శ్రీవారి దర్శనానికి వచ్చే భక్తులను మోసగిస్తే కఠిన చర్యలు తప్పవని టీటీడీ అధికారులు హెచ్చరించారు. భక్తురాలు ఊర్వశి ఇచ్చిన ఫిర్యాదు చేసిన నేపథ్యంలో తిరుమల తిరుపతి దేవస్థానం స్పందించారు. ఇటీవల టీటీడీ సేవల పేరుతో నకిలీ వెబ్ సైట్లు ద్వారా మోసం చేస్తున్న ఘటనలు అధికమయ్యాయని, భక్తులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఎవరైనా అనుమాస్పద వ్యక్తులు, దళారులు ప్రలోభ పెడితే ముందుగా 0877 - 2263828కు ఫోన్ చేసి అనుమానాలను నివృత్తి చేసుకోవాలన్నారు. నకిలీ దర్శన టికెట్లు, వసతి పేరుతో దందా చేస్తే వెంటనే సదరు మోసపూరిత వ్యక్తులు, దళారుల వివరాలను తమ దృష్టికి తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు. కాగా భక్తురాలు ఊర్వశి.. గూగుల్ ద్వారా వసతి కోసం వెతికే క్రమంలో శ్రీనివాసం రెస్ట్ హౌసెస్ అనే వెబ్ సైట్‌లో ఇచ్చిన మొబైల్ నెంబర్ 8062180322ను సంప్రదించారు. ఆ తర్వాత అభిమన్యు అనే వ్యక్తి తాను శ్రీనివాసం కాంప్లెక్స్‌లో రిసెప్షన్‌కి చెందిన వాడినని పరిచయం చేసుకున్నారు. సదరు భక్తురాలికి వసతి కల్పిస్తామని డబ్బులు వసూలు చేశారు. డబ్బు చెల్లిస్తే వసతి టికెట్‌ను పీడీఎఫ్ పంపిస్తామని చెప్పారు. డబ్బు తీసుకున్న తర్వాత సదరు నిందితుడు తన ఫోన్ కాల్స్ , వాట్సాప్ మేసేజ్‌లకు స్పందించకుండా మోసం చేశారు. దీంతో నకిలీ వెబ్ సైట్ ద్వారా మోసపోయానని గ్రహించిన సదరు భక్తురాలు 1930 క్రైమ్ హెల్ప్ లైన్‌కు, పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

# మిథున్ రెడ్డిని దోషిగా ప్రచారం

**రాజమండ్రి, సెప్టెంబర్3 (నినాదం):** రాజమండ్రి సెంట్రల్ జైల్లో రిమాండ్ లో ఉన్న ఎంపీ మిథున రెడ్డిని దోషిగా ప్రచారం చేయడాన్ని మాజీ మంత్రి ధర్మాన ప్రసాదరావు తీవ్రంగా ఖండించారు. రిమాండ్‌లో ఉన్న వ్యక్తిని దోషిగా పరిగణించి, ఆరోపణలు చేయకూడదని హితవు పలికారు. రాజమండ్రి సెంట్రల్ జైల్లో రిమాండ్ లో ఉన్న ఎంపీ మిథున్ రెడ్డిని ములాఖాత్ లో కలిసి వచ్చిన ధర్మాన ప్రసాదరావు మీడియాతో మాట్లాడుతూ మిథున్ రెడ్డిని దోషిగా పోలీసులు అధికారులు, రాజకీయ నాయకులు నిర్ధారించకూడదని హితవు పలికారు. ప్రత్యర్థులు అందరినీ దోషులుగా చూపించాలని కూటమి ప్రభుత్వం ప్రయత్నిస్తుందని ధర్మాన ప్రసాదరావు ఆరోపించారు. మిథున్ రెడ్డికి బెయిల్ వస్తుందని ఆశిస్తున్నానని అన్నారు. మిథున్ రెడ్డికి రాజకీయంగా మంచి భవిష్యత్తు ఉందని ఆశాభావం వ్యక్తం చేశారు. నాయకులు అరెస్టులు రాజకీయాల్లో సహజమేనని అన్నారు. బెయిల్ రాకుండా చేయడం కోసమే ఛార్జ్ షీట్ వేయట్లేదని విమర్శించారు. ములాఖాత్ కు వెళ్ళిన ఆలూరు ఎమ్మెల్యే బి విరుపాక్షి మీడియాతో మాట్లాడుతూ. చంద్రబాబును జైలుకు పంపామనే కక్షతోటే మిథున్ రెడ్డిని జైలుకు పంపారని వ్యాఖ్యానించారు. ఇది కక్షపూరిత చర్య. అంటూ. మండిపడ్డారు. లిక్కర్ స్కామ్ తో తనకు ఏ విధమైన సంబంధం లేదని మిథున్ రెడ్డి చెప్పారని అన్నారు. జనసేన నాయకులు మహిళలపై దాడులకు పాల్పడుతున్న పట్టించు కోవడంలేదని అన్నారు. చంద్రబాబుకు ప్రజలే తగిన బుద్ధి చెబుతారని అన్నారు.



సంపాదకీయం

# అవినీతి కారణంగా బిఆర్ఎస్ అంతర్ధానం !

బిఆర్ఎస్‌లో అవినీతి ఉందని, పాలనను అడ్డంపెట్టుకుని అందరూ బాగా సంపాదించారని కవిత వ్యాఖ్యల వల్ల మరింత స్పష్టం అయ్యింది. హరీష్ రావు, సంతోష్ రావులు బాగా సంపాదించారని కవితే స్వయంగా ఆరోపిస్తున్నారు. వారే మీడియాను ఆడిస్తున్నారని కూడా చెప్పారు. కెసిఆర్ కుటుంబాన్ని విచ్ఛిన్నం చేయడమే వారి లక్ష్యం అని కూడా ఆమె చెప్పారు. మొత్తంగా ఇదంతా బిఆర్ఎస్‌లో అంతర్గత సమస్యలకు కారణంగా చూడాలి. అన్నింటికీ మించి కెసిఆర్ కేవలం ఫామ్‌హౌజ్‌కే పరిమితంకావడం, అధికారం పోగానే ప్రజల్లోకి రాకపోవడం వల్ల పార్టీ పతనానికి చేరిందని చెప్పాలి. అధికారం ఉండగా అవినీతిలో మునిగారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షలను కాల రాశారు. అధికారం, డబ్బుతో విర్రవీగారు. తాను అచేతనంగా మారడంతో సమస్యలు వస్తున్నాయని ఇప్పుడు కెసిఆర్ గుర్తించడం లేదు. తాను కట్టిన కాళేశ్వరం సకల సమస్యలకు సమాధానమని చెప్పిన నేత, దానిని ఎదుర్కొనేందుకు ముందుకు రాలేదు. అసెంబ్లీకి ముఖం చాటేశారు. ఇదంతా కేవలం ఏడాదిన్నరలో పార్టీ పూర్తిగా తుడిచిపెట్టుకుపోయే దశకు చేరుకోవడానికి కేవలం కెసిఆర్ స్వయంకృతం తప్ప మరోటి కాదు. నాయకుడు అన్న వాడు ఎప్పుడూ ఉత్సాహంగా ముందుకు సాగాలి. అవినీతిని ఎదుర్కోవాలి. అధికారం ఉంటే అనుభవించమే కాదు...అవమానాలు వచ్చినా ధైర్యంగా నిలబడాలి. అప్పుడే నేతగా ప్రజలు గుర్తిస్తారు. కవిత వ్యవహారంతోఇప్పుడు బిఆర్ఎస్ అవినీతి పతాక స్థాయిలో కనిపిస్తోంది. అనేక పథకాల ద్వారా పార్టీలో ఉన్నవారు ఎంతగా సంపాదించారో ప్రజలకు అర్థం అయ్యింది. ప్రాంతీయ పార్టీలు అన్నీ తట్టుకుని నిలబడగలగాలంటే నేత అన్నవాడు గట్టిగా ఉండాలి. కానీ కెసిఆర్ తనకు నచ్చిన విధంగా ఉంటూ వచ్చాడు. అధికారం ఉన్నప్పుడు నడిచింది. కానీ ఇప్పుడు నడవదు. అందుకే బిఆర్ఎస్ మనుగడ అన్నది ప్రశ్నార్థకంగా మారింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ సీఎంగా మూడు దశాబ్దాల క్రితం ప్రమాణ స్వీకారం చేసిన చంద్రబాబునాయుడు ఇంకా అదే ఉత్సాహంతో ముఖ్యమంత్రిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. తనను జైలులో వేసినా గట్టిగా నిలబడి కొట్లాడాడు. పార్టీలో కార్యకర్తలకు, నేతలకు ధైర్యం ఇచ్చాడు. తరిగి పార్టీని అధికారంలోకి తీసుకుని వచ్చే వరకు విశ్రమించలేదు. ఇది చంద్రబాబు పట్టుదలకు తార్కాణంగా చూడాలి. చంద్రబాబుతో పోలిస్తే వయసులో చిన్నవాడైనా కెసిఆర్ అంతగా ఏనాడూ నిలబడలేకపోయారు. ఇకపోతే ప్రాంతీయ పార్టీలు కేంద్రంలో ఏ పార్టీతో సంబంధాలు పెట్టుకున్నాయన్నది ప్రధానం కాదు. అవసరార్థం అది కామన్‌గా జరుగుతూనే ఉంటుంది. కాదనుకుంటే వదిలేస్తుంటారు. చంద్రబాబులాగా కరుణానిధి, మమతా బెనర్జీ, జయలలిత కూడా బీజేపీతో నూ కాంగ్రెస్ తోనూ సంబంధాలు ఏర్పర్చుకున్నవారే. అయినా వారు తమ అస్తిత్వాన్ని పణంగా పెట్టి రాజకీయం నెరపలేదు. వారు ప్రజల్లో ఉంటూనే రాజకీయం చేశారు. ఏది జరిగినా ఓటమిని అంత సులభంగా అంగీకరించే వారు కారు. పట్టుబట్టి మళ్లీ గెలవడానికి సర్వశక్తులు ఒడ్డేవారు. ఆ తెగువ కేసీఆర్‌లో కనిపించడం లేదు. ప్రజలకు అసవరమైతే వారే ఓటేస్తారని భావించే రకంగా కెసిఆర్ ఉంటున్నారు. అందుకే ఆయన పార్టీ అనేక ఒడిదుడుకులను ఎదుర్కొంటోంది. తెలంగాణ రాష్ట్ర సమితి ఏర్పడ్డ లక్ష్యాలకు, ఆశయాలకూ దూరం కావడంతో పాటు, కెసిఆర్ నేల విడిచి సాము చేయడం వల్ల పార్టీ ఈ దుస్థితిని ఎదుర్కొంటుందన్నది ముమ్మాటికి నిజం. కవితను బయటకు పంపడం ద్వారా ఓ రకంగా పార్టీకి మరిన్ని సంక్షోభాలు తెచ్చుకున్నట్లుగానే గుర్తించాలి. అలాగే పార్టీ అవినీతి పాలన చేసిందన్న వాదనకు కవిత వ్యాఖ్యలు బలం చేకూర్చాయి. హరీష్ రావు, సంతోష్‌లపై అవినీతి మరకలు వేసినా అవి నేరుగా కెసిఆర్‌కే తాకాయని గుర్తించాలి. ప్రాంతీయ నాయకులకున్న స్థిరత్వం, లక్ష్యశుద్ధి, ప్రజాస్వామ్య స్ఫూర్తి కేసీఆర్ దగ్గర లేకపోవడం కూడా ఇందుకు కారణంగా చూడాలి. అధికారం వస్తే అనుభవించండ లేకుంటే వదిలేయడం అన్న తార్కిక ధోరణిలో కెసిఆర్ ఉండడం కూడా పార్టీ పతనానికి కారణంగా చూడాలి. తెలంగాణ ప్రజల్లో, ముఖ్యంగా సామాజికంగా బలహీనవర్గాల్లో ఆకాంక్షలు పెరిగిపోయిన క్రమంలో జయశంకర్, కోదండరాం వంటి అనేక మంది నేతలు నిర్మించిన ఉద్యమం ఆయన రాజకీయంగా బలపడేం దుకు తోడ్పడిరది. కానీ దానిని ఆయన గుర్తించలేదు. జయశంకర్ సార్ ఎన్ని అవమానాలు ఎదురైనా ఓర్మితో భరించారు. ఇక కోదండరామ్‌తో పాటు అనేకమంది ఉద్యమకారులను కెసిఆర్ మెడపట్టి గెంటేశారు. అసోంలో అస్సాం గణపరిషత్ కూడా ఇలాగే పతనం అయ్యింది. ప్రాంతీయ పార్టీల్లో వారసులు ఉండడం, తండ్రి తరవాత వారు పెత్తనం చేయడం సహజం. మమతా బెనర్జీకి కూడా మేనల్లుడు వారసుడిలా వెన్నంటి ఉన్నారు. కాని ఆ పార్టీలేవీ వారసుల మూలంగా అంతర్గత సంక్షోభంలో చిక్కుకోలేదు. ములాయం, లాలూప్రసాద్, కరుణానిధి, శిబూ సోరెన్‌ల వారసులే ఆ తర్వాత ముఖ్యమంత్రులయ్యారు. పైగా వారి బంధువులు కూడా పార్టీల్లో, పదవుల్లో కీలక స్థానాలు పోషించారు. జయలలిత ఉన్నప్పుడు నెచ్చెలి శశికళ పెత్తనం చేశారు. కానీ పార్టీని దెబ్బతీయలేదు. కాంగ్రెస్‌లో కూడా రాహుల్, ప్రియాంక ఎంత సన్నిహితంగా, ఎవరి బాధ్యతలు వారు నెరవేరుస్తూ, అధికారం కోసం చెమటోడుస్తున్నారు. కానీ బీఆర్ఎస్ కుటుంబసభ్యుల వల్ల దెబ్బతింటున్నదని గట్టిగా చెప్పానికి కవిత సస్పెన్షన్ కారణంగా చూడాలి. కేసీఆర్ పార్టీని గాలికి వదిలేయడం, ప్రజల్లోకి రాకపోవడం, చుట్కోటరీల ప్రభావానికి లోను కావడం వల్ల కవితను దూరం చేసుకోవడంతో పాటు, ఇంటిగుట్టును రోడ్డున పడేసుకున్నారు. కెసిఆర్ అప్రమత్తంగా, జాగ్రత్తగా లేకపోవడం వల్ల, సరైన మార్గదర్శకత్వం అందించపోవడం వల్ల, ఎవరి పాత్ర ఏంటన్నది నిర్దేశించకపోవడం వల్ల ఇప్పుడు కోలుకోలేని దెబ్బతిన్నారనే చెప్పాలి. కెసిఆర్ విషయాన్ని గ్రహించరు...ఎవరైనా ఏమైనా చెబితే అర్థం చేసుకోరు. దేశ రాజకీయాల్లో చక్రం తిప్పగలనని ఆశించిన కెసిఆర్ అలా ప్రచారం చేసుకున్న తీరు కూడా ఆయనలోని నాయకత్వ లోపాన్ని ఎత్తి చూపింది. ఫాంహౌజ్‌లో ఉంటూ పూర్తిగా జాతీయ రాజకీయాలపై దృష్టి సారించడం సాధ్యం కాదని తెలుసుకోలేదు. ఇంటిని చక్కదిద్దుకోలేక ఇప్పుడు ప్రజల్లో అభాసు పాలయ్యారు. ఇంటిగుట్టును బయటపెట్టుకున్నారు. కాళేశ్వరం తదితర ప్రాజెక్టుల్లో అవినీతిపై విచారణ జరుగుతున్న వేళ దానిని ఎదుర్కోవడంలో పూర్తిగా విఫలం కావడం కూడా కెసిఆర్ నాయకత్వ లోపానికి నిదర్శనంగా చూడాలి. అలాగే తనచుట్టూ రాజకీయంగా ఆలోచనలు చేసి చెప్పే అనుభవజ్ఞులను దూరం చేసుకున్నారు. కేవలం అధికారం, డబ్బు సంపాదన మత్తులో తెలంగాణను ఆగం చేసిన పార్టీగా బిఆర్ఎస్ మిగిలిపోయింది. త్వరలో అంతర్థానం అయినా ఆశ్చర్యం లేదు.

# నా ఆరోగ్యం బాగానే ఉంది.. : ట్రంప్

**న్యూయార్క్, నినాదం:**

ట్రంప్ ఆరోగ్యంగా లేరంటూ అమెరికా అధ్యక్షుడు అనారోగ్యంగా ఉన్నారని సోషల్‌మీడియాలో ఇటీవల రకరకాల ప్రచారాలు జరిగాయి. కొద్దిరోజులుగా ట్రంప్ బహిరంగంగా కనిపించకుండా ఉండటంతో తీవ్ర సందేహాలు, అనుమానాలు వ్యక్తమయ్యాయయి. పైగా ఆయన కుడిచేతిపై గాయాలతో కనిపించడం ఈ అనుమానాలను మరింత పెంచింది. వీటన్నింటిపై తాజాగా ట్రంప్ స్పందించారు. తాజాగా ఓవల్ ఆఫీసులో మీడియా ముందుకొచ్చిన ఆయన.. వాటన్నింటినీ ఫేక్ న్యూస్ అని ఆయన కొట్టిపారేశారు. చాలా రోజుల తర్వాత మంగళవారం నాడు మీడియా ముందుకు వచ్చిన ట్రంప్‌ను కొంతమంది రిపోర్టర్లు ఆయన ఆరోగ్యంపై ప్రశ్నించారు. ' మీరు చనిపోయారని సోషల్‌మీడియాలో వార్తలు వచ్చాయి.' వాటి గురించి తెలుసా అని అడిగారు. దీనికి ట్రంప్ స్పందిస్తూ.. అవునా, నేను చనిపోయానని వార్తలు వస్తున్నాయా? నాకు తెలియదు అంటూ వ్యంగ్యంగా బదులిచ్చారు. అవన్నీ వట్టి పుకార్లే అని అని గుర్తించారుగా అని సమాధానం ఇచ్చారు. ఈ వీకెండ్‌లో చాలా ఆరోగ్యంగా ఉన్నానని, వర్జీనియా గోల్ఫ్ క్లబ్‌లో గోల్ఫ్ ఆడానని చెప్పారు. అంతేకాదు 'ట్రూత్' సోషల్‌లో శనివారం నుంచి సోమవారం వరకు 90కి పైగా పోస్టులు కూడా చేశానని వివరించారు. రెండు రోజుల పాటు– తాను ఎలాంటి మీటింగ్‌లు పెట్టలేదని.. అందుకే ఇలాంటి వదంతులు వచ్చాయని పేర్కొన్నారు. గత వారంలో చాలా ప్రెస్‌మీట్‌లు పెట్టాను.. అవన్నీ సక్సెస్ అయ్యాయి. ఆ తర్వాత రెండు రోజుల పాటు– మీటింగ్‌లు పెట్టకపోవడంతో.. ఏదో జరిగిందని అనుకున్నారని వివరించారు.

# వ్యవసాయ రంగం ఎదుర్కొంటున్న సవాళ్లు



**జవహర్ నగర్, సెప్టెంబర్ 3 (నినాదం):**

భారతదేశం అనాదిగా వ్యవసాయ దేశంగా గుర్తింపు పొంది ప్రస్తుతం కూడా భారత ఆర్థిక రంగంలో వ్యవసాయం ప్రధాన భూమిక పోషిస్తుంది. అయితే భారత దేశం వివిధ రకాలైన సమస్యలతో సతమతం అవుతూ ఉంది. పేదరికం గ్రామీణ ప్రాంతాలను అశ్రద్ధ చేయడం స్థిరమైన వ్యవసాయం అభివృద్ధి కార్యక్రమాలు లేకుండా పోవడం భారత వ్యవసాయ సమస్యలకు మూల కారణం. అందువల్ల సాగు విస్తీర్ణం ఉత్పాదకత ఉత్పత్తి ఆదాయం సమకూరడంతో వెనుకపాడు తనం చోటుచేసుకుంది. అయినా కూడా భారతదేశం ప్రపంచ దేశాలలో ఎక్కువ సాగు చేసే దేశాల్లో ఒకటి.భారత ప్రభుత్వం వ్యవసాయాన్ని లాభసాటి వనరుగా తయారు చేయాలని సంకల్పించింది. ఇందుకోసం ప్రత్యేకంగా బడ్జెట్లో అత్యధికంగా నిధులు కేటాయిస్తోంది. వ్యవసాయ అభివృద్ధి ప్రధాన ఎజెండాగా చేసుకొని లక్ష్యసాధనకు తీవ్రమైన కృషి చేస్తుంది. ఇందుకోసం విత్తనోత్పత్తికి తగిన విధంగా పరిశోధనలు కొనసాగుతున్నాయి. ఈ దిశగా ముందుకు వెళ్లాలంటే ఒక సమగ్రమైన నిర్దిష్టమైన ప్రణాళిక తప్పక ఉండాల్సిందే అందుకే ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన వ్యవసాయ అభివృద్ధి కోసం ఎన్నో చర్యలు చేపట్టింది. మూస ధోరణికి చెక్ పెడుతూ ఆధునిక హంగులతో మరింత ఆదాయం పెంచుకుంటూ రైతులకు లాభం చేకూరే విధంగా ప్రయత్నాలను ప్రారంభించింది. ఈ మధ్యకాలంలో భారత వ్యవసాయ రంగంలో విప్లవాత్మకమైన మార్పులు వసతులు కల్పించడం ద్వారా గణనీయమైన వృద్ధి జరిగినప్పటికీ ఇంకా కొన్ని సమస్యలు భారత వ్యవసాయ రంగాన్ని పట్టిపీడిస్తున్నాయి.

## వ్యవసాయ రంగ ప్రధాన సమస్యలు.

వర్షాధారం: భారత దేశంలో దాదాపు 75% సాగుభూమి వర్షాధారంపై ఆధారపడి ఉన్నది. కాబట్టి వర్షం వ్యవసాయంపై ఎక్కువ ప్రభావాన్ని చూపుతుంది. వర్షాలు పడక కరువులు సంభవించినప్పుడు వ్యవసాయ రంగం కుంటుపడుతుంది. దేశవ్యాప్తంగా వర్షపాత వ్యత్యాసాలు ఉండడం మరొక సమస్య నీటిపారుదల వ్యవస్థను వ్యవస్థీకరించడం ఏకైక మార్గంగా మారింది. స్వాతంత్రానికి ముందు 22 –60 మిల్లీ హెక్టార్ల సాగు సామర్థ్యం ఉండగా 2002 నుంచి 80.06 మిల్లీ హెక్టార్ల సామర్థ్యానికి పెరిగింది. దీనికి భారీ పెట్టుబడులు పెట్టవలసిన రావడం అంతరాష్ట్ర జల సమస్యలు పర్యావరణ సమస్యలు దక్షిణ భారత దేశంలో జీవ నదులు లేకుండా పోవడం ప్రస్తుత వ్యవసాయం సాగునీటి రంగం ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలు.

భూకమతాలు: భారతదేశ జనాభా విపరీతంగా పెరగడం వల్ల అధిక జనసాంద్రత వల్ల భారత దేశ భూకమతాలు రోజురోజుకు తన పరిమాణంలో తగ్గుతూ ఏర్పడుతున్నాయి. ప్రస్తుత దేశ సరాసరి భూకమతాలు సగటున పరిణామం 2.29 కంటే తక్కువ. చాలా ఎక్కువ మంది వ్యవసాయదారులు కమతాల పరిమాణం దేశ సగటు కంటే చాలా తక్కువ స్థాయిలో ఉన్నాయి. దేశంలోని కమతాలు పరిణామంతో పాటు కమతాల విస్తీర్ణం చాలా అసమానకగా ఉన్నాయి. ఒక వ్యవసాయదారుడు చిన్నచిన్న మోతాదులో భూమి ఉండడం వల్ల యాంత్రికరణ నీటిపారుదల సౌకర్యాల కల్పన ఎరువుల వాడకం శ్రమ శ్రామిక శక్తి వృధా కావడం జరుగుతుంది. ఫలితంగా ఉత్పత్తి ఉత్పాదక చాలా తక్కువ మోతాదులో నమోదవుతుంది.

### భూమి సారవంతం తగ్గడం:

దేశంలోని వివిధ ప్రాంతాలలో నేలకో త గురి కావడం వల్ల భూమి సారవంతం కోల్పోయింది. దీని ద్వారా భారత వ్యవసాయంలో ఉత్పాదకత సామర్థ్యం తక్కువగా ఉన్నది. నేల ఏటవాలు అడుగులను నరికి వేయడం పశువులు ఎక్కువగా గడ్డి మేయడం వల్ల కొతకు ప్రధాన కారణం చెప్పవచ్చు.

### రసానిక ఎరువులు వాడకం:

నేలపూత వల్ల భూమి సారవంతంలో తగ్గుదల ఏర్పడడం వల్ల వ్యవసాయదారుడు రసాయనక ఎరువులను ఎక్కువ మోతాదులో వాడవలసి వస్తుంది. అయితే చిన్న సన్న కారు రైతులు ఎక్కువ పెట్టుబడి తక్కువ ఖర్చుతో కూడిన రసాయనకు ఎరువులను వాడటంలో ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. కాబట్టి ప్రభుత్వం వ్యవసాయ శాఖ అధికారులు పశువులు ఎరువులను కంపోస్టును ఎరువులను పెంచవలసిన అవసరం ఎంతైనా ఉంది.

విత్తన సమస్య: అత్యున్నత నాణ్యత ఎక్కువ దిగుబడి నుంచి విత్తనాలు కావలసిన మోతాదులో వ్యవసాయదారులకు దొరకడం లేదు. ఒకవేళ దొరికిన ఎక్కువ ధరలకు విక్రయించడం జరుగుతుంది. కావున ఇది కూడా భారత వ్యవసాయంలో ఒక ప్రధాన సమస్యగా ఉంది.

రైతు రుణసదుపాయాలు:భారతదేశంలో చిన్న సహకార రైతుల సంఖ్య అధికంగా ఉంది. ఆధునిక వ్యవసాయంలో రసాయన ఎరువులు వాడకం యాంత్రికరణ ఆధునిక నీటిపారుదల సౌకర్యాల కల్పనకు తగిన ఆర్థిక సహాయం అందకపోవడం ఒక ప్రధాన సమస్యగా మారింది. చాలామంది రైతులు అప్పులు చేసి దిగుబడి రాక ఆత్మహత్యలకు పాల్పడ్డ సంఘటనలు చూస్తున్నాం. ఈ మధ్యకాలంలో ఎక్కువగా జరుగుతున్న సంఘటనలు విషాదకరం.

మార్కెటింగ్ సమస్య: దేశంలో వ్యవసాయదారుల ఉత్పత్తి చేసిన ఉత్పత్తులకు తగిన మార్కెట్ సదుపాయాలు అందుబాటులో లేవు. దీనివల్ల రైతుల కంటే దళారులు ఎక్కువ లబ్ధి పొందుతూ వ్యవసాయదారుల కనీసం ధరలు పొందడం జరుగుతుంది. కావున దళారీ వ్యవస్థను అరికట్టి వ్యవసాయదారులు స్వయంగా తమ ఉత్పత్తిని అమ్ముకొని సౌకర్యాలను ప్రభుత్వం కలగజేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

పంటల రోగ సమస్య: ఈ సమస్య ఎక్కువగా అధిక దిగుబడి వంగడాల వల్ల సంభవిస్తుంది. ఎక్కువ మంది వ్యవసాయదారులు సస్యరక్షణ చర్యలు కావలసిన రసాయనిక మందులను వాడలేక ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. ఉమ్మడి రాష్ట్రంలో పత్తి రైతులు ఈ పంట రోగాల వల్ల వందల సంఖ్యలో ఆత్మహత్యలు చేసుకోవడం బాధాకరం. ఈ సమస్యలతో పాటు భారత వ్యవసాయంలో సాంకేతిక పరిజ్ఞానం వాడకం ఆధునిక వ్యవసాయ పద్ధతులను వినియోగించడం కూలీల సమస్య ఏర్పడడం రైతుల నిరక్షరాస్యత కూడా సమస్యలుగా చెప్పవచ్చు. అయితే ప్రభుత్వ విధానాల వల్ల హరిత విప్లవ ప్రభావం వల్ల అధిక దిగుబడి వంగడాలను అభివృద్ధి చేయడం వల్ల నీటిపారుదల సామర్థ్యాన్ని పెంపొందించడం వల్ల స్వాతంత్రం తర్వాత భారత వ్యవసాయ రంగంలో విప్లవాత్మకమైన మార్పులు చోటు చేసుకున్నాయి.

### వ్యవసాయ అభివృద్ధికి ప్రభుత్వాలు చేపట్టవలసిన చర్యలు.

1.వ్యవసాయాన్ని వాణిజ్యపరంగా గిట్టుబాటు అయ్యే విధంగా చేయడం. 2. విత్తనాలు ఎరువులు మొదలైన అవసరాలు రుణాలు విజ్ఞానం సమాచార సాంకేతికత సదుపాయాలను రైతులకు సులభంగా అందుబాటులోకి తేవడం ప్రభుత్వాల బాధ్యత. 3. సమర్థమైన భూసార జల నిర్వహణకు వీలుగా పూజల అభివృద్ధికి మార్గాలను ప్రభుత్వాలు సమకూర్చాలి. 4. సాంకేతిక విజ్ఞాన వినియోగం కోసం సుశిక్షితులైన సిబ్బందిని రైతుల వద్దకే పంపడం అనగా వ్యవసాయ అధికారులను,(ఏవోలు) వ్యవసాయ విస్తరణ అధికారులను(ఏ ఈ ఓ లు) రైతుల వద్దకు పంపి వారికి శిక్షణ ఇప్పించడం తదితరాలు రాష్ట్ర ప్రభుత్వాలు చేయాలి. 5. పంట దిగుబడిలో కొన్ని ప్రాంతాలు ఎందుకు వెనుక పడ్డాయో కనిపెట్టి తగిన సాంకేతికత పరిజ్ఞానం ద్వారా భర్తీ చేయాలి. 6. రైతులకు శిక్షణ సహాయం లో సమగ్ర పోషణ నిర్వహణ చేపట్టినట్టయితే సమతూకంగా ఎరువులను వినియోగించుకునేలా రైతులను ప్రోత్సహించడం. 7. సరసమైన ధరలో వ్యవసాయ సామాగ్రిని పరికరాలను అందుబాటులోకి తేవడం ద్వారా వ్యవసాయ యాంత్రీకరణను అభివృద్ధి చేయడం. 8. బిందు సేద్యం తుంపర సేద్యం మొదలైన వాటి ద్వారా సమర్థవంతంగా నీటిని వినియోగించి విధానాలను మెరుగుపరచాలి. 9.పాలేకర్ వ్యవసాయ పద్ధతి. ప్రస్తుత కాలంలో పాలేకర్ వ్యవసాయ పద్ధతి బహుళ ప్రజాదరణ పొందుతూ ఉంది పాలేకర్ వ్యవసాయ పద్ధతిలో సేంద్రీయ వ్యవసాయానికి పెద్దపీట వేయడం ద్వారా అధిక దిగుబడులను సాధించవచ్చు. 10. వ్యవసాయంలో ఆటుపోటులను అధిగమించేలా వ్యవసాయ అభివృద్ధి కోసం కొత్త కొత్త ప్రయత్నాలు మొదలు పెడితే భారతదేశం సంపన్నమైన వ్యవసాయక అభివృద్ధి చెందిన దేశం అనటంలో ఎలాంటి సందేహం లేదు.

రచయిత: పందిరి శ్రీనివాసులు.
ఎంఏ జాగ్రఫీ., బీఈడీ, ఎంసీజె , పిజిడిసిజే.
(ఉస్మానియా యూనివర్సిటీ)



# రెండు దశాబ్దాలు పార్టీ కోసం కష్టపడ్డా



## ఇదా నాకు దక్కిన గౌరవం మీడియా ముందు కవిత ఆవేదన

**హైదరాబాద్,సెప్టెంబర్3(నినాదం):**

రెండు దశాబ్దాల పాటు పార్టీ కోసం కష్టపడి పని చేస్తే.. చివరకు తనకు సస్పెన్షన్ దక్కిందంటూ కల్వకుంట్ల కవిత ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం హైదరాబాద్‌లోని తెలంగాణ జాగృతి కార్యాలయంలో కవిత విలేకర్లతో మాట్లాడుతూ.. వివరణ కూడా కోరకుండా తనపై సస్పెన్షన్ వేటు– వేశారన్నారు. బీఆర్ఎస్ పార్టీలో ఉన్న సమయంలో తాను పార్టీ కోసం, తెలంగాణ కోసం మాత్రమే కష్టపడ్డానని ఈ సందర్భంగా ఆమె గుర్తు చేసుకున్నారు. బిడ్డను చంకన వేసుకుని వచ్చి తెలంగాణ కోసం కష్టపడ్డానని అన్నారు. అమ్మకు కూడా దూరంగా ఉండాల్సి రావడం బాధగా ఉందన్నారు. అయితే తాను ఏ పార్టీలో చేరనన్నారు. తనకు ఏ పార్టీతో పనిలేదని కుండ బద్దలు కొట్టారు. జాగృతి కార్యకర్తలు, అభిమానులతో మాట్లాడిన తర్వాతే భవిష్యత్తు కార్యాచరణను ప్రకటిస్తానన్నారు. పార్టీని హస్తగతం చేసుకోవాలనే కుట్ర జరుగుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ ఉంటే ఎంత.. లేకుంటే ఎంత అని తాను అనలేదన్నారు. కేసీఆర్‌కు నష్టం చేసే పార్టీ ఉంటే ఎంత.. లేకుంటే ఎంత అని పేర్కొన్నారు. సోషల్ మీడియాలో తనపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తన శరీరం బీఆర్ఎస్ అయితే.. తన ఆత్మ జాగృతి అని అభివర్ణించారు. తెలంగాణ ఆత్మగౌరవానికి ప్రతీకగా తాను పని చేశానన్నారు. బీఆర్ఎస్‌లో తన భాగస్వామ్యం ఏం లేదా? అంటూ ఆవేదన వ్యక్తం చేశారు. హరీష్‌రావు, సంతోష్‌రావు భాగస్వామ్యం మాత్రమే ఉందా? అని అడిగారు. తన విషయంలో రెండు గ్యాంగులు జరగనిది జరిగినట్టుగా ప్రచారం చేశాయని మండిపడ్డారు. కేసీఆర్ దగ్గరకు వెళ్తే గన్‌మెన్లు తనను అడ్డుకున్నట్టు రాయించారన్నారు. లేఖ లీక్ చేసిన వ్యక్తులపై ఎందుకు చర్యలు తీసుకోలేదంటూ బీఆర్ఎస్ అగ్ర నేతలను ఆమె ప్రశ్నించారు. పార్టీ తనపై సస్పెన్షన్ వేటు– వేయడంతో.. తన పుట్టింటికి వెళ్లే పరిస్థితి లేదు. ఈ నేపథ్యంలో తనకు అమ్మ అంటే చాలా ఇష్టమన్నారు. ఆమెను కలవ లేక పోతున్నట్లు కవిత ఆవేదన వ్యక్తం చేశారు.

## పార్టీకి, ఎమ్మెల్సీ పదవికి కవిత రాజీనామా

తను పార్టీ నుంచి సస్పెండ్ చేసిన కారణంగా బీఆర్ఎస్ పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి, ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేస్తున్నట్లు కల్వకుంట్ల కవిత ప్రకటించారు. పార్టీ అధినేత కేసీఆర్ తనపై సస్పెన్షన్ వేటు– వేయడంతో.. తన నిజాయితీని నిరూపించుకునేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు– ఆమె వివరించారు. బుధవారం హైదరాబాద్‌లోని తెలంగాణ జాగృతి కార్యాలయంలో ఏర్పాటు– చేసిన విలేకర్ల సమావేశంలో కవిత మాట్లాడారు. తన ఆత్మాభిమానం కాపాడుకునేందుకు తాను ఈ పదవికి, పార్టీకి రాజీనామా చేసినట్లు తెలిపారు. తాను చేసిన వ్యాఖ్యల వల్ల ఏదో జరిగిపోయినట్లు– దుష్టచతుష్టయం ఏదో ప్రచారం చేస్తుందంటూ కవిత మండిపడ్డారు. తన విషయంలో రెండు గ్యాంగులు జరగనిది జరిగినట్లుగా ప్రచారం చేశారని మండిపడ్డారు. కేసీఆర్ వద్దకు వెళ్లితే.. తనను గన్‌మెన్లు అడ్డుకున్నట్లు రాయించారన్నారు. ఆరడుగుల బుల్లెట్ ఈ రోజు తనను గాయపరిచిందన్నారు. సంతోష్ రావు.. చేసిన పనులతో కేటీఆర్‌కు చెడ్డ పేరు వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. హరీష్, సంతోష్ మూతాలు.. బీజేపీ, కాంగ్రెస్ పార్టీలతో కుమ్మక్కయ్యాయన్నారు. హరీష్ రావును పక్కన పెట్టుకుని.. నిజాలు మాట్లాడిన తనను బయటకు పంపాంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు.

## సంతోష్‌కు ధనదాహం ఎక్కువే

**పోచంపల్లి శ్రీనివాసరెడ్డితో వెంచర్లు**

తెలంగాణ రాష్ట్ర సమితి రాష్ట్ర కార్యదర్శి, మాజీ ఎంపీ, కేసీఆర్ మరో బంధువు అయిన జోగినపల్లి సంతోష్ కుమార్ మీద కూడా కల్వకుంట్ల కవిత తీవ్ర ఆరోపణలు గుప్పించారు. సంతోష్ రావు దన దాహానికి అడ్డుఅదుపు లేదు. సిరిసిల్ల ఇసుక లారీ కేసులో దళితులను టార్చర్ చేసింది సంతోష్.. చెడ్డ పేరు మాత్రం కేటీఆర్‌కు ఇచ్చారు. ముందులో మంచింగ్ చేయడానికి ఒకడు ఉండాలి వీడు వాడే అంటూ విమర్శలు గుప్పించారు. సంతోష్‌కు ఎమ్మెల్యే పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి అనుచరుడు. ఇప్పుడు షాట్. ఇది నాకు చెప్పింది పల్లా రాజేశ్వర్ రెడ్డి. 750 కోట్ల విల్లా ప్రాజెక్టు నిర్మాణంలో వీరిద్దరి దోస్తానా ఉంది. నవీన్ రావు ఎమ్మెల్సీకి పదవి ఎలా వచ్చింది.. సంతోష్ వల్లనే అని నవీన్ స్వయంగా చెప్పుకున్నాడు. హరీష్ రావు , సంతోష్ రావులు తలో వర్గం మేంటేయిన్ చేస్తూ కాంగ్రెస్ , బీజేపీలతో కుమ్మక్కు అయి బిఆర్ఎస్ ఓడిపోయేలా చేశారు. చివరకు కెసిఆర్ కామారెడ్డిలో ఓడిపోయేలా చేశారు. హరీష్ రావు మీడియాను మేనేజ్ చేస్తే, రాం అన్న యూట్యూబ్ ను మేనేజ్ చేస్తారు. రాం అన్నకు చెప్తున్న.. నువ్వు కూడా హరీష్ రావు లాగా నేర్చుకో. కూతురిగా చెప్తున్న వీళ్ళను పార్టీలో ఉంచుకుంటే వీళ్లు మిమ్మల్ని కూడా మింగేస్తారు. వీరు ఇద్దరు మేక వన్నె పులులు అంటూ కెసిఆర్‌ను కవిత హెచ్చరించారు.

## హరీష్ రావు బబుల్ షూటర్

బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను ఆ పార్టీ నుంచి సస్పెండ్ చేసిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో బుధవారం ఉదయం ఆమె మీడియా ప్రతినిధుల సమావేశం నిర్వహించారు. ప్రెస్ మీట్‌లో సంచలన కామెంట్లు– చేశారు. హరీష్ రావు, సంతోష్ రావులపై తీవ్ర స్థాయిలో ఆరోపణలు చేశారు. పార్టీని హస్తగతం చేసుకోవాలనే కుట్ర జరుగుతోందని అన్నారు. హరీష్‌రావు ట్రబుల్ షూటర్ కాదని, బబుల్ షూటర్ అని వ్యంగ్యాస్త్రాలు సంధించారు. తన ప్రాణం పోయినా కేసీఆర్‌కు అన్యాయం జరగనివ్వనని స్పష్టం చేశారు. కవిత వేరే పార్టీలో చేరుతుందంటూ జరుగుతుందన్న ప్రచారంపై కూడా ఆమె క్లారిటీ– ఇచ్చారు. తాను ఏ పార్టీలో చేరనని, తనకు ఏ పార్టీతో పనిలేదని స్పష్టం చేశారు. జాగృతి కార్యకర్తలు, అభిమానులతో మాట్లాడాకే భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తానని అన్నారు. తన 20 ఏళ్ల జీవితాన్ని బీఆర్ఎస్, తెలంగాణ కోసం పనిచేయడానికి వెచ్చించానని, సస్పెన్షన్‌పై మరోసారి ఆలోచించాలని కవిత కోరారు. అయినా తనకు ప్రజలు న్నారని, వాళ్ల దగ్గరికే వెళ్తానని చెప్పారు.సోషల్ మీడియాలో తనపై తప్పుడు ప్రచారం చేస్తున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. కేటీ–ఆర్‌ను ఓడిరచేందుకు ప్రత్యర్థులకు హరీష్‌రావు డబ్బు పంపారన్నారు. పోచంపల్లికి మోకిలాలో వందల కోట్ల ప్రాజెక్ట్ వచ్చిందని, హరీష్‌రావు ,సంతోష్ బీఆర్ఎస్‌ను జలగల్లాగా పట్టిపీడిస్తున్నారని విమర్శించారు. కాంగ్రెస్, బీజేపీతో ఇద్దరూ అంటకాగుతున్నారన్నారు. సంతోష్‌రావు బాధితులు చాలా మంది తనకు ఫోన్ చేస్తున్నారని చెప్పారు. బీఆర్ఎస్ పార్టీ తనపై సస్పెన్షన్ వేటు– వేయడంపై కల్వకుంట్ల కవిత బుధవారం మీడియా ఎదుట స్పందించారు. కలికాలం, కర్మ సిద్ధాంతమంటూ ఆమె ఈ సందర్భంగా వేదాంతంతో కూడిన వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్ పార్టీలో తాను దాదాపు 20 ఏళ్ల పాటు– సేవా చేశానని ఈ సందర్భంగా కవిత గుర్తు చేసుకున్నారు. అయితే తనపై పుకార్లు చేసిన వారు.. చేయించిన వారు అంతకుఅంత అనుభవిస్తారంటూ శాపనార్థాలు పెట్టారు. తాను కర్మ సిద్దాంతాన్ని నమ్ముతానని స్పష్టం చేశారు. ఏదీ ఏమైనా తన ప్రాణం పోయినా కేసీఆర్‌కు మాత్రం అన్యాయం జరగనివ్వనని ఆమె కుండ బద్దలు కొట్టారు. తనపై ఇన్ని కుట్రలు, ఇన్ని అవమానాలు అవసరమా? అంటూ బీఆర్ఎస్ అగ్ర నేతలను కల్వకుంట్ల కవిత ఈ సందర్భంగా అడిగారు. ఎన్నో జన్మల పుణ్యం ఉంటేనే కేసీఆర్‌కు తాను కుమార్తెగా జన్మించానని చెప్పారు. అలాంటి కేసీఆర్‌ను, ఆయన పార్టీని తాను ఎందుకు ఇబ్బంది పెట్టాలనుకుంటానని ఆమె పేర్కొన్నారు. అయితే కేసీఆర్‌పై ఒత్తిడి పెంచి తద్వారా తనను సస్పెండ్ చేయించారంటూ కల్వకుంట్ల కవిత ఆవేదన వ్యక్తం చేశారు. ప్రెస్ మీట్‌లో హరీశ్ రావు, సంతోష్ రావుపై కల్వకుంట్ల కవిత సంచలన ఆరోపణలు చేశారు. వీరిద్దరూ బీఆర్ఎస్ పార్టీని అస్తగతం చేసుకోవాలని కుట్రలు చేస్తున్నారని కవిత అన్నారు. మొత్తం వాళ్లే చేశారు నాన్నా.. అంటూ కవిత వారిరువురి మీదా తీవ్ర ఆరోపణలు గుప్పించారు. హరీష్‌రావు టార్గెట్‌గా ఎమ్మెల్సీ కవిత తీవ్ర విమర్శలు గుప్పించారు.

## ఆలోచనే ఆయనకు కొత్తబట్టలు...

చెమిక్కిల్లాగ మెరిసే కొత్తబట్టలు కాదు..
చెమట వాసన పీల్చిన పాత
చొక్కానే మా నాన్న బట్టలు...
నాన్న బట్టలు కొత్తవి కావు, కానీవాటి వాసనలో
మా కలల కోసం కారిన చెమట గాథ ఉంది...
మచ్చలతో నిండిన నాన్న చొక్కా...
అది నాకు మరక కాదు...
నా విద్య, నా భవిష్యత్తుకు
నిలువెత్తు చిహ్నం...
పాత బట్టలు వేసుకున్నా ...
మా నాన్న నాకు రాజులా కనిపిస్తాడు..
ఎందుకంటే అవే నా జీవితానికి
ఇచ్చిన త్యాగపు పతకాలు...
మా నాన్న జేబులో ఎక్కువ
డబ్బు ఉండకపోవచ్చు...
కానీ మేము చదవాలన్న ఆశలు
మాత్రం నిండే ఉంటాయి...
తాడుపై ఆరేసిన నాన్న
బట్టలు, చెమటతో నిండినా...
వాటిలో ఊగిపడేది ఆయన శ్రమ, గౌరవమే...
నాన్న బట్టల వాసన, పని మీద పడ్డ మట్టి వాసన,
ఆయన ఆటోలో కూర్చున్న చెమట వాసన...
అవన్నీ ఆయనకు బాధ్యత వాసనే...
చినిగిన చొక్కా కుట్టుకొని వేసుకున్న నాన్న...
కొత్త చొక్కా కొనడంలో ఆగిపోయాడు...
ఆయన కొనుక్కోలేక కాదు...
తెల్లవారితే ఆ డబ్బుతో నాకు పుస్తకం
కొనాలనే ఆలోచన ఆయన ఆశను అడ్డుకుంది...
నాన్న బట్టల రంగు మసకబారినా...
ఆయన త్యాగపు వెలుగు మాత్రం
ఎప్పటికీ మసకబారదు...
నాన్న జేబులో డబ్బులు లేకపోయినా...
నిండుగానే కనిపిస్తుంది...
ఎందుకంటే ఆ జేబు వెనకాల ఉన్న గుండెలో
పిల్లల భవిష్యత్తుకు పునాది వేసే రాళ్ళు
ఆలోచన రూపంలో ఉన్నాయి కదా...!
ఆ బట్టలు ఎప్పుడూ మాట్లాడవు...
కానీవాటి నిశ్శబ్దం మా నాన్న పోరాట గీతము
మా ఇంటి చరిత్ర...
ప్రపంచం వాటిని పాత
బట్టలనే పిలుస్తుందేమో... కానీ,
అవే నాకు బంగారు ఆభరణాలు....



రచన సాకు...
హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం

## పత్రికల పంపిణీలో పేపర్ బాయ్స్

# నిరుపమాన సేవలు

ఆధునిక సమాజంలో ప్రింట్ మీడియా కన్నా సోషల్ మీడియా వేగవంతంగా ముందుకు సాగుతోంది. స్మార్ట్ ఫోన్ లు అందుబాటు లోకి వచ్చాక డిజిటల్ యుగంలో సామాజిక, డిజిటల్ మాధ్యమాల ప్రభావం నానాటికీ పెరిగిపోతోంది. అప్డేట్స్ తో వాట్సాప్, ఫేస్ బుక్, ట్విట్టర్ మాధ్యమాల ద్వారా విషయం వెనువెంటనే బహిరంగం అవుతుండగా, ప్రింట్ మీడియా వాటి వేగానికి, టెక్నిక్స్ కు పోటీ పడలేక పోతోంది. లైవ్ వీడియోలతో వస్తున్న అంశాలు, బ్రేకింగ్ న్యూస్ కోసం అధిక సంఖ్యాకులు ప్రభావితులు అవుతున్నారన్నది వాస్తవం. నేటి వార్త తెల్లవారి మార్కెట్ లోకి ప్రచురితం అయి వచ్చే సాంప్రదాయ పత్రికల కోసం చాలామంది ఎదిరి చూసే పరిస్థితులు కనిపించడం బాధాకరం. ఒకనాడు నిత్యం ప్రపంచంలో ఏ మూల ఏమి జరిగినా ప్రజలకు వార్తా పత్రికలు మాత్రమే చెరవేసేవి. ప్రభుత్వాలకు ప్రజలకు మధ్యవర్తిత్వం వహిస్తూ వారధులుగా పత్రికలు పని చేసేవి. ప్రజా బాహుళ్యానికి నిత్యం చైతన్య పరుస్తూ, ప్రగతికి బాటలు వేసేవి. ఇప్పటికీ కొన్ని ఆ పనులు చేస్తూనే ఉన్నాయి. గతంలో దిన, వార, పక్ష, మాస, ద్వైమాసిక, పత్రికలు...సాహిత్య, విద్య, ఉపాధి, పరిశోధన, సినిమా, హాస్య, విజ్ఞాన, ఆధ్యాత్మిక పత్రికలు... చందమామ, బాలమిత్ర, బొమ్మరిల్లు లాంటి పిల్లల పత్రికలు వివిధ రకాలుగా అలరించేవి. దిన పత్రికలు ప్రాచుర్యాన్ని పొందాక, సమాచార వ్యవస్థ అంతంత మాత్రమే ఉన్న నాటి రోజుల్లో నేటి పేపర్ రేపు, ఉదయం రావాల్సిన పత్రికలు మధ్యాహ్నం పాఠకుల చేతికి చేరేవి. అయితే వేగవంతంగా పాఠకుని గుమ్మానికి పత్రికలను చేర్చేందుకు విప్లవాత్మక మార్పులు తెచ్చి, ప్రచురణ కేంద్రాలను పెంచుకుని, సర్క్యులేషన్లను త్వరితం చేసుకున్నాయి. అలాంటి స్థితిలో పత్రికలు పాఠకునికి చేర్చడంలో కీలక పాత్ర పోషించింది నిస్సందేహంగా పేపర్ బాయ్. తొలి పేపర్ బాయ్‌గా గుర్తింపు పొందిన బార్నీ ఫ్లాహెర్టీ జయంతిని పురస్కరించుకొని ప్రతి ఏటా సెప్టెంబరు 4న అంతర్జాతీయ పేపర్‌బాయ్ దినోత్సవం జరుపుతున్నారు. నియమిత స్థలాల్లో పాత్రికేయులు ఆహరహం శ్రమించి, సేకరించి పంపిన వార్తలను ఉప సంపాదకులు సరిచేసి, సంపాదకుని ఆమోద ముద్ర పడిన తర్వాత ముద్రణకు రంగం సిద్ధం చేశాక, ముద్రిత దిన పత్రికలను పాఠకులకు చేరవేయడం లో పేపర్‌బాయ్‌ల కష్టాలు, ఇబ్బందులు అందరికీ తెలిసిందే. నిర్ణీత ప్రదేశాలలో పంపిణీ వాహనాల కోసం అర్ధ రాత్రి దాటి నప్పటి నుంచి ఎదిరి చూస్తూ, అందుకున్న కట్టలు విప్పి, సెట్లుగా అమర్చుకుని, ఇళ్ళల్లో చందాదారులు, కొనుగోలు దారులు నిద్రలేచి, లేవక ముందే నడిచి లేదా సైకిల్‌పై వెళ్లి గడప గడపకు ఆగి, ముంగిళ్ళలో వేసి, తలుపుల బిడియాలకు చెక్కి పై అంతస్థులో ఉంటే ఎగురవేత ద్వారా వేసిన, వేస్తున్న విషయాలు నిత్య జ్ఞాపకాలే. స్వాతంత్రోద్యమ సమయంలో లోక మాన్యుడు బాలగంగాధర్ తిలక్ పీపుల్స్‌వార్ పత్రికకు కొన్నాళ్లపాటు పేపర్ బాయ్‌గా పనిచేశారు. అలాగే ప్రఖ్యాత శాస్త్రవేత్త, దివంగత భారత రాష్ట్రపతిగా పనిచేసిన డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం విద్యార్థి దశలో పేపర్ బాయ్‌గా పని చేయడం, జ్ఞానపీఠ్ అవార్డు గ్రహీత రాపూరి భరద్వాజ, తెలంగాణ తొలి బి సి కమిషన్ ఛైర్మెన్, ప్రముఖ తత్వవేత్త, శతాధిక గ్రంథ రచయిత బి ఎస్ రాములుగా చిర పరిచుతులైన బేతి శ్రీరాములు పేపర్ ఏజెంటుగా, బాయ్గా ఇలా గొప్పవారు పేపర్ బాయ్ లుగా పనిచేసిన వారే అన్న విషయం తెలుసు కోవాలి. అమెరికా లాంటి దేశాలలో వృత్తిపరంగా పెద్ద ఉద్యోగాలు చేస్తున్నా, నామోషీగా భావించక వివిధ కారణాలతో కొందరు దిన పత్రిక లు పంచడం చేస్తుండడం విశేషం. పేపర్ బాయ్ పేరుతో జయ శంకర్ దర్శకత్వం వహించిన, భీమ్స్ సిసిరొలియో సంగీతం అందించిన...సంతోష్ శోభన్, రియా సుమన్ తాన్యా హోప్, పోసాని కృష్ణ మురళి, అన్నపూర్ణ, బిత్తిరి సత్తి, విద్యుల్లేఖ రామన్, కల్పలత, సన్నీ, అభిషేక్ మహర్షి, మహేష్ విట్ట తదితర తారాగణం నటించిన ఒక తెలుగు చలన చిత్రం 2018, ఆగష్టు 31న విడుదల కావడం గమనార్హం. వాస్తవానికి ప్రింట్ మీడియా ఇంకా ఎన్నో రకాల ప్రయోజనాలను కల్పిస్తునే ఉంది. అమెరికా, కెనడా వంటి అనేక దేశాలు తమ ప్రకటనల వాహకాలుగా ప్రింట్ మీడియాపై ఎక్కువగా ఆధారపడు తున్నాయనే విషయం మరిచి పోలేనిది. ప్రభుత్వాలు కూడా చిన్న పెద్ద పత్రికలకు చేయూతను అందిస్తున్నాయి. పాత్రికేయులకు ఇళ్ళ స్థలాలు, ఆరోగ్య వైద్య సదుపాయాలు, ప్రయాణ టిక్కెట్ టికెట్ల రాయితీ గల బస్ పాస్ లు, వివిధ రకాల యాడ్స్ తదితరాలతో ప్రోత్సాహాలను అందించడం జరుగుతున్నది. అలాగే చదువుకోసం, ఆర్థిక స్వావలంబన కోసం, జీవనోపాధి కోసం చాలామంది చాలా పత్రికలకు పేపర్ బాయ్స్ గా పనిచేస్తున్న వారిని ప్రభుత్వాలు, యాజమాన్యాలు గుర్తించాల్సిన అవసరం ఉంది. చేస్తున్న పని చిన్నదా పెద్దదా అన్నది కాకుండా, వారి సేవలను గుర్తించాల్సిన అవసరం అనివార్యంగా ఉంది.

**రామ కిష్టయ్య సంగన భట్ల...**
**9440595494**



## రోజూ క్యారెట్, బీట్ రూట్ జ్యూస్‌ను తాగండి

**ఆరోగ్యంగా ఉండడం కోసం చాలా మంది రోజూ అనేక రకాల జ్యూస్‌లను తాగుతుంటారు. కొందరు పండ్ల రసాలను సేవిస్తే, కొందరు కూరగాయల జ్యూస్‌లను తాగుతుంటారు. అయితే మనకు అందుబాటులో ఉండే కూరగాయలతో అయితేనే జ్యూస్ తయారు చేసి తాగడం సులభతరం అవుతుంది. అలాంటి వాటిల్లో క్యారెట్లు, బీట్ రూట్ కూడా ఉన్నాయి. వీటిని మనం తరచూ వంటల్లో ఉపయోగిస్తుంటాం. క్యారెట్లను పులావ్ రైస్, వివిధ రకాల వంటకాల్లో వేస్తుంటారు. బీట్ రూట్‌ను సలాడ్‌గా ఉపయోగిస్తుంటారు. అయితే ఈ రెండింటినీ కలిపి జ్యూస్ తయారు చేస్తే అది శక్తివంత మైన టానిక్ అవుతుందని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. క్యారెట్, బీట్‌రూట్‌లను కలిపి జ్యూస్‌ను తయారు చేసి రోజూ ఉదయం ఒక కప్పు మోతాదులో తాగాలి. దీంతో అనేక పోషకాలు లభిస్తాయి. ఆరోగ్యంగా ఉండవచ్చు. పలు వ్యాధులను నయం చేసుకోవచ్చు. దీంతో ఎలాంటి ప్రయోజనాలు కలుగుతాయో ఇప్పుడు తెలుసుకుందాం.**

**గుండె ఆరోగ్యానికి..** క్యారెట్, బీట్ రూట్ లతో తయారు చేసిన జ్యూస్‌ను తాగడం వల్ల నైట్రేట్లు అధికంగా లభిస్తాయి. ఇవి శరీరంలో నైట్రిక్ ఆక్సైడ్‌గా మారుతాయి. నైట్రిక్ ఆక్సైడ్ వల్ల రక్త నాళాలు వెడల్పుగా మారి రక్త సరఫరా మెరుగు పడుతుంది. దీంతో బీపీ నియంత్రణలో ఉంటుంది. హైబీపీ ఉన్నవారికి ఈ జ్యూస్ ఎంతగానో మేలు చేస్తుంది. అలాగే ఈ జ్యూస్‌లో పొటాషియం సైతం అధికంగానే ఉంటుంది. ఇది కూడా బీపీని తగ్గించడంలో గణనీయంగా సహాయం చేస్తుంది. శరీరంలో సోడియం స్థాయిలు నియంత్రణలో ఉంటాయి. దీంతో గుండె ఆరోగ్యంగా ఉంటుంది. హార్ట్ ఎటాక్ రాకుండా సురక్షితంగా ఉండవచ్చు. ఈ రెండింటి మిశ్రమంలో సహజసిద్ధమైన చక్కెరలు ఉంటాయి. అందువల్ల ఈ రెండింటి జ్యూస్‌ను తాగితే శరీరానికి తక్షణ శక్తి లభిస్తుంది. ఉత్సాహంగా మారుతారు. యాక్టివ్‌గా ఉంటారు. చురుగ్గా పని చేస్తారు. బద్దకం పోతుంది. ఈ జ్యూస్‌ను ఉదయం సేవిస్తే రోజంతా శరీరంలో శక్తి స్థాయిలు అధికంగా ఉంటాయి. నీరసం, అలసట ఏర్పడవు.

**కంటి చూపు సమస్యకు..** ఈ మిశ్రమంలో బీటా కెరోటిన్ అధిక మొత్తంలో ఉంటుంది. ఇది మన శరీరంలో విటమిన్ ఎ గా మారుతుంది. అలాగే లుటీన్, జియాజాంతిన్ అనే శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్లు కూడా ఈ జ్యూస్‌లో ఉంటాయి. ఇవన్నీ కంటి చూపును మెరుగు పరిచి కళ్లను ఆరోగ్యంగా ఉంచుతాయి. అతినీలలో హిత కిరణాల బారి నుంచి కళ్లను రక్షిస్తాయి. కంటి ఆరోగ్యాన్ని మెరుగు పరుస్తాయి. ఈ మిశ్రమంలో బీటెయిన్ అనే సమ్మేళనం ఉంటుంది. అలాగే విటమిన్ ఎ, యాంటీ ఆక్సిడెంట్లు కూడా లభిస్తాయి. ఇవి లివర్ పనితీరును మెరుగు పరుస్తాయి. శరీరంలోని వ్యర్థాలు సులభంగా బయటకు వెళ్లేలా చేస్తాయి. లివర్ ఆక్సీకరణ ఒత్తిడికి గురి కాకుండా ఉంటుంది. ఫ్యాటీ లివర్ సమస్య ఉన్నవారికి మేలు జరుగుతుంది. లివర్ సంబంధిత వ్యాధులు తగ్గిపోతాయి.

**క్యాన్సర్ రాకుండా..** ఈ రెండింటి జ్యూస్‌లో బీటాలెయిన్స్ అనే శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్లు అధి కంగా ఉంటాయి. ఇవి శక్తివంతమైన యాంటీ ఇన్ ఫ్లామేటరీ స్వభావాన్ని కలిగి ఉంటాయి. అలాగే బీటా కెరోటిన్, విట మిన్ సి కూడా అధికంగానే ఉంటాయి. ఇవన్నీ ఫ్రీ ర్యాడికల్స్‌ను నిర్మూలిం చడంలో సహాయం చేస్తాయి. వాపులను తగ్గిస్తాయి. ముఖ్యంగా శరీరం అంతర్గతంగా ఉండే వాపులు తగ్గిపోతాయి. గుండె కండరాలు, రక్త నాళాల వాపులు తగ్గుతాయి. దీంతో గుండె ఆరోగ్యంగా ఉంటుంది. హార్ట్ ఎటాక్ రాకుండా నివారించవచ్చు. కణాలకు జరిగే నష్టం నివారించబడుతుంది. క్యాన్సర్ రాకుండా చూసుకోవచ్చు. ఈ రెండింటి మిశ్రమంలో ఉన్న యాంటీ ఆక్సిడెంట్ల కారణంగా రక్త సరఫరా మెరుగు పడి చర్మం ఆరోగ్యంగా ఉంటుంది. చర్మ కాంతి పెరుగుతుంది. యవ్వనంగా కనిపిస్తారు. ముఖంపై ఉండే ముడతలు తగ్గిపోతాయి. ఇలా క్యారెట్, బీట్ రూట్ జ్యూస్‌ను రోజూ తాగుతుంటే అనేక లాభాలను పొందవచ్చు.



## ఆయుష్షు పెంచే ఆల్మండ్

పోషకాహారంలో డ్రై ఫ్రూట్స్ భాగమని అందరికీ తెలుసు. ఇవి మనిషికి ఆరోగ్య సమస్యలు రా కుండా చేసి జీవితకాలాన్ని పెంచుతాయి. ఇదే విషయాన్ని ఇటీవల న్యూజెర్సీలోని హ్యాకెన్‌సాక్ యూనివర్సిటీ మెడికల్ సెంటర్ పరిశోధకులు తేల్చారు. ఈ పరిశోధనలో అధిక కొవ్వు, ఊబ కాయం ఉన్నవాళ్లను కూడా చేర్చి అధ్యయ నం చేశారు. రోజూ 60 గ్రాములు లేదా 22 బాదం గింజలు తినడం వల్ల, ఆక్సీకరణ ఒత్తిడి తగ్గుతుందని పరిశోధకులు తేల్చారు. అలాగే బాదం లోని విటమిన్-ఇ, పాలీఫెనాల్స్ లాంటివి సె ల్యులర్ డ్యామేజ్‌ని తగ్గిస్తాయని విశ్లేషించారు. బాదం తినడం వల్ల గుండె జబ్బులు, మూత్రపిండాల సమస్యలు, మధుమేహం, రుమటాయిడ్ ఆర్థరైటిస్, అల్జీమర్స్, క్యాన్సర్, న్యూరో డీజెనరేటివ్ డిజార్డర్ లాంటివి దరిచేరవని ఈ పరిశోధన తేల్చింది. తద్వారా మనిషి ఎక్కువకాలం ఆనందకరమైన జీవితం గడపొచ్చని పేర్కొన్నారు.

## నినాదం మార్కెట్



## లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

దేశీయ స్టాక్ మార్కెట్లు బుధవారం లాభాల్లో ముగిశాయి. జీఎస్టీ కౌన్సిల్ సమావేశమైన విషయం తెలిసిందే. జీఎస్టీ స్లాబులను మార్చానున్నట్లు ఇప్పటికే ప్రధాని నరేంద్ర మోదీ ప్రకటించిన విషయం తెలిసిందే. కౌన్సిల్ నిర్ణయానికి ముందు మదుపరులు సెంటిమెంట్ బలపడింది. ఈ క్రమంలో మార్కెట్లు లాభాల్లో కొనసాగాయి. క్రితం సెషన్‌తో పోలిస్తే సెన్సెక్స్ 80,295.99 పాయింట్ల వద్ద లాభాల్లో మొదలైంది. ఇంట్రాడేలో 80,004.60 పాయింట్ల కనిష్ఠానికి చేరిన సెన్సెక్స్.. గరిష్ఠంగా 80,671.28 పాయింట్ల వరకు పెరిగింది. చివరకు 409.83 పాయింట్ల లాభంతో 80,567.71 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 135.45 పాయింట్లు పెరిగి 24,715.05 వద్ద ముగిసింది. ట్రేడింగ్‌లో దాదాపు 2,415 షేర్లు లాభపడగా.. 1,333 షేర్లు పతనమయ్యాయి. నిఫ్టీలో టాటా స్టీల్, హిందాల్కో, జేఎస్‌డబ్ల్యూ స్టీల్, కోల్ ఇండియా, ఇండస్‌ఇండ్ బ్యాంక్, టైటాన్ కంపెనీ, ఎంఅండ్‌ఎం, ట్రెంట్, ఐటీసీ, ఎటర్నల్, టాటా మోటార్స్ లాభాల్లో కొనసాగాయి. ఇన్ఫోసిస్, హెచ్‌డీఎఫ్‌సీ లైఫ్, ఎన్‌టీపీసీ, విప్రో, హెచ్‌యూఎల్, టీసీఎస్, నెస్లే, టెక్ మహీంద్రా, పవర్ గ్రిడ్ కార్పొరేషన్, అదానీ పోర్ట్స్ నష్టాల్లో కొనసాగాయి.

## ఏఐ.. ఓ కొత్త అవకాశం

కృత్రిమ మేధ (ఏఐ) భారత ఆర్థిక వ్యవస్థలో విప్లవాత్మక మార్పులు తీసుకురానుందని కేంద్ర వాణిజ్య, పరిశ్రమల మంత్రి పీయూష్ గోయల్ అన్నారు. ఏఐ దేశానికి ఓ కొత్త అవకాశమని, ఇది భారీ సంఖ్యలో ఉద్యోగాలను సృష్టిస్తుందని తెలిపారు. మంగళవారం దిల్లీలో జరిగిన ఒక సదస్సులో మాట్లాడుతూ, ఏఐని సమర్థంగా ఉపయోగించాలని సూచించారు. 'నా కార్యాలయంలో నిర్ణయాత్మక స్థాయిలో ఉన్న అధికారులకు సరికొత్త ఏఐ సాధనాలను వాడుకోవాలని సూచించాను. అదే సమయంలో ఆ సమాచారం, నివేదికలను ఒకటికి రెండుసార్లు ధ్రువీకరించుకోవాలి. ఏఐతో తయారు చేశామని స్పష్టంగా పేర్కొనాలి' అని సూచించినట్లు తెలిపారు. 'ప్రస్తుతం ఏఐకి సమయం వచ్చింది. దీన్ని అందుకోవాలి. భారతీయులు చురుకైన వారు, తెలివైన వారు. చాలామంది అనుకుంటున్నట్లు ఏఐ వల్ల ఉద్యోగాలు పోవు. ఇది ఉద్యోగాలను పెంచుతుంది. భారత్ ఎప్పుడూ కొత్త సాంకేతికతలను స్వీకరించేందుకు సిద్ధంగా ఉంటుంది. ఏఐ లాంటివి వచ్చినప్పుడు ఉద్యోగాలు పోతాయని కొందరు విమర్శిస్తూ ఉంటారు. ఆ భయాలను పట్టించుకోవాల్సిన అవసరం లేదు. ఏఐ తనకు ఇచ్చిన పాత్రను పోషిస్తుంది. అనైతిక వినియోగం వల్ల వచ్చే సమస్యలను పరిష్కరించేందుకు మానవ జోక్యం అవసరం' అని స్పష్టం చేశారు. దేశంలో యువత ఈ సాంకేతికతను సద్వినియోగం చేసుకోవడంలో కీలకపాత్ర వహిస్తుందనే విశ్వాసం వ్యక్తం చేశారు.

# పసిడి పరుగో పరుగు

## తొలిసారిగా రికార్డుస్థాయిలో రూ.1.07లక్షలకు..!




పసిడి ధరలు పరుగులు తీస్తున్నాయి. ఇటీవల వరుసగా ధరలు పెరుగుతూ వస్తున్నాయి. రోజురోజుకు సరికొత్త రికార్డులను సృష్టిస్తున్నాయి. తాజాగా మరోసారి సరికొత్తగా రికార్డు స్థాయికి చేరుకుంది. ఫెడ్ రిజర్వ్ వడ్డీ రేట్ల సడలింపు, పెరుగుతున్న భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు, అమెరికా ఆర్థిక వ్యవస్థ ఆందోళన మధ్య దేశ రాజధాని ఢిల్లీ నగరంలో బంగారం ధరలు మరోసారి పెరిగాయి. 24 క్యారెట్ల బంగారం రూ.1000 పెరిగి తులానికి రూ.1,07,070 చేరుకొని రికార్డు స్థాయికి చేరిందని ఆల్ ఇండియా సరాఫా అసోసియేషన్ పేర్కొంది. బంగారం ధరలు వరుసగా పెరుగడం ఇది ఎనిమిదో సారి. 22 క్యారెట్ల పసిడి ధర సైతం రూ.1000 పెరిగి తులానికి రూ.1,06,200 పెరిగింది. ఇక వెండి ధర కిలోకు రూ.1,26,100 వద్ద స్థిరంగా ఉన్నది. అంతర్జాతీయ మార్కెట్లలో స్పాట్ గోల్డ్ ఔన్సుకు ఆల్ టైమ్ హై 3,547.09 డాలర్లకు చేరింది. ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేటు సడలింపు అంచనాలు, పెరుగుతున్న భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు, యూఎస్ ఆర్థిక వ్యవస్థపై పెరుగుతున్న ఆందోళనల మధ్య గోల్డ్ డిమాండ్ బలంగా డిమాండ్ ఉందని అబాన్స్ ఫైనాన్షియల్ సర్వీసెస్ సీఈవో చింతన్ మెహతా తెలిపారు. ఒపెక్ ప్లస్ ఈ వారం చివరలో సమావేశం కానున్నందున చమురు ధరలు ఇటీవల కనిష్ఠ స్థాయి నుంచి పెరిగాయి. ఇటీవలి ఉక్రెయిన్ దాడి రష్యన్ చమురు ప్రాసెసింగ్ సామర్థ్యంలో 17 శాతాన్ని ప్రభావితం చేయడంతో రష్యన్ సరఫరాపై ఆందోళనలున్నాయని మెహతా పేర్కొన్నారు. ద్రవ్యోల్బణ డేటాను ప్రభావితం చేయవచ్చని.. డాలర్‌ను బలహీనపరిచే అవకాశం ఉందని.. బంగారానికి డిమాండ్ ఇవ్వొచ్చని పేర్కొన్నారు. వెంచురా కమోడిటీ అండ్ సీఆర్ఎం హెడ్ ఎన్ఎస్ రామస్వామి మాట్లాడుతూ.. యూఎస్ ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేటు కోతల అంచనాలు, అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సుంకాల విధానాలపై అనిశ్చితితో పసిడికి మద్దతు లభిస్తోందని తెలిపారు. ఇదిలా ఉండగా.. వెండి ధర 0.11 శాతం తగ్గి 40.84 డాలర్లకు చేరుకుంది.
వడ్డీ రేటు కోతల అంచనాలతో బంగారం మద్దతు పొందే అవకాశం ఉందని.. బంగారం పెరుగుదలతో లాభాల బుకింగ్ ఉండబోదని రామస్వామి పేర్కొన్నారు. ఇదిలా ఉండగా.. హైదరాబాద్‌లో 24 క్యారెట్ల బంగారం రూ.1,06,970 ఉండగా.. 22 క్యారెట్ల పసిడి రూ.95,050 వద్ద ట్రేడవుతున్నది. ఇక కిలో వెండి రూ.1.37లక్షలు పలుకుతున్నది.

## రెండు కోట్లకుపైగా ఫోన్ కనెక్షన్లు బ్లాక్: డీవోటీ





మోసపూరిత కార్యకలాపాలకు ఉపయోగిస్తున్న దాదాపు రెండు కోట్లకుపైగా ఫోన్ కనెక్షన్లను బ్లాక్ చేసినట్లు కేంద్ర టెలికమ్యూనికేషన్ విభాగంకార్యదర్శి నీరజ్ మిత్తల్ తెలి పారు. సంచార్ సాథీతో ఇలాంటి వాటికి అడ్డుకట్ట వేసినట్లు వెల్లడించారు. దక్షిణ గోవాలో డీవోటీ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఆయన వీడియో మాధ్యమంలో ప్రసంగించారు. దేశ సైబర్ భద్రతను మెరుగుపరిచేందుకు డీవోటీ అనేక చర్యలు చేపట్టిందన్నారు. ''ప్రతి రంగంలో టెలికాం పాత్ర పెరిగింది. వినియోగదారుల సంఖ్య పెరిగినట్లే.. ఆర్థిక రంగంలో టెలికాం వనరుల దుర్వినియోగం కూడా పెద్దఎత్తున నమోదవుతోంది. ఈ క్రమంలోనే ఆర్థిక రంగంలో జరుగుతున్న మోసాల గురించి సమాచారాన్ని సేకరించడానికి, ప్రజలకు తెలియజేయడానికి ఆర్థిక సంస్థలకు ఉపకరించే డిజిటల్ ఇంటెలిజెన్స్ ప్లాట్‌ఫామ్‌ను డీవోటీ అభివృద్ధి చేసింది. ఇది సైబర్ సురక్షిత వాతావరణాన్ని అందిస్తుంది'' అని మిత్తల్ తెలిపారు. ''అధిక నాణ్యత కలిగిన టెలికాం పరికరాలను అందుబాటులో ఉంచేందుకు.. టెలికాం టెస్టింగ్ ల్యాబ్‌లను పెంచుతున్నాం. కృత్రిమ మేధ సాయంతో మోసపూరిత కనెక్షన్లను తొలగిస్తున్నాం. సైబర్ భద్రత విషయంలో ప్రైవేటు సంస్థలతో కలిసి పనిచేస్తున్నాం. ఈ క్రమంలోనే ఇటీవల ప్రవేశపెట్టిన 'ఫైనాన్షియల్ ఫ్రాడ్ రిస్క్ ఇండికేటర్'.. మోసపూరిత కార్యకలాపాలకు ఉపయోగించే ఫోన్ నంబర్లను విజయవంతంగా గుర్తిస్తోంది. డీవోటీ కేంద్రీకృత పర్యవేక్షణ వ్యవస్థనూ అప్‌గ్రేడ్ చేయనున్నాం'' అని మిత్తల్ చెప్పారు.




## చాట్‌జీపీటీ డౌన్.. వేల సంఖ్యలో ఫిర్యాదులు

ప్రపంచవ్యాప్తంగా ప్రజాదరణ పొందిన ఏఐ చాట్‌బాట్ చాట్‌జీపీటీలో సాంకేతిక లోపం వల్ల సేవలకు అంతరాయం కలిగింది. ఈ చాట్‌బాట్‌ను ఓపెన్ చేస్తుంటే తమకు సమస్యలు ఎదురవుతున్నట్లు భారత్ సహా పలు దేశాల యూజర్లు ఫిర్యాదులు చేశారని డౌన్‌డిటెక్టర్ వెబ్‌సైట్ పేర్కొంది. చాట్‌జీపీటీ ఆగిపోవడంతో తమ పనులు ఆగిపోయాయంటూ కొంతమంది ఆందోళన వ్యక్తం చేశారు. ''చాట్‌జీపీటీ డౌన్ అయ్యిందా అని చూసేందుకు అంతా ఎక్స్ వైపు పరుగులు'' అంటూ మరికొందరు మీమ్స్‌తో సందడి చేశారు. గతంలోనూ పలు సందర్భాల్లో చాట్‌జీపీటీ సేవలకు అంతరాయం కలిగింది. గతేడాది డిసెంబర్ 12న ప్రపంచవ్యాప్తంగా వినియోగదారులకు ఎర్రర్ మెసేజ్‌లు ఎదురవ్వడంతో సేవలు నిలిచిపోయాయి. ఆ సమయంలో ఓపెన్‌ఏఐ స్పందించి సమస్య పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంది. అదే నెల 26న కూడా చాట్‌జీపీటీ సేవలు నిలిచిపోయాయి. ఈ ఏడాది జూన్ 10న చాట్‌జీపీటీ తన చరిత్రలోనే అతి పెద్ద సాంకేతిక సమస్యను ఎదుర్కొంది. సుమారు 12 గంటల పాటు సేవలు నిలిచిపోయాయి. ఆ సమయంలో భారత్, అమెరికా వినియోగదారులపై తీవ్ర ప్రభావం కనిపించింది. అయితే దీనిపై ఓపెన్‌ఏఐ ఇంకా పూర్తి సాంకేతిక వివరాలు వెల్లడించలేదు.





## ఎయిరిండియా స్పెషల్ ఆఫర్..

### రూ.13,300కే ప్రీమియం ఎకానమీ టికెట్లు

ఇటీవలే సీనియర్ సిటిజన్లకు టికెట్లపై డిస్కౌంట్ ప్రకటించిన ప్రముఖ దేశీయ విమానయాన సంస్థ ఎయిరిండియా వరుస ఆఫర్లతో ప్రయాణికులను ఆకర్షిస్తోంది. బిజినెస్ క్లాస్, ప్రీమియం ఎకానమీ టికెట్లపై ప్రత్యేక ఆఫర్‌ను ప్రకటించింది. కొన్ని ఎంపిక చేసిన అంతర్జాతీయ మార్గాలకు ఇది వర్తించనుంది. ఈ ఆఫర్‌తో తక్కువ ధరకే విలాసవంతమైన ప్రయాణాన్ని అందిస్తున్నామని సంస్థ వెల్లడించింది. దక్షిణాసియా, పశ్చిమాసియా ప్రాంతాలకు ప్రయాణం చేయాలనుకునే వారి కోసమే ప్రత్యేకంగా ఈ కొత్త ఆఫర్‌ను తీసుకొచ్చారు. ఇందులో ప్రీమియం ఎకానమీ రౌండ్ ట్రిప్ ధర రూ.13,300 నుంచి ప్రారంభమవుతుంది. బిజినెస్ క్లాస్ టికెట్లు రూ.34,400 నుంచి అందుబాటులో ఉండనున్నట్లు సంస్థ తెలిపింది. ఎయిరిండియా అధికారిక వెబ్‌సైట్, మొబైల్ యాప్‌లో బుక్ చేసుకునే వారికి అదనపు రాయితీలు లభిస్తాయని కంపెనీ తెలిపింది. అనే ప్రోమో కోడ్ ఉపయోగించి ప్రతి టికెట్‌పై రూ.2,400 వరకూ డిస్కౌంట్ పొందొచ్చు. వీసా కార్డుతో బుకింగ్ చేస్తే కోడ్ ద్వారా రూ.2,500 వరకు రాయితీ లభిస్తుంది. ఇది పరిమితకాల ఆఫర్. సెప్టెంబర్ 2 నుంచి 7 తేదీ వరకు మాత్రమే ఈ డిస్కౌంట్ అందుబాటులో ఉంటుంది. 2026 మార్చి 31 వరకు చేసే ప్రయాణాలకు ఈ ఆఫర్ కింద టికెట్లు బుక్ చేసుకోవచ్చు. ఎయిరిండియా వెబ్‌సైట్, యాప్, ఎయిర్‌పోర్ట్ టికెటింగ్ ఆఫీసులు, కస్టమర్ సర్వీస్ కేంద్రాలతో పాటు ట్రావెల్ ఏజెంట్ల ద్వారా టికెట్లు బుక్ చేసుకోవచ్చు. అయితే ఆఫర్ చివరి రోజు (సెప్టెంబర్ 7న) మాత్రం కేవలం ఎయిరిండియా వెబ్‌సైట్, యాప్ ద్వారానే టికెట్ బుక్ చేసుకోవాలని కంపెనీ తెలిపింది. ఈ ఆఫర్ కింద టికెట్లు పరిమిత సంఖ్యలో మాత్రమే లభ్యమవుతాయి. మొదట బుక్ చేసుకునే వారికి మొదట ప్రాధాన్యం ఉంటుంది. ఎక్స్ఛేంజ్ రేట్లు, ట్యాక్స్‌ల కారణంగా నగరాల్లో ఛార్జీలు స్వల్ప తేడాతో ఉండొచ్చు. కాబట్టి ఉత్తమ ప్రయోజనాల కోసం ముందుగానే బుక్ చేసుకోవడం మంచిదని ఎయిరిండియా కస్టమర్లకు సూచించింది.

## అమెజాన్ ప్రైమ్ సేవల్లో కీలక మార్పు..!

ఆన్‌లైన్ షాపింగ్ దిగ్గజ సంస్థ అమెజాన్ ప్రైమ్ సేవల్లో కీలక మార్పులు చేస్తోంది. ఇప్పటి వరకు ప్రైమ్ సభ్యత్వం ఉన్న వారు ఇన్వైటీ ప్రోగ్రామ్ కింద ఉచిత షిప్పింగ్‌ను తమ సన్నిహితులు, బంధువులకు షేర్ చేస్తున్నారు. దీనిని ప్రైమ్ ఇన్వైటీ ప్రోగ్రామ్‌గా పిలిచేవారు. అక్టోబర్ 1 నుంచి ఇది ముగియనుంది. ఈ విషయాన్ని వెబ్‌సైట్‌లోని కస్టమర్ సర్వీస్ సెక్షన్‌లో ఉంచింది. సబ్‌స్క్రిప్షన్లను ప్రోత్సహించేందుకు వీలుగానే షేరింగ్ ఆప్షన్‌ను ముగిస్తున్నట్లు అమెజాన్ పేర్కొంది. ఇకపై ప్రైమ్ ఖాతాలో లేని అడ్రస్‌కు డెలివరీలు చేయదు. ఈ విషయాన్ని ఫాక్స్ బిజినెస్ న్యూస్ వెబ్‌సైట్ కూడా ధ్రువీకరించింది. ప్రైమ్ అడ్రస్‌లోనే ఉండే ఇతర కుటుంబ సభ్యులకు మాత్రం డెలివరీలు చేస్తుంది. దీనిని హౌస్‌హోల్డ్ ప్రోగ్రామ్‌గా వ్యవహరిస్తున్న సంగతి తెలిసిందే. వీరికి ప్రైమ్ ఈవెంట్లు, డిస్కౌంట్లు లభిస్తాయి. వీడియో యాక్సెస్, రీడింగ్ లైబ్రరీ సదుపాయం కొనసాగిస్తుంది.



## వినాయక మండపాలను సందర్శించిన కూన శ్రీశైలం గౌడ్



**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 3 (నినాదం):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం డివిజన్ చంద్రగిరి నగర్, శ్రీరామ్ నగర్(బి) లో నెలకొల్పిన శ్రీ వినాయక మండపాలను మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ సందర్శించి విఘ్నేశ్వరుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గణపతి మండపల వద్ద మండపనిర్వాహకులు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వెంకటేష్,గుమస్తా మధుసూదన్, రఘు రెడ్డి, సంతోష్, శ్రీరామ్, వజ్రప్ప, లింగప్ప, సాంబన్న, నరసింహ, దేవరాజ్,రాము, రాములు,సాయి,ఆసిఫ్, ముస్తకిం, రజాక్, రాంబాబు, ఉజిరప్ప, రవి మహేష్, విజయ్,లింగప్ప,బాబు,అజయ్, శివ, బస్తీ వాసులు,మహిళలు పాల్గొన్నారు.

## వినాయక మంటపాన్ని సందర్శించిన బిజెపి జిల్లా అధ్యక్షుడు రాజశేఖర్ రెడ్డి



**వికారాబాద్, సెప్టెంబర్ 3 (నినాదం):** భారతీయ జనతా పార్టీ వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ కొప్పుల రాజశేఖర్ రెడ్డి బుధవారం బిజెపి సీనియర్ నాయకులు గౌడుగు సుధాకర్ ఆచారి గారి ఆహ్వానం మేరకు యువ చైతన్య వార్డు సభ్యుడు 19 రామయ్య గూడాలో ఏర్పాటు చేసిన గణపతి మండపాన్ని సందర్శించి పూజలు నిర్వహించారు. అన్న ప్రసాదం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు ప్యాట శంకర్, యం.యాదగిరి, ఆర్ఎంపీ డాక్టర్ రాములు, జిల్లా ఉపాధ్యక్షులు గదిగే శివరాజ్, సోషల్ మీడియా ఇంచార్జ్ రాఘవేందర్, మీడియా ఇంచార్జ్ మోహన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్పీ నారాయణ రెడ్డిని కలిసిన సిపిఐ బృందం



**వికారాబాద్, సెప్టెంబర్ 3 (నినాదం) :** జిల్లా ఎస్పీ నారాయణరెడ్డిని సీపీఐ జిల్లా ప్రతినిధి బృందం బుధవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు ఎస్పీ ని శాలువతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటి సభ్యులు ఇందురపతి గోపాల్ రెడ్డి, ఎం.వెంకటేష్, రాంచెంద్రయ్య, యాదయ్య,నజీర్, మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

## జవహర్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో మహిళ అదృశ్యం

### పిఎస్‌లో ఫిర్యాదు చేసిన కుమార్తె



**జవహర్‌నగర్, సెప్టెంబర్ 3 (నినాదం):** మహిళ అదృశ్యమైన సంఘటన జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఎస్హెచ్ఓ సైదయ్య తెలిపిన వివరాల ప్రకారం జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని మారుతి నగర్, జమ్మిగడ్డ వాసి బల్ల మణెమ్మ(37) తన కుమార్తెతో నివసిస్తూ ఉంది. ఈనెల రెండవ తేదీన రాత్రి 8 గంటలకు ఇంటి నుండి బయలుదేరి 30 నిమిషాల్లో తిరిగి వస్తానని చెప్పి తిరిగి రాలేదు. ఈ మేరకు కుమార్తె అనిత తల్లి ఆచూకీ గురించి చుట్టుపక్కల వెతికినా బంధువుల వద్ద వెతికినా తెలిసిన వారి వద్ద వెతికినా సమాచారం లభించలేదు. మణెమ్మకు ఫోన్ చేసిన కాల్స్ కు సమాధానం రాలేదు. తదనంతరం ఫోను స్విచ్ ఆఫ్ చేయబడింది. ఈ మేరకు అనిత జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసింది. మిస్సింగ్ కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## ఘనంగా పవన్‌కళ్యాణ్ జన్మదిన వేడుకలు



**హైదరాబాద్ (నినాదం):** నిజాంపేటలో స్ప్రింగ్ విల్లా కాలనీలో సినీ అగ్ర హీరో, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. కాలనీ నాయకులు ఎస్.ప్రవీణ్, సుదర్శన్ రెడ్డి, పత్తిపాటి రమేష్,సుదీర్, శ్రీనివాస్,రవి, సతీష్,భాస్కర్, కోక మధు కొత్త శివ, వెంకట్, సుధాకర్ తదితరులు పాల్గొని కేక్ కట్ చేశారు. గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా పుట్టినరోజును కూడా పురస్కరించుకొని అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

# యువత ఆధునిక సాంకేతికతను సద్వినియోగం చేసుకోవాలి

### రాష్ట్ర కార్మిక, ఉపాధి శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి





**కొడంగల్, సెప్టెంబర్,03 (నినాదం):** దుద్యాల మండలంలోని హకీంపేట పరిసరాల్లో నూతనంగా నిర్మించే అధునాతన సాంకేతిక కేంద్రానికి మంత్రి భూమి పూజ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ఎక్కడలేని విధంగా రాష్ట్ర ప్రభుత్వం యువతకు ఉపాధి కల్పించాలన్న సదుద్దేశంతో ఏటీసీలను ఏర్పాటు చేయడం జరుగుతుందని రాష్ట్ర కార్మిక, ఉపాధి శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 4000 కోట్ల రూపాయలతో ఏటీసీ, ఐటిఐ లను బలోపేతం చేయడానికి ప్రభుత్వం ఒక మంచి నిర్ణయం తీసుకుందని ఆయన అన్నారు. 7 కోట్ల 20 లక్షల వ్యయంతో హకీంపేటలో చేపట్టే ఆధునాతన సాంకేతిక కేంద్రం ద్వారా యువత భవిష్యత్తును మార్చే విధంగా ఉంటుందని ఆయన అన్నారు. భవన నిర్మాణమే కాకుండా అధునాతన యంత్రాల కొనుగోలు కోసం 36 కోట్ల రూపాయలను వెచ్చించడం జరుగుతుందని మంత్రి తెలిపారు. ముఖ్యంగా గ్రామీణ యువతకు అందుబాటులో ఉండే విధంగా ఏటీసీలను ఏర్పాటు చేయడం జరుగుతుందని మంత్రి అన్నారు. యువత సాంకేతిక రంగాల్లో తమ నైపుణ్యాన్ని పెంచుకుంటూ ఉపాధి పొందాలని మంత్రి పిలుపునిచ్చారు. యువత సాంఘిక రంగాన్ని అంది పుచ్చుకున్నట్లయితే ఉద్యోగాలు పొందడం చాలా సులభం అని మంత్రి అన్నారు. అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని యువతను ప్రోత్సహిస్తూ ఏటిసిల్లో చేరే విధంగా చూడాలని మంత్రి సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో నిరుద్యోగ యువత ప్రభుత్వం తీసుకొచ్చిన ఇటువంటి మంచి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మంచి తెలిపారు. భూమి పూజ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి, అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్, తాండూర్ సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్,కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జీ ఎనుముల తిరుపతి రెడ్డి, కడ ప్రత్యేక అధికారి వెంకట్ రెడ్డి, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ రాజేశ్వర్ రెడ్డి, ఇండస్ట్రీస్ జోనల్ మేనేజర్ కవిత, ఏటిసి ప్రిన్సిపల్ కన్వీనర్ నరేంద్రబాబు, ఏటీసీ ప్రిన్సిపల్ శ్యాంసుందర్ , తహసిల్దార్ కిషన్ లతో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# మౌలిక వసతుల కల్పనకు కృషి

### పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ



**శేరిలింగంపల్లి, ప్రతినిధి, (నినాదం) :** ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని, మెరుగైన ప్రజా జీవనానికి అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు నిరంతరం పని చేస్తున్నామని పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ అన్నారు. బుధవారం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని గోపన్ పల్లి డైమండ్ హైట్స్, టీఎన్జీవో ఎస్ కాలనీ, నానక్ రామ్ గూడ, జిపిఆర్ఏ క్వార్టర్స్ సమీపంలోని గమన్ హాస్పిటల్ ఎదురు నుండి శిల నిలయం వరకు రూ. 1 కోటి 56 లక్షల రూపాయలతో నూతనంగా చేపట్టబోయే సీసీ రోడ్ల నిర్మాణం పనులకు అలాగే వరద నీటి కాల్వ నిర్మాణం పనులకు పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డితో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొని శంకుస్థాపన చేసిన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల సంక్షేమం, శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని కాలనీల అభివృద్దే ధ్యేయంగా ముందుకు సాగుతున్నామని అన్నారు. సంక్షేమం, అభివృద్ధికి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మార్గదర్శకంలో శేరిలింగంపల్లి నియోకజకర్గంను అన్ని రంగాలలో అభివృద్ధి చేసి ఆదర్శవంతమైన, అగ్రగామి నియోజకవర్గంగా తీర్చిదిద్దాతానని తెలిపారు. స్థానికంగా చేపట్టిన పలు అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం కలిపిస్తామని, ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా సుఖవంతమైన ప్రయాణానికి బాటలు వేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, కాలనీ వాసులు, కాలనీల అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

### బాల వికాస కేంద్రాల చిన్నారులకు

## పౌష్టికాహారం అందించాలి

### సిబ్బందికి సూచించిన మేడ్చల్ మల్కాజిగిరి అదనపు కలెక్టర్ రాధిక గుప్తా



**మేడ్చల్ మల్కాజిగిరి ప్రతినిధి, సెప్టెంబర్3,(నినాదం):** చిన్నారులకు ఆట పాటలతో ఆటవస్తువులతో విద్యను, పరిశుభ్రతతో పౌష్టికాహారాన్ని అందించాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ రాధికగుప్తా అన్నారు. బుధవారం లాల్ గడి మలక్ పేట్ లోని హెచ్.బి.ఎల్ భగీరథ్ బాలల వికాస కేంద్రాన్ని అదనపు కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సెంటర్ లో ఎంత మంది విద్యార్థులు ఉన్నారని, ప్రతి రోజు హాజరవుతున్నారా అన్ని అడిగి తెలుసుకున్నారు. హాజరు కాని విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి వారిని బడికి తీసుకురావాలని అదనపు కలెక్టరు సూచించారు. గర్భిణీ మహిళలు ఎంత మంది వస్తున్నారని, వారికి గుడ్డు పౌష్టికాహారం తప్పని సరిగా అందించాలని అన్నారు. అనంతరం అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించారు. పిల్లలకు ప్రభుత్వం కల్పిస్తున్న పౌష్టిక ఆహారాన్ని, గుడ్లు అందించాలని, పరిసర ప్రాంతాలలో ఎప్పటి కప్పుడు పారిశుద్ధ్యంగా ఉంచాలని అదనపు కలెక్టర్ సూచించారు. పుట్టిన రోజు ఉన్న విద్యార్థలకు బొమ్మలను కానులను అదనపు కలెక్టరు అందించారు. అంగన్ వాడీ సెంట్లలో త్రాగునీరు, టాయిలెట్స్ ఎలక్ట్రిసిటీ మెయింటెనెన్స్ బాగున్నాయని అంగన్ వాడీ టీచర్లను అదనపు కలెక్టరు అభినందించారు.

## ఉర్దూఘర్ శంకుస్థాపన చేసిన తిరుపతి రెడ్డి



**కొడంగల్, సెప్టెంబర్03 (నినాదం):** కొడంగల్ పట్టణంలో ఉర్దూఘర్ షాదిఖాన భవన నిర్మాణం కోసం కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జీ ఎనుముల తిరుపతి రెడ్డి భూమి పూజ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ షాదిఖాన భవన నిర్మాణం కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి2.50 కోట్ల రూపాయలు మంజూరు చేసినట్లు తెలిపారు. వెంటనే పనులు ప్రారంభించి, నాణ్యత తో కూడిన నూతన భవన నిర్మాణం త్వరగా పూర్తి చేయించాలని అధికారులను ఆదేశించారు. భవన నిర్మాణానికి 2.50 కోట్ల రూపాయలు సరిపడపోతే మరో 50 లక్షల రూపాయలు అదనంగా కేటాయించేందుకు ముఖ్యమంత్రి సిద్ధంగా ఉన్నారని,కొడంగల్ నియోజకవర్గ పరిధిలో గతంలో ఎన్నడూ లేని విధంగా అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయనీ, ప్రజలందరూ కాంగ్రెస్ ప్రభుత్వానికి అండగా నిలవాలన్నారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ముద్దప్ప దేశ్ ముఖ్, నందారం ప్రశాంత్,కృష్ణంరాజు, యూసుఫ్,నయ్యుం,కడ అధికారి వెంకట్ రెడ్డి పాల్గొన్నారు.

### రైతులు, వివిధ విభాగాల ఉద్యోగుల

# సేవలపై విద్యార్థులకు అవగాహన



**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 3 (నినాదం):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం సుభాష్ నగర్ డివిజన్ అపురూప కాలనీ లోని టివిఆర్ మోడల్ హై స్కూల్ ల్లో " దేశంలోని ప్రధానమైన రైతులు వివిధ విభాగాల ఉద్యోగులు అధికారుల విధులు సేవలను విద్యార్థులకు యొక్క అవగాహన కార్యక్రమం నిర్వహించారు. టివిఆర్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ మేనేజింగ్ డైరెక్టర్ టి వంశీకృష్ణ రెడ్డి ఆధ్వర్యంలో ఒకటి, రెండవ తరగతి విద్యార్థులచే ప్రత్యేక ఆకర్షణగా వేషధారణ వేయించి వివిధ రంగాల ఉద్యోగ బాధ్యతలు, ప్రజాసేవ, దేశ సేవ ఎలా అందిస్తారో కళ్లకు కట్టినట్లు చూపించారు. అందుకు తగిన విధంగా ఆయా తరగతుల ఉపాధ్యాయులు సులభంగా అవగాహన కలిగించే విధానంలో విభిన్న పద్ధతిలో విద్యార్థులకు కావలసిన శిక్షణను ఇచ్చారు. యావత్ భారతదేశం గర్వించే విధంగా తలెత్తుకుని తిరిగే విధంగా అనుక్షణం దేశాన్ని కాపలా కాసే ఆర్మీ జవాన్లను , చట్టాన్ని, న్యాయాన్ని సన్మార్గంలో నడిపించే పోలీసు అధికారులను, రోగుల ప్రాణాలను రక్షించే వైద్యులను ,సమాజ సేవ చేసే జిహెచ్ఎంసి కార్మికులను, రాజకీయ నేతలు, కార్యాలయాలలో పనిచేసే బంట్రోత్ (అటెండర్) నుండి జిల్లా కలెక్టర్ వరకు వివిధ రంగాలలో అధికారులను వారు దేశానికి, సమాజానికి చేసే సేవలను వర్ణించి , దేశ ప్రజలందరికీ కావలసిన ఆహారమును అందించి దేశానికి వెన్నెముకగా నిలుస్తున్న రైతును వారి త్యాగనిరతి గురించి విద్యార్థి లోకానికి తెలిపే విధంగా ఉపాధ్యాయులు విద్యార్థులను తయారు చేసి అనుకరింప చేశారు. ఈ సందర్భంగా టివిఆర్ విద్యాసంస్థల మేనేజింగ్ డైరెక్టర్ వంశీకృష్ణారెడ్డి మాట్లాడుతూ కాలానుగుణంగా సమాజంలో మార్పులతో పాటు సమాజానికి సేవనందించే గొప్ప వారి గురించి చిన్నారులకు వివరించడమే మా బోధనా విధానం ప్రత్యేకత అని తెలిపారు. ఆకర్షణీయమైన వేషధారణలో చిన్నారులను తీర్చిదిద్దిన అధ్యాపక బృందాన్ని అభినందించారు. విద్యార్థులను చైతన్యవంతులుగా చేసిన అధ్యాపక బృందంలో టి విఆర్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మన్ టి కోటి రెడ్డి, అకాడమిక్ డైరెక్టర్ దీప్తి రెడ్డి, అధ్యాపక బృందాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ ఎం జయరాజ్ , అధ్యాపక బృందం విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# వినాయక నిమజ్జనం శాంతియుతంగా నిర్వహించుకోవాలి

### ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి



**అల్వాల్, సెప్టెంబర్ 3(నినాదం):** వినాయక నిమజ్జాని శాంతియుతంగా నిర్వహించుకోవాలని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అల్వాల్, మచ్చ బొల్లారం డివిజన్లలో గణేష్ మండపాలను సందర్శించి తన వంతుఆర్థిక సహాయంగా అందజేశారు. మచ్చ బొల్లారం డివిజన్ లో శ్రీ సాయి సూర్య లోటస్ పాడ్ కాలనీ గణేష్ ఉత్సవ్ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన విగ్నేశ్వరుని దర్శించుకున్న ఎమ్మెల్యే శ్రీ మర్రి రాజశేఖర్ రెడ్డి గణేష్ మండపాలను సందర్శించి ప్రత్యేక పూజలలో పాల్గొన్నారు. అనంతరం గణేష్ నిమజ్జనం కార్యక్రమంలో భాగంగా ఆ గణనాథుని ఆశీస్సులు పొందుతూ, రాష్ట్ర ప్రజలు సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలనే ఆకాంక్షను వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అల్వాల్ మచ్చ బొల్లారం డివిజన్ల బిఆర్ఎస్ సీనియర్ నాయకులు. కార్యకర్తలు పాల్గొన్నారు. మండపాలు ఏర్పాటు చేసిన యువత సంఘాల సభ్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యువతలోని ఉత్సాహాన్ని అభినందిస్తూ, అందరి సమష్టి సహకారంతో సమాజం అభివృద్ధి చెందుతుందన్నారు. ప్రజల శ్రేయస్సు కోసం నిరంతరం కృషి చేస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో నరేందర్ రెడ్డి, ప్రశాంత్ రెడ్డి, కాలనీ సంక్షేమ సభ్యులు మహిళలు పాల్గొన్నారు.

## యువత స్వయంకృషితో ఎదగాలి

### మాజీ జెడ్పిటిసి దశరథ్ నాయక్




**మహేశ్వరం సెప్టెంబర్ 3 (నినాదం):** యువత స్వయం కృషితో ఎదగాలని రాధాకృష్ణ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ మాజీ జెడ్పిటిసి, లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు జర్పుల దశరథ్ నాయక్ అన్నారు. యువత ఒకరిపై ఆధారపడకుండా స్వయంకృషితో ఎదిగినప్పుడే దేశం అభివృద్ధిలో పయనిస్తుందని తెలిపారు. ఉన్నత విద్యను అభ్యసించి ఉద్యోగాలు రాలేదని నిరాశ చెందకుండా తమలో ఉన్న ప్రతిభను వెలికి తీసి స్వయంకృషితో ఎదగాలని అన్నారు. బుధవారం మండలంలోని కడ్తాల్ గ్రామంలో శారద చందర్ నూతనంగా ఏర్పాటు చేసిన ఇరానీ టీ స్టాల్ ను దశరథ్ నాయక్ చేతుల మీదుగా ప్రారంభించారు. ఎవరి మీద ఆధారపడకుండా స్వయంకృషితో వ్యాపారం ప్రారంభించిన సందర్భంగా శారద చందర్ దంపతులను శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు భిక్య నాయక్ డైరెక్టర్ సేవ్య నాయక్ మాజీ సర్పంచ్ హరిచంద్ నాయకులు పాండు లక్ పతి రామచందర్ హరియా శ్రీను లక్ష్మణ్ కోటియా మహేష్ నరేష్ మల్లేష్ శంకర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### బాలాజీ వెంకటేశ్వర స్వామి ఆలయ పునరుద్ధరణ కమిటీ నియామకం



**అల్వాల్, సెప్టెంబర్ 3 (నినాదం):** బాలాజీ వెంకటేశ్వర స్వామి ఆలయం పునరుద్ధరణ( రినొవేషన్) కమిటీ సభ్యులుగా 12 మంది సభ్యులకు నియామక పత్రాలు అందజేశారు. దేవాదాయ శాఖ ఇన్స్పెక్టర్ కె మోహన్ రెడ్డి, ఆలయ వంశపారంపర్య చైర్మన్ రాజా సంజయ్ గోపాల్ సైచర్ మరియు కార్య నిర్వహణ అధికారి వీరేశం చేతుల మీదుగా అందజేశారు. నియామక పత్రాలు స్వీకరించిన వారిలో రామచంద్ర రావు, వెంకటరామిరెడ్డి , చెట్ల రవి శ్రీనివాస్ గౌడ్, వెంకటేష్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్ ,శేఖర్ , బాలకృష్ణ, నిమ్మ సుమతి రెడ్డి, విజయలక్ష్మి, శారద ఉన్నారు.

### వినాయకుడికి బుల్లితెర నటుల ప్రత్యేకపూజలు



**అల్వాల్, సెప్టెంబర్ 3 (నినాదం):** అల్వాల్ డివిజన్ పరిధిలోమెగా యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణేష్ మండపంలో వినాయకుడికి బుల్లితెర నటులు ప్రత్యేక పూజలు చేశారు. వినాయక మంటప నిర్వాహకులు సతీష్ బుల్లితెర నటులుశ్రీధర్ బాబు వాసుదేవరావు రాజశేఖర్ లకు శాలువాతో ఘనంగా సన్మానించి సత్కరించారు. ఈ కార్యక్రమంలోసతీష్, వెంకటేష్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## ఉదయ్ భాస్కర్‌కు నివాళులు



**వికారాబాద్, సెప్టెంబర్ 3 (నినాదం) :** వికారాబాద్ పరిధిలోని మోమిన్ పేట మండల కేంద్రానికి చెందిన సీనియర్ దళిత నాయకుడు ఉదయ్ బాస్కర్ ఆకాల మృతి పట్ల స్పందించిన మాజీ మంత్రి ఏ చంద్రశేఖర్ మోమిన్ పేట భాస్కర్ ఇంటికి వెళ్ళి బాస్కర్ మృతదేహానికి నివాళ్ళు అర్పించారు. దళిత నాయకుడు ఉదయ్ అనరోగ్యంతో బాధపడుతూ మంగళవారం రాత్రి మృతి చెందారు. ఈ సందర్భంగా భాస్కర్ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.. ఈ కార్యక్రమంలో మాజీ చైర్మన్ నర్సింలు గుప్త గారు మాజీ జెడ్పిటిసి విజయ్ కుమార్ గారు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సౌకర్యాలు కల్పించే బాధ్యత మాది.. చదివే బాధ్యత మీది

### గురుకుల విద్యార్థులతో మేడ్చల్ మల్కాజిగిరి కలెక్టర్ మను చౌదరి



**మేడ్చల్ మల్కాజిగిరి ప్రతినిధి, సెప్టెంబర్3,(నినాదం):** మీకు కావలసిన ఆట వస్తువులు బుక్స్ మౌలిక వసతులు అన్ని కల్పిస్తామని బాగా చదువుకొని ఉన్నత స్థానాలకు చేరుకోవాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి విద్యార్థులతో అన్నారు. బుధవారం కీసర మండలంలోని తెలంగాణ రెసిడెన్షియల్ స్కూల్ జూనియర్ కాలేజ్ బాలుర ను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ తరగతి గదిలోని విద్యార్థులతో ముచ్చటిస్తూ విద్యార్థులకు ఏమేమి కావాలని అడగగా విద్యార్థులు స్పందిస్తూ తాగునీరు సరిపడే అన్ని వాడుకునే నీరు లైబ్రరీలో బుక్స్ స్పోర్ట్స్ ఎక్విప్మెంట్ సరిపడా బిట్స్ కావాలని విద్యార్థులు కోరగా కలెక్టర్ స్పందిస్తూ అన్ని ఇస్తామని విద్యార్థులకు తెలిపారు . రెసిడెన్షియల్ స్కూల్లో మొత్తము ఎంత మంది విద్యార్థులు ఉన్నారని, పాత భవనంలో వర్షం నీరు రావడం గోడలు నమ్ముగా ఉండడం పరిశీలించిన కలెక్టర్ అదనపు గదుల కోసం ప్రతిపాదనలు పంపాలని ప్రిన్సిపల్ కు సూచించారు. కిచెన్ లో కోతుల బెడద ఎక్కువగా ఉన్నందున గ్రిల్స్ డోర్స్ కావాలని ప్రిన్సిపల్ తెలుపగా కలెక్టర్ స్పందిస్తూ గ్రిల్స్ డోర్స్ ఏర్పాటు చేస్తామని అన్నారు రైఫిల్ షూటింగ్ రూమ్ కిచెన్ స్టోర్ అన్ని గదులు కలియతిరిగి కలెక్టర్ పరిశీలించారు మెనూ ప్రకారం భోజనం అందిస్తున్నారని అడిగి తెలుసుకున్నారు సిద్ధంగా ఉన్న భోజనాన్ని కలెక్టర్ రుచి చూశారు. ఈ కార్యక్రమంలో డీఈవో విజయ కుమారి కీసర ఎమ్మార్వో అశోక్ ప్రిన్సిపల్ నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

# నానో యూరియా, డీఏపిలతో అధిక దిగుబడులు

### పర్యావరణానికి మేలు, రైతులకు లాభదాయకం



**కొడంగల్, సెప్టెంబర్,03(నినాదం):** ప్రతి సంవత్సరం యూరియా కొరతతో రైతులు తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఈ తరుణంలో వారికి ఉపశమానం పొందడానికి నానో టెక్నాలజీ ఆధారిత యూరియా డిఏపి లు ఎంతగానో దోహదపడుతుందని బొంరాస్ పేట్ మండల వ్యవసాయ అధికారి పోలప్ప అన్నారు. మండలం లోని ఫర్టిలైజర్ దుకాణం లో రైతుల తో మాట్లాడుతూ నానో యూరియా డిఏపి లపై అవగాహన కల్పించారు. రైతులు నానో యూరియా డిఏపీలు వాడి పంటల్లో అధిక దిగుబడి సాధించాలి, నానో యూరియా,డి ఏ పి లు పంటలకు పోషకాలను సమర్థవంతంగా అందించే నానో టెక్నాలజీ ఆధారిత ఎరువులు, ఇవి సాంప్రదాయ యురియా మరియు డిఏపి లతో పోలిస్తే తక్కువ మోతాదులో ఉపయోగించి పంట అధిక దిగుబడితో రైతులకు లాభదాయకమన్నారు. ముఖ్యంగా ఈ నానో ఎరువులు పర్యావరణ కాలుష్యాన్ని తగ్గించడానికి సహాయపడుతాయన్నారు. నానో యూరియా ద్వారా పంట ఉత్పాదకత 8 శాతం వరకు పెరిగే అవకాశం ఉంది, ప్రధానంగా మొక్కలకు నత్రజని అందిస్తూ మొక్కల పెరుగుదలతో పాటు ఆకుల అభివృద్ధి కి తోడ్పడుతుంది. ఈ నానో యూరియా సాంప్రదాయ యూరియా లాగా కాకుండా నేల ఆరోగ్యాన్ని, నేల యొక్క పిహెచ్ ని ప్రభావితం చేయకుండా నెలలో ఉండే సూక్ష్మజీవులు పెరుగుదలకు సహాయపడుతుందన్నారు. ఎకరా విస్తీర్ణానికి 500 మి.లీ.నానో యూరియా, లీటర్ నీటికి 2-4 మి.లీ. కలిపి పంట పెరుగుదల సమయంలో నాప్సాక్స్ స్ప్రేయర్, బూమ్స్ స్ప్రేయర్, పవర్ స్ప్రేయర్ లేదా డ్రోన్ ద్వారా పిచికారి చేయాలి. నానో డి ఏ పి, భాస్వరం, నత్రజని రెండిటిని అందించడం ద్వారా పంటలకు సమతుల్య పోషకాహారం లభించేలా చేస్తుంది. ముఖ్యంగా వివిధ రకాల పంట పొలాల కు నానో యూరియా డిఏపిల తగిన మోతాదులో పిచికారి చేసి అధిక దిగుబడును సాధించాలని రైతులకు సూచించారు.

# ఘనంగా వినాయక నిమజ్జనోత్సవం



**అల్వాల్, సెప్టెంబర్ 3 (నినాదం):** అల్వాల్ డివిజన్ పరిధిలోనిఓల్డ్ అల్వాల్ జ్యోతి నగర్‌లోని శ్రీ సాయి రుక్మిణి అపార్ట్‌మెంట్ వినాయక చవితి పర్వదినం పురస్కరించుకొని వినాయక మండపం వద్ద నిర్వహించిన పూజ కార్యక్రమాలలో ఉత్సవాలు ఘనంగా జరిగాయి. పండుగ వేడుకల్లో భాగంగా అపార్ట్‌మెంట్ వాసులు సమిష్టిగా గణపతి నవరాత్రులను ఘనంగా జరుపుకున్నారు. గణేష్ నిమజ్జనం కార్యక్రమం ఉత్సాహంగా జరిగింది. పిల్లలు, పెద్దలు కలిసి భక్తిగీతాలు పాడుతూ, నినాదాలు చేస్తూ నిమజ్జన శోభాయాత్రలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అపార్ట్‌మెంట్ నివాసులు అందరూ కలసి పాల్గొని పండుగ ఆనందాన్ని పంచుకున్నారు. స్థానికులు మాట్లాడుతూ ఇలాంటి పండుగలు అందరినీ ఒకే కుటుంబంలా కలిపి జరుపుకోవాలని పిల్లలు కూడా సాంస్కృతిక సంప్రదాయాలను నేర్చుకుంటారు అని తెలిపారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన
# కేడీసీసీ బ్యాంక్ వైస్ చైర్మన్ పింగిళి రమేష్



జమ్మికుంట, సెప్టెంబర్ 3 (నినాదం): జమ్మికుంట పట్టణంలోని వినాయక గార్డెన్ లో దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ వ్యక్తిగత ఫోటో గ్రాఫర్ అనిల్ స్పందన ల రిసెప్షన్ కార్యక్రమంలో పాల్గొని నూతన వధూ వరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ, ఆ నవ దంపతులు నిండు నూరేళ్లు సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో జీవించాలని వారికి ఆ భగవంతుడు ఆశీస్సులు ఎప్పుడూ అండగా ఉండాలని ఈ కార్యక్రమంలో జవ్వాజి చిరంజీవి,బి ఆర్ ఎస్ హుజూరాబాద్ నియోజకవర్గ ఇంచార్జీ జేకే,రాపర్తి అఖిల్,దబ్బెట రాజు, కొడం రాజు,జోడు కుమార్,నాగరాజు తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ నిమజ్జన పనులు
# పరిశీలించిన సుడా చైర్మన్ నరేందర్ రెడ్డి



కరీంనగర్, సెప్టెంబర్ 3(నినాదం): గణేష్ విగ్రహాలు నిమజ్జనానికై తరలి వెళ్తున్న క్రమంలో రోడ్డులల్లో గుంతలు పూడ్చడానికి వివిధ నిమజ్జన ప్రాంతాలలో చదును చేసి మొరం మరియు డస్ట్ పోయడానికి సిసి రోడ్డు లలో కూడా గుంతలు పూడ్చడానికి మున్సిపల్ సాధారణ నిధులనుండి అత్యవసరంగా టెండర్లు పిలిచి కేటాయించిన 60 లక్షల డెబ్బై అయిదువేల రూపాయల పనులు త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి కోరారు.విద్యానగర్ శ్రీరాంనగర్ కాలనీలో జరుగుతున్న పనులను పరిశీలించారు. సమయం తక్కువ ఉన్నందున రాత్రి పగలు అని చూడకుండా వెంటనే పూర్తి చేయాలని పనులు దక్కించుకున్న కాంట్రాక్టర్లను ఫోన్ ద్వారా పురమాయించారు.

## వాలీబాల్ ఛాంపియన్షిప్ పోటీల్లో
# పారమిత విద్యార్థుల హవా



కరీంనగర్, సెప్టెంబర్ 3(నినాదం):అర్బన్ పాఠశాల క్రీడా సమాఖ్య ఆద్వర్యంలో స్థానిక ప్రభుత్వ పాఠశాల సప్తగిరి కాలనీ లో జరిగిన 69 వ కరీంనగర్ అర్బన్ మండల అండర్-14, అండర్-17 బాలుర వాలీబాల్ ఛాంపి యన్ షిప్ పోటీలలో 50 పాఠశాలలు పాల్గొన గా స్థానిక పద్మనగర్ పారమిత హెరిటేజ్ పాఠశాలకు చెందిన విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి మొదటి స్థానం సాధించిఛాం పియన్షిప్ ను కైవసం చేసుకున్నట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోపీకృష్ణ తెలిపారు. ఈ ఛాంపియన్షిప్ సాధించిన విద్యార్థులను పాఠశాల చైర్మన్ డా ఇ. ప్రసాదరావు, డైరెక్టర్స్ ప్రసూన, అనూకర్ రావు, రశ్మిత, రాకేశ్, వియుయం.ప్రసాద్, టియస్.వి.రమణ, కె.హన్మంతరావు, ప్రధానోపాధ్యాయుడు గోపీకృష్ణ, సమన్వయ కర్తలు రవీంద్రపాత్రో, నాగరాజు, రాము, భవానీ ,వ్యాయామ ఉపాధ్యాయులు యస్. రాజు, కె.గౌతమ్ , జె శ్రీనివాస్ లు ప్రత్యేకంగా అభినందించారు.

## తుమ్మేటి వర్ధంతి సందర్భంగా శివాలయంలో అన్నదానం



జమ్మికుంట, సెప్టెంబర్ 3 (నినాదం): దివంగత నేత కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు తుమ్మేటి సమ్మిరెడ్డి ప్రథమ వర్ధంతి సందర్భంగా జమ్మి కుంట తాజా మాజీ కౌన్సిలర్ దిడ్డి రామ్మోహన్ పట్టణంలోని శివాలయంలో మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. మహా అన్నదాన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు సుంకరి రమేష్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పొన్నగంటి మల్లయ్య మహమ్మద్ సలీం చిన్నింటి నాగేంద్ర జిల్లా నాయకులు సాయిని రవి పాల్గొని అన్నప్రసాద వితరణ చేశారు. అనంతరం శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, జమ్మికుంట మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ తుమ్మేటి సమ్మిరెడ్డి గుండెపోటుతో మృతి చెంది నేటికీ సంవత్సరం పూర్తయిందని వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆ మహా శివుడి ఆలయంలో ప్రత్యేక పూజలు చేయడం జరిగిందని అనంతరం సుమారు 200 మంది అన్నపూర్ణ సేవా సమితి ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మద్దమల్ల రవితో పాటు నేతలు పాల్గొన్నారు.

## తెలంగాణ ప్రజలను దోచుకొని
# కుట్రలు చేసింది కల్వకుంట్ల కుటుంబమే

### పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు తిరుమల గంగాధర్, మండల అధ్యక్షులు కొంతం రాజం



జగిత్యాల, సెప్టెంబర్ 3 (నినాదం): అభివృద్ధి పేరుతో అవినీతి, అక్రమాలకు తెరతీసి తెలంగాణ రాష్ట్ర ప్రజలను దోచుకొని దాచుకొని కల్వకుంట చేసింది కల్వకుంట్ల కుటుంబమేనని కోరుట్ల పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు తిరుమల గంగాధర్, మండల అధ్యక్షులు కొంతం రాజం ధ్వజమెత్తారు. కోరుట్ల పట్టణంలో బుధవారం పట్టణ, మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో కోరుట్ల పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు తిరుమల గంగాధర్, మండల అధ్యక్షులు కొంతం రాజం మాట్లాడుతూ కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా లక్ష కోట్లు తెలంగాణ రాష్ట్ర ప్రజల ధనాన్ని దోచుకున్నది కల్వకుంట్ల కుటుంబమేనని అన్నారు. ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసిందే కాకుండా దొంగ తనం చేసిన నేరస్తుడే దొంగ దొంగ అని అరిచినట్టుగా టీఆర్ఎస్ నాయకులు ధర్నాలు చేయడం సిగ్గుచేటని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు లో జరిగిన అవినీతి బయటకు వస్తే స్థానిక ఎమ్మెల్యే తండ్రి మాజీ ఎమ్మెల్యే 100 కోట్ల మేర కాళేశ్వరం ప్రాజెక్టులో కాంట్రాక్ట్ బినామీలకి ఇచ్చి అవినీతికి పాల్పడిన విషయం బయటకు వస్తుందని, ధర్నాలకు పాల్పడుతున్నారని అన్నారు. కాళేశ్వరంలో పెద్ద ఎత్తున అవినీతి జరిగిందని,మీ నాయకుడు కేసీఆర్ బిడ్డ కవిత చెప్పిన విషయం మర్చిపోయి ,కోరుట్ల లో ధర్నా చేయడం విడ్డూరం అని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులో అవినీతి జరగలేనప్పుడు సిబిఐ విచారణ ఆదేశిస్తే మీకు వచ్చిన ఇబ్బంది ఏమిటని ప్రశ్నించారు...ఈ కార్యక్రమంలో కోరుట్ల కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు తిరుమల గంగాధర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కొంతం రాజం,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెరుమాళ్ళ సత్యనారాయణ,కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మ్యకల నర్సయ్య,కోరుట్ల నియోజక వర్గ యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు ఏలేటి మహిపాల్ రెడ్డి,కోరుట్ల మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇంద్రాల హరీష్,వెంకటేశ్వర స్వామి దేవస్థానం డైరెక్టర్ చికివేరి విజయ్,కోరుట్ల మండల యూత్ కాంగ్రెస్ మాజీ ఉప అధ్యక్షుడు సైదు గంగాధర్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సుధవేణి రవి,తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల బంగారు భవిష్యత్‌కు బాట వేయండి

**ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు**
**ఉపాధ్యాయుల సేవను వెలకట్టలేం**
**పాఠశాల విద్యలో జిల్లా ఆదర్శంగా నిలవాలి**
**జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**



కరీంనగర్, సెప్టెంబర్ 3(నినాదం) : విద్యారంగంలో ఉపాధ్యాయుల సేవలు వెలకట్టలేనివని, అవకాశాన్ని వినియోగించుకొని విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సూచించారు. పాఠశాల విద్యాశాఖ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఆడిటోరియంలో ముందస్తుగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. జిల్లాస్థాయి ఉత్తమ ఉపాధ్యాయుల అవార్డులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమానికి హాజరైన జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ, ఉపాధ్యాయులు తల్లి లాంటి వారని, వారు పిల్లలను ఆదరించి చక్కటి విద్యాబుద్ధులు నేర్పాలని అన్నారు. చాలామంది పేద, మధ్యతరగతి విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలకు వస్తారని, వారికి సేవ చేసే అవకాశాన్ని వినియోగించుకోవాలని అన్నారు. వేలాదిమంది భవిష్యత్తును సన్మార్గంలో నడిపే అవకాశం ఉపాధ్యాయులకు ఉందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు గ్రామాలలో ఇంటింటికి వెళ్లి పాఠశాలల్లో తమ పిల్లల విద్యా విషయాలను వివరించాలని, తద్వారా హాజరు శాతాన్ని మరింతగా పెంచుకోవచ్చని అన్నారు. ఉపాధ్యాయులు 100% పాఠశాలకు హాజరైతే విద్యార్థుల హాజరు కూడా అదేవిధంగా నమోదవుతుందని అన్నారు. పాఠశాల విద్యలో జిల్లాను రాష్ట్రంలోనే ఆదర్శంగా నిలపాలని కోరారు. అవార్డు స్వీకరించిన వారు మాత్రమే కాకుండా చాలామంది ఉపాధ్యాయులు తమ సేవలను గోప్యంగా అందిస్తున్నారని అన్నారు. వారందరికీ అభినందనలు తెలిపారు. అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే మాట్లాడుతూ పాఠశాల స్థాయిలో ఉపాధ్యాయులు విద్యార్థులను గమనిస్తూ ఉండాలని, వారు ఎలాంటి ఒత్తిళ్లకు లోనవ్వకుండా చూసుకోవాలని అన్నారు. చెడు అలవాట్ల బారిన పడకుండా సంరక్షించాలని సూచించారు. విద్యార్థులను తల్లిలా ఆదరిస్తూ సన్మార్గంలో నడిపించాలని అన్నారు.అనంతరం ప్రభుత్వ పాఠశాలలకు చెందిన 43 మంది ఉపాధ్యాయులకు, ప్రైవేట్ పాఠశాలలకు చెందిన 17 మంది ఉపాధ్యాయులకు ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాలు అందజేశారు. రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులను సత్కరించారు. గత విద్యా సంవత్సరం 10వ తరగతిలో నూరు శాతం ఫలితాలు సాధించిన 95 ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు గోడ గడియారాలను బహుమతులుగా అందజేశారు. జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సృజనాత్మకతతో ఈ గడియారంలో పాఠశాల విద్యలో అవలంబించాల్సిన 12 అంశాలను సూచికలుగా పొందుపరిచి రూపొందించారు. అనంతరం ప్రభుత్వ పాఠశాలల్లో ఇటీవల ప్రవేశపెట్టిన లాంగ్వేజ్ లాంతర్న్ ఇంగ్లీష్, హిందీ, తెలుగు క్లబ్ కు సంబంధించిన లోగోను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మానకొండూరు శాసనసభ్యులు కవ్వంపల్లి సత్యనారాయణ, జిల్లా విద్యాధికారి చైతన్య జైనీ, విద్యాశాఖ కోఆర్డినేటర్లు అశోక్ రెడ్డి, మిల్కూరి శ్రీనివాస్, ఆంజనేయులు, కృపారాణి, జిల్లా సైన్స్ అధికారి జైపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పీఆర్టీయు నూతన కార్యవర్గం ఎన్నిక





వెల్గటూర్,సెప్టెంబర్3 (నినాదం): వెల్గటూర్ మండల పిఆర్టియు (ప్రోగ్రెసివ్ వ్ రికగ్నైజ్డ్ టీచర్స్ యూనియన్) నూతన కార్యవర్గాన్ని బుధవారం ఎన్నుకున్నారు. పీఆర్టీయూ మండల అధ్యక్షుడిగా కొన సాగుతున్న చింతపండు నర్సింగం ఇటీవలే పదవీ విరమణ పొందాడు. అలాగే ఇతర కార్యవర్గ సభ్యులు పదోన్నతులు,బదిలీలపై వేరే స్థానాలకు వెళ్లడంతో మండల నూతన కార్యవర్గాన్ని బుధవారం ఎన్నుకున్నారు.పి ఆర్ టి యు నూతన అధ్యక్షుడిగా మందాడి శ్రీధర్ రెడ్డి ప్రధాన కార్యదర్శి మేక శ్రీనివాస్ మండల ఆర్గనైజింగ్ కార్యదర్శి గాదామెర ప్రమోద్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు గా వడ్లకొండ నాగయ్య ,జిల్లా కార్యదర్శిగా ముద్దసాని జయాకర్ లను నియమిస్తున్నట్లు పి ఆర్ టి యు జగిత్యాల జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బోయిన్పల్లి ఆనందరావు,యాళ్ళ అమర్నాథ్ రెడ్డి లు ప్రకటించారు.ఈ సందర్భంగా నూతన కార్యవర్గానికి వారు అభినందనలు తెలియజేశారు.

## చేతగాని కాంగ్రెస్ ప్రభుత్వం అంటూ..
# సీఎం రేవంత్ రెడ్డి శవయాత్ర నిర్వహించిన ఏబీవీపీ



హుస్నాబాద్ సెప్టెంబర్ 3 నినాదం. :అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఏబీవీపీ గజ్వేల్ శాఖ ఆధ్వర్యంలో రాష్ట్ర శాఖ పిలుపుమేరకు పెండింగ్లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్ బకాయిలు విడుదల చేయడం చేతగాని కాంగ్రెస్ ప్రభుత్వం అంటూ రేవంత్ రెడ్డి శివయాత్రను స్థానిక గుర్రం బొమ్మ చౌరస్తా నుండి అంబేద్కర్ కూడలి వరకు నిర్వహించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేసిన ఏబీవీపీ. ఈ సందర్భంగా ఏబీవీపీ సిద్దిపేట జిల్లా కన్వీనర్ సావుల ఆదిత్య మాట్లాడుతూ ఎన్నికలకు ముందు పెండింగ్ లో ఉన్న 8200 కోట్ల ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్ బకాయిలను విడుదల చేస్తామని గొప్పలు చెప్పి గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 21 నెలలు గడుస్తున్నా కనీసం రాష్ట్రంలో విద్యాశాఖకు విద్యాశాఖ మంత్రి నియమించకుండా విద్యాశాఖను స్వయంగా నేనే చూస్తున్నాను అని గొప్పలు చెప్పుకునే సీఎం రేవంత్ రెడ్డి గారు నీకు పేద, మధ్యతరగతి విద్యార్థులు కనబడడం లేదా, గత ఆరు సంవత్సరాలుగా స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ విడుదల కాకపోవడంతో వేలాది మంది పేద మధ్యతరగతి బడుగు బలహీన వర్గాల విద్యార్థులు ఉన్నత చదువులు చదవలేక కళాశాలలో ఫీజులు కట్టలేక అనేకమంది పేద మధ్యతరగతి విద్యార్థులు విద్యకు దూరమవుతున్నటువంటి దుస్థితి, చదువు పూర్తి అయినటువంటి విద్యార్థులు రియంబర్స్మెంట్ రాక ఫీజులు కట్టలేక కనీసం చదివిన సర్టిఫికెట్లు తీసుకోకుండా విద్యార్థులు అరాకొరా పనులు చేసుకుంటున్న దుస్థితి ఈ రాష్ట్రంలో నెలకొన్నది మరోపక్క 21 నెలల కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో ప్రభుత్వ సంక్షేమ హాస్టల్స్ మరియు కేజీవీబీలు, గురుకులాలు, ప్రభుత్వ పాఠశాలలో నిత్యం ఫుడ్ పాయిజన్ ఘటనలతో ఇప్పటికే 106 మంది విద్యార్థులు ప్రాణాలు కోల్పోయిన దౌర్భాగ్యమైన పరిస్థితులు, విద్యార్థుల ప్రాణాలు పోతున్న లెక్కచేయని చేతగాని కాంగ్రెస్ ప్రభుత్వ సీఎం రేవంత్ రెడ్డి గారు వెంటనే రాజీనామా చేయాలని లేదా పెండింగ్ లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ బకాయిలను విడుదల చేసి ప్రభుత్వ వైఫల్యం వల్ల సంక్షేమ హాస్టల్ లో చనిపోయిన విద్యార్థుల కుటుంబాలకు న్యాయం చేసి విద్యావ్యవస్థను పూర్తిగా పటిష్టంగా రూపుదిద్దాలని డిమాండ్ చేశారు లేనియెడల రానున్న రోజుల్లో రాష్ట్రంలో ఎక్కడికక్కడ కాంగ్రెస్ మంత్రులను ఎమ్మెల్యేలను అడ్డుకుంటామని హెచ్చరించారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మహేందర్, నగర సంయుక్త కార్యదర్శి కళ్యాణ్, కళాశాల కార్యదర్శులు గురు, సుజిత్, కౌశిక్, అభిచరణ్, రాకేష్, సంధ్య, లలిత విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## అమ్మ పేరున
## మొక్కలు నాటుదాం



వెల్గటూర్, సెప్టెంబర్3(నినాదం): వెల్గటూర్ ఉమ్మడి మండలంలో వన మహోత్సవం కార్యక్రమం ఘనంగా ప్రారంభమైంది.వనమహోత్సవంలో భాగంగా కిషన్ రావు పేట గ్రామంలోని ప్రాథమిక ఉన్నత పాఠశాలలో ఏక్ పెడ్ మాకే నామ్ అన్న నినాదంతో ఉపాధ్యాయులు విద్యార్థులచే పాఠశాల ఆవరణలో గల ప్రదేశంలో వివిధ రకాల పూల మొక్కలు,పండ్ల మొక్కలు విద్యార్థులచే నాటించారు.కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటిన ఫోటోలను ఆన్లైన్లో అప్లోడ్ చేయడంతో విద్యార్థి పేరు,తల్లి పేరుతో ఏక్ పెడ్ మాకే నామ్ సర్టిఫికెట్ ఆఫ్ పార్టిసిపేషన్ తో సర్టిఫికెట్ పొందారు.కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు నర్మల గంగన్న ఉపాధ్యాయులు జి మునీంద్ర, సిహెచ్ వనిత ,ఎం శిరీష ,పి జమున, బి భవాని, జై జై సింగ్,విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## 'న్యూ మిలీనియం' ఉపాధ్యాయుడికి దక్కిన అరుదైన గౌరవం

**ఉత్తమ ప్రైవేట్ ఉపాధ్యాయుడిగా ఎన్నిక**
**కలెక్టర్ చేతుల మీదుగా జ్ఞాపికను**
**అందుకున్న కంది శ్రీధర్ రెడ్డి**
**శ్రీధర్ రెడ్డిని అభినందించిన పాఠశాల**
**చైర్మన్ ముసిపట్ల తిరుపతిరెడ్డి**



జమ్మికుంట, సెప్టెంబర్ 3 (నినాదం):జమ్మికుంట పట్టణంలోని న్యూ మిలీనియం స్కూల్ ఉపాధ్యాయుడు కంది శ్రీధర్ రెడ్డికి అరుదైన గౌరవం లభించింది. రాష్ట్ర ప్రభుత్వం ప్రతి సంవత్సరం అందించే ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుల్లో భాగంగా ప్రైవేట్ పాఠశాల నుండి ఉత్తమ ఉపాధ్యాయుడుగా సాంఘిక శాస్త్రం బోధించే కంది శ్రీధర్ రెడ్డికి దక్కింది. ఈ అవార్డును బుధవారం కలెక్టర్ ఆడిటోరియంలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి డీఈవో చేతుల మీదుగా శ్రీధర్ రెడ్డి జ్ఞాపికను అందుకున్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయుడు శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ, ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎన్నిక కావడం చాలా సంతోషంగా ఉందని ఈ ఉత్తమ ఉపాధ్యాయుడి అవార్డుతో నాపై మరింత బాధ్యత పెరిగిందని భవిష్యత్తులో మరింత క్రమశిక్షణతో బాధ్యతతో విద్యార్థులకు విద్యాబోధన అందిస్తానని ఈ అవార్డు రావడానికి సహకరించిన న్యూ మిలీనియం స్కూల్ యజమాన్యానికి కృతజ్ఞతలు తెలుపుతున్నానని అన్నారు.

**శ్రీధర్ రెడ్డి ని అభినందించిన పాఠశాల చైర్మన్ తిరుపతి రెడ్డి..**

జమ్మికుంట మండలం లోని ప్రైవేట్ పాఠశాలలో విద్యాబోధన చేస్తున్న ఉపాధ్యాయులకు ప్రభుత్వం అందించే ఉత్తమ ఉపాధ్యాయుడి అవార్డుకు న్యూ మిలీనియం స్కూల్ ఉపాధ్యాయుడైన కంది శ్రీధర్ రెడ్డి ఎంపిక కావడం మా పాఠశాలకు మాకు గర్వంగా ఉందని తిరుపతిరెడ్డి తెలిపారు. ఇప్పటికే క్రమశిక్షణతో కూడిన విద్యను న్యూ మిలీనియం పాఠశాలలో అందిస్తున్నామని మా శ్రమకు గుర్తింపుగా మా పాఠశాలలో పనిచేసే ఉపాధ్యాయుడికి ఉత్తమ ఉపాధ్యాయుడిగా అవార్డు రావడం సంతోషంగా ఉందని ఈ సందర్భంగా శ్రీధర్ రెడ్డిని పాఠశాల చైర్మన్ తిరుపతిరెడ్డి అభినందించారు. భవిష్యత్తులో ఇదే ఉత్సాహంతో పనిచేస్తూ ముందుకు సాగాలని పిల్లలకు ఇంకా మెరుగైన విద్యను అందించాలని వారికి సూచించారు. శ్రీధర్ రెడ్డికి ఉత్తమ ఉపాధ్యాయుడి అవార్డు రావడం సంతోషంగా ఉందని వారికి శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు పాఠశాల ప్రిన్సిపాల్ పి విశ్వనాథ్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.

# వాసవి క్లబ్ ఆధ్వర్యంలో గురువులకు జర్నలిస్టులకు సన్మానం





జమ్మికుంట, సెప్టెంబర్ 3 (నినాదం) : వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ వ్యవస్థాపక అధ్యక్షుడు కె సి గుప్తా జయంతి సందర్భంగా సెప్టెంబర్ మొదటి వారంలో వివిధ సేవా కార్యక్రమాలను చేయడం జరుగుతుందని జమ్మికుంట వాసవి క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు అయితు రమేష్ గుడివాడ వెంకట సతీష్ లు ఒక ప్రకటన లో తెలిపారు. వాసవి క్లబ్ వారోత్సవాల్లో భాగంగా సెప్టెంబర్ ఒకటవ తేదీ నుండి 7వ తేదీ వరకు కేసి గుప్తా జయంతిని పురస్కరించుకొని వాసవి మాత ఆలయం లో ప్రత్యేక పూజలు చేయడం జరిగిందని నిరుపేద ఆర్యవైశ్య కుటుంబాలకు నిత్యావసర సరుకులు అందించడం జరిగిందని తెలిపారు. అందులో భాగంగా బుధవారం గురువులను జర్నలిస్టులను సన్మానించడం జరిగిందని ప్రభుత్వ ఉపాధ్యాయులుగా పని చేస్తున్న ఆకినపల్లి శ్రీనివాస్ అయిత సుధాకర్ లను ఘనంగా సన్మానించడం జరిగిందని వారు పేర్కొన్నారు. అలాగే జర్నలిస్టు లుగా పని చేస్తున్న వైశ్య కుటుంబానికి చెందిన అయిత రాధాకృష్ణ పెద్ది సంతోష్ కుమార్ కండెం వంశీ లను శాలువాతో ఘనంగా సత్కరించి వారికి బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జోనల్ చైర్మన్ సుద్దాల శ్రీనివాస్ జిల్లా బాధ్యులు వ్యాంసాని రమేష్ లు మాట్లాడుతూ, వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ వ్యవస్థాపక అధ్యక్షులు కేసి గుప్త జయంతిని పురస్కరించుకొని ప్రతి సంవత్సరం వివిధ సేవా కార్యక్రమాలు చేయడం జరుగుతుందని అందులో భాగంగానే సెప్టెంబర్ మొదటి వారంలో అన్ని రంగాల్లో ఉన్న వారిని సన్మానించడం ఆనవాయితీగా వస్తుందని అన్నారు. సమాజంలో ఎవరికి సేవ చేయాలన్న ముందు ఉండేది ఆర్యవైశ్యులే అని అలాంటి ఆర్యవైశ్యులు ఏకతాటిపై నిలబడి వాసవి క్లబ్ ద్వారా నిస్వార్థంగా సేవ చేస్తూ ఎంతోమందికి చేయూతను ఇస్తున్నారని తెలిపారు. నిస్వార్థంగా సేవ చేయడం ఒకవైశ్యులకే ఉంటుందని భవిష్యత్తులో కూడా వాసవి క్లబ్ ద్వారా మరిన్ని సేవా కార్యక్రమాలు చేయడానికి ప్రయత్నం చేస్తామని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట వాసవి క్లబ్ కోశాధికారి రేణిగుంట రాజు మాజీ అధ్యక్షులు గంప సురేందర్ సభ్యులు అల్లాడి వీరన్న అయితు గంగాధర్ రాధాకృష్ణ సంతోష్ కుమార్ వంశీకృష్ణ తోపాటు పలువురు వాసవి క్లబ్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# తుమ్మేటి సమ్మిరెడ్డికి ఘన నివాళులు

**ప్రథమ వర్ధంతి కార్యక్రమానికి**
**హాజరైన పలువురు ప్రముఖులు**





జమ్మికుంట, సెప్టెంబర్ 3 (నినాదం) : కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ దివంగత నేత తుమ్మేటి సమ్మిరెడ్డి ప్రథమ వర్ధంతి కార్యక్రమానికి పలువురు ప్రముఖులు హాజరై ఘన నివాళులు అర్పించారు. బుధవారం సమ్మిరెడ్డి నివాసంలో ఏర్పాటు చేసిన ప్రథమ వర్ధంతి కార్యక్రమానికి కాజీపేట ఏసిపి పింగళి ప్రశాంత్ రెడ్డి కరీంనగర్ జిల్లా కేడీసీసీ బ్యాంకు వైస్ చైర్మన్ పింగళి రమేష్ స్థానిక కాంగ్రెస్ నాయకులు సుంకరి రమేష్ పొన్నగంటి మల్లయ్య దిడ్డి రామ్మోహన్ మహిళా నేత పూదరి రేణుక శివకుమార్ గౌడ్ మైనార్టీ నాయకుడు మహమ్మద్ సజ్జు హాజరై ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, తుమ్మేటి సమ్మిరెడ్డి మృతి ఆ కుటుంబానికి తీరని లోటు అని రాజకీయంగా ఎదిగి సేవ చేయాల్సిన సమయంలో గుండెపోటుతో మృతి చెందడం బాధాకరమని ఆయన లేని లోటు కనబడుతుందని వారు అన్నారు. అందర్నీ ఎంతో ప్రేమగా పలకరించే సమ్మిరెడ్డి ఆకస్మిక మృతి బాధ కలిగించిందని ఒక మంచి నాయకుడిని కోల్పోయామని వారు అభిప్రాయపడ్డారు. అనంతరం సమ్మిరెడ్డి కుమారుడు ప్రవీణ్ రెడ్డికి తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు.

**గాంధీ చౌక్‌లో ఘనంగా వర్ధంతి వేడుకలు..**

జమ్మికుంట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు సుంకరి రమేష్ మహిళ పట్టణ అధ్యక్షురాలు పూదరి రేణుక శివకుమార్ గౌడ్ సీనియర్ నాయకులు పొన్నగంటి మల్లయ్య సాయిని రవి ఆధ్వర్యంలో చౌరస్తాలో తుమ్మేటి సమ్మిరెడ్డి చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రాజకీయాల్లో అంచెలంచెలుగా ఎదిగి ఎంతో మంది యువతకు ఆదర్శంగా నిలిచారని అలాంటి వ్యక్తి గుండెపోటుతో మృతి చెందడం బాధాకరమని ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుడిని మనస్ఫూర్తిగా ప్రార్థిస్తూ వారికి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పుల్యాల వినోద్ తోపాటు పలువురు కాంగ్రెస్ నేతలు పాల్గొన్నారు.

# యూరియా.. ఏదయా.?

## అనంతగిరి మండలం అమీనాబాద్‌లో క్యూలైన్లో రైతులు

### గంటల తరబడి నిలబడినా దొరకని యూరియా

### చేసేదేమీ లేక వెనుతిరుగుతున్న రైతులు

**కోదాడ, సెప్టెంబర్ 3(నినాదం):** యూరియా కోసం అన్నదాతలు పడుతున్న కష్టాలు అన్ని ఇన్ని కావు మంగళవారం అమీనాబాద్ సహకార సంఘం గోడం వద్ద పడిగాపులు కాసిన దొరకక రైతులు వెనిదిరిగి వెళ్లారు. బుధవారం తెల్లారింది మొదలు యూరియా కోసం పరుగులు పెడుతున్నారు. రైతులు వ్యవసాయ పనులన్నీ వదులుకొని కుటుంబ సమేతంగా వచ్చి చెప్పులు క్యూలో లైన్లో పెట్టి యూరియా కోసం నిలు చున్నారు. క్యూలైన్లో నిలుచున్న యూరియా దొరకడం కష్టంగా మారింది.అనంతగిరి మండల వ్యాప్తంగా యూరియా కోసం రైతులు పడుతున్న అవస్థలు వర్ణనాతీతం మండలంలోని రైతులు వేసిన పంటకు సరైన సమయంలో యూరియా అందకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఒకవైపు రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు యూరియా సమస్యను తీర్చుతా మంటూ పేర్కొంటున్నప్పటికీ రోజు రోజుకి యూరియా అందక రైతులు పడుతున్న బాధలు అన్ని



ఇన్ని కావు తెల్లవారుజాము నుంచి రైతులు యూరియా సరఫరా కేంద్రాల వద్ద వందలాదిగా బారులు తీరుతున్నారు. అనంతగిరి మండలం అమీనాబాద్ లోని యూరియా కోసం రైతులు నిలబడి అలసిపోయి చెప్పులను క్యూ లైన్‌లో పెట్టిన దుస్థితి ఏర్పడింది. ఇప్పటికైనా అధికారులు స్పందించి రైతులకు సకాలంలో యూరియా ను అందజేయాలని కోరుతున్నారు.

## టస్సార్ పట్టువస్త్రాలు వ్యాపారాల నిర్వహణకు

# చర్యలు తీసుకుంటాం





### సాన్ ఫ్రాన్సిస్కో దౌత్య కార్యాలయాల అధికారులు శ్రీకర్ రెడ్డి, అబ్బగాని రాము

### టస్సార్ పట్టు వస్త్రాలను పరిశీలించిన బృందం

**మహాదేవపూర్ సెప్టెంబర్ 3, (నినాదం):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రంలోని టస్సార్ కాలనీలో పట్టు వస్త్రాలు నేస్తున్న నేత కుటుంబాలను బుధవారం సాన్ ఫ్రాన్సిస్కో బృ నై దౌత్య కార్యాలయ అధికారులు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టస్సార్ పట్టు వస్త్రాలకు మార్కెటింగ్ సౌకర్యం కల్పనకు చర్యలు తీసుకోవాలని వారు అధికారుల కు సూచించారు. అలాగే హైదరాబాద్ శిల్పారామంలో పట్టు వస్త్రాలు విక్రయానికి అనువుగా స్టాల్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పట్టు వస్త్రాలను ఆన్లైన్ ద్వారా విక్రయించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఇక్కడ నేస్తున్న పట్టు వస్త్రాలను టెస్కో ద్వారా విక్రయ లకు అవకాశం కల్పిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా పట్టు గుడ్లు నుండి దారం తీస్తున్న తీరును, వస్త్రాలు నేస్తున్న విధానాన్ని ఎంతో ఆసక్తిగా వీక్షించి అభినందించారు. వ్యాపారం ఎలా ఉంటు ందని గొర్రె బాబును అడిగి తెలుసుకున్నారు. పట్టు వస్త్రాలకు మంచి డిమాండ్ ఉన్నదని అన్ని సమస్యలు అధిగమిస్తూ అవకాశాలను అందిపుచ్చుకుని వ్యాపార వేత్తలుగా ఎదగాలని వారు ఆకాంక్షించారు.

### చత్రపతి శివాజీ యూత్ గణేష్ ఉత్సవ కమిటీ 18వ వార్షికోత్సవం



**మిర్యాలగూడ సెప్టెంబర్3 (నినాదం):** శ్రీదేవి భూదేవి సమేత శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి వారి సన్నిధానము మెట్ల వద్ద గల గణేష్ మండపం లో 8 వ రోజు అన్నదాన ప్రసాద కార్యక్రమము నిర్వహించ బడినది అన్నప్రసాద కార్యక్ర మముకు దాతలు అయిన గుమ్మడెల్లి చిన్న సోమయ్య లక్ష్మి దంపతులు ఇట్టి కార్యక్రమము కు తహశీల్దార్ సురేష్ కుమార్ , రూరల్ సిఐ ప్రసాద్ , ఎస్సై లక్ష్మయ్య , ఆర్ఐ రామకృష్ణ గ్రామ కార్యదర్శి గాయత్రి రెడ్డి,పొడిశెట్టి వీరయ్య, లింగంపల్లి రవి, గుమ్మడెల్లి భరత్, కుర్ర రామస్వామి, షేక్ రహీం, చిట్యాల సైదులు, గుజ్జ శ్రీను, చదుర్ల సాగర్, కిషోర్, అరవింద్, అఖిలాష్, మురళి, సాయి రాజు, అనిల్ ,కండటి లక్ష్మయ్య ,లింగంపల్లి నరేష్, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

### శ్రీనగర్ కాలనీలో ఘనంగా గణేష్ నవరాత్రోత్సవాలు



**కోదాడ,సెప్టెంబర్ 3(నినాదం):** కోదాడ పట్టణంలోని శ్రీనగర్ కాలనీలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు కనుల పండువగా కమిటీ సభ్యులు నిర్వహిస్తు న్నారు. బుధవారం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ముఖ్య అతిథులుగా పాల్గొన్నా మాజీ మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్ రావు చేతుల మీదుగా ప్రారంభించారు. అనంతరం స్వామివారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని వేడుకున్నారు.ఈ కార్యక్రమంలో పిసిసి డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు, మాజీ డిసిసిబి చైర్మన్ ముత్తవరపు పాండురంగారావు, ఎర్నేని బాబు, కమిటీ సభ్యులు బత్తినేని హనుమంతరావు, భూసాని మల్లారెడ్డి, కొత్త రఘుపతి, ప్రసాద్, భూపతిరెడ్డి, శ్రీనివాసరెడ్డి, సత్యనారాయణ రెడ్డి, ప్రసాద్, వీరారెడ్డి, లక్ష్మయ్య, కొండల్ రావు తదితరులు పాల్గొన్నారు.

# యూరియా కోసం రైతుల ధర్నా

**నర్సంపేట, సెప్టెంబర్ 3(నినాదం):** నర్సంపేట పట్టణంలోని అంగడి సెంటర్ లో యూరియా కోసం రైతులు బుధవారం ధర్నా నిర్వహించడం జరిగింది.పంట పొలాలలో పనులు చేసుకోవాల్సిన రైతులు గత కొన్ని రోజులుగా యూరియా కోసం సొసైటీలు, రైతు వేదికల వద్ద పడిగాపులు పడాల్సిన దుస్థితి ఏర్పడింది. విసుగత్తిన మండలం పరిధిలోని రైతులు నర్సంపేట పట్టణం లోని డీసీసీబీ కార్యాలయం ఎదుట ఆందోళన చేపట్టారు. ఆగ్రహంతో ఉన్న రైతులను సముదాయించడానికి వ్యవసాయ అధికారి కృష్ణ, పోలీస్ లు ఘటన స్థలానికి రావడం జరిగింది. దీంతో కోపంతో ఉన్న రైతులు ప్రభుత్వం అందించాల్సిన యూరియా ప్రైవేట్ దుఖానాలకు



ఎందుకు వెళుతుందని, అధిక ధరలకు ఎందుకు విక్రయిస్తున్నారని నిలదీశారు. దీంతో రైతులకు పోలీస్ లకు మధ్య వాగ్వివాదం జరిగింది. పరిస్థితితులు ఉద్రిక్తగా మారడంతో పోలీస్ ఉన్నతాధికారులు జోక్యం చేసుకొని పరిస్థితిని అదుపులోకి తీసుకొచ్చారు.

## స్వామివారిని దర్శించుకున్న ఎస్సి, ఎస్టీ కమిషన్ చైర్మెన్

**మహాదేవపూర్ సెప్టెంబర్ 3(నినాదం):** జయశంకర్ భూపాలపల్లి జిల్లామహాదేవపూర్ మండలంలోని పవిత్ర పుణ్యక్షేత్రమైన శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామిని బుధవారం ఎస్సీ ఎస్టి చైర్మెన్ శ్రీ వకిం వెంకటయ్య దర్శించుకున్నారు. ఆయన కు ఆలయ అర్చకులు మర్యాదపూర్వకంగా పూర్ణకుంభాభిషేకం తో స్వాగతం పలికి ఆలయంలోకి ఆహ్వానించారు. ఆయన తో పాటు కమిషన్ సభ్యులు స్వామివారికి ప్రత్యేక పూజలతో పాటు అభిషేకం అర్చనలు నిర్వహి ంచారు. అనుబంధ ఆలయంలోని అమ్మవారిని దర్శించుకొన్న వెంకటయ్యతోపాటు సభ్యులు లక్ష్మీనారాయణ. శ్రీమతి కుర్సంగి లీలాదేవి నునావత్ రాంబాబు. లకు స్వామివారి శేష వస్త్రాలతోఈవో మహేష్ సన్మానించారు. ఆలయ అర్చకులు



ఆశీర్వదించి స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేశారు.అనంతరం కాళేశ్వరం ప్రాజెక్టు లో భాగంగా నిర్మించిన మేడిగడ్డ (లక్ష్మి )బ్యారేజ్ ని వారు సందర్శించారు. వారి వెంట మహాదేవపూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు. ఎస్సై పవన్ కుమార్. తదితరులు ఉన్నారు.

## కళ్యాణలక్ష్మీ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే



**నర్సంపేట, సెప్టెంబర్ 3 (నినాదం):** నర్సంపేటకు చెందిన 245 మంది లబ్ధిదారులకు 2 కోట్ల 45 లక్షల విలువైన చెక్కులను ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి బుధవారం క్యాంపు కార్యాలయంలో పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్,వైస్ చైర్మన్ హరిబాబు ,పీఏసీఎస్ చైర్మన్ రమణా రెడ్డి, మాజీ కౌన్సిలర్ వేముల సాంబయ్య గౌడ్, దుగ్గొండి, నల్లబెల్లి మండల పార్టీ అధ్యక్షులు చుక్క రమేష్ గౌడ్, చిట్యాల తిరుపతి రెడ్డి, ఇస్తారి శేఖర్ గౌడ్, వైనాల అశోక్ తదితరులు పాల్గొన్నారు.

### ప్రజా ప్రభుత్వంలో ప్రజా పంపిణీకి

## అధిక ప్రాధాన్యత ఇస్తాం

### ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్



**మిర్యాలగూడ సెప్టెంబర్ 3 (నినాదం) :** కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్ అన్నారు. బుధవారం దామరచర్ల మండలం కొండ్రపోల్ గ్రామంలో నూతన రేషన్ షాప్ ప్రారంభించిన అనంతరం వారు మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ఏర్పాటైన కొద్దీ కాలంలోనే పేద ప్రజల కోసం 200 యూనిట్ల ఉచిత కరెంట్, ఇందిరమ్మ ఇళ్ళు, నూతన రేషన్ కార్డులు, సన్నబియ్యం లాంటి ఎన్నో సంక్షేమ పథకాలు అందించి ప్రజా ప్రభుత్వం గా పేద ప్రజల మన్ననలు పొందుతుంది అని అన్నారు..ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కైలాబ్ నాయక్, మాజీ మార్కెట్ చైర్మన్ మట్టారెడ్డి, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆధ్యాత్మిక చింతనలో యువత





### సునార్ సంఘం ఆధ్వర్యంలో మహా అన్నదానం

**డోర్నకల్/మరిపెడ సెప్టెంబర్ 03 (నినాదం):** అన్ని దానాల్లోకెల్లా అన్నదానం మహా గొప్పదని రామవిలాస్ గోల్డ్ బజార్ సునార్ సంఘం సభ్యులు అన్నారు. మహబూబాద్ జిల్లా మరిపెడ మున్సిపాలిటీ కేంద్రంలోని రామ విలాస్ గోల్డ్ బజార్ లో మహా అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.కొలువదీరిన గణనాధుని ప్రత్యేక పూజలు నిర్వహించి నైవేద్యాన్ని స్వామివారికి సమర్పించి,వ్యాపార రంగంలో ఆర్థికంగా బాగుండాలని,రైతుల పాడిపంటలు సమృద్ధిగా పండి, ఆయురారోగ్యాలతో అందరూ ఉండాలని ప్రజల విఘ్నాలను పారదోలే విఘ్నేశ్వరుని ఆశీస్సులు అందరిపై ఉండాలని కోరారు.నేటి యువత భక్తి మార్గంలో నడుస్తూ అన్నదాన కార్యక్రమంలో అన్ని వారై ఉండి భక్తులకు అన్నదానాన్ని అందజేశారు.ఆధ్యాత్మిక భావంతో మానసిక శక్తి సిద్ధించడంతోపాటు సేవ దృక్పథం అలవడుతుందని అందరితో స్నేహపూర్వక వాతావరణం నెలకొంటుందన్నారు.వినాయక చవితి నవరాత్రులు ప్రతి ఒక్కరు భక్తిశ్రద్ధలతో జరుపుకుంటూ లోక క్షేమం కోసం పూజలు,అన్నదానాలు నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో మాలి బాలాజీ,మాలి ప్రతాప్ సింగ్, మాలి రాంసింగ్,గోగునాథ్ దౌలత్ రామ్,మునావర్ నాగేశ్వరరావు, మాలి చరణ్ సింగ్,గోగునాథ్ గోపి, మాండన్ కరణ్ సింగ్,మౌర్య పరమేష్,మునావర్ అనిల్,తునగర్ గోపి,తునగర్ సైదులు,తునగర్ తులసి,మాలి గణేష్,మౌర్య రాజా, దాసరోజ్ రమేష్,గోగునాథ్ రాజు, తునగర్ విజయ్,తునగర్ కళ్యాణ్, మాలి విజయ్,మౌర్య యాకుబ్, మౌర్య సందీప్,తునగర్ సాయి తేజ, తునగర్ జశ్వంత్,మునావర్ రవి, మౌర్య చిన్న,ఆదానియా అశోక్, మాండన్ మహేందర్,మునావర్ శేషు సింగ్,గోగునాథ్ అరవింద్,మౌర్య స్వామి,పప్పు సింగ్,మహిళా భక్తులు ఇంకా తదితరులు పాల్గొన్నారు.

## సివిల్ సర్వీసెస్ టోర్నమెంట్‌కు అభ్యర్థుల నుండి దరఖాస్తుల స్వీకరణ

### జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి ఓలేటి జ్యోతి



**మహబూబాబాద్, సెప్టెంబర్.03(నినాదం):** ప్రభుత్వం ప్రతి సంవత్సరం నిర్వహించే అఖిల భారత సివిల్ సర్వీసెస్ టోర్నమెంట్ లో భాగంగా 2025-26 సంవత్సరానికి గాను రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ ఆదేశాల మేరకు సివిల్ సర్వీసెస్ (ప్రభుత్వ ఉద్యోగులు), ఉద్యోగుల నుండి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని లిజిల్లా యువజన క్రీడా శాఖ అధికారి ఓలేటి జ్యోతి నేడు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ టోర్నమెంట్ లో పాల్గొనదలచిన వారు ఈ నెల 09, 10 తేదీలలో హైదరాబాద్‌లో జరగనున్న రాష్ట్ర స్థాయి టోర్నమెంట్ లో పాల్గొని ఎంపిక కావలసి ఉంటుందని తెలిపారు. పురుషులు, మహిళల కు అథ్లెటిక్స్, క్రికెట్, చెస్, బాస్కెట్బాల్, షటిల్ బ్యాట్మెంటన్,, క్యారమ్, హాకీ, పవర్ లిఫ్టింగ్, స్విమ్మింగ్, టేబుల్ టెన్నిస్, వాలీబాల్, వెయిట్ లిఫ్టింగ్, బెస్ట్ ఫిజిక్, రెజ్లింగ్ గ్రీకో రోమన్, ఖో-ఖో, యోగ విభాగాలలో పోటీలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఆసక్తి గల అన్ని శాఖల సివిల్ సర్వీసెస్ (ప్రభుత్వ ఉద్యోగులు)ఉద్యోగులు లిఈ నెల 4వ తేదీ మధ్యాహ్నం 5 గంటల లోపులి జిల్లాలోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని జిల్లా యువజన క్రీడా శాఖ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. లిఇతర వివరాలకు 9440630681 నంబర్‌లి లో సంప్రదించచ్చని, ఆసక్తి గల సివిల్ సర్వీసెస్ ఉద్యగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

# పర్యావరణ పరిరక్షణకు ప్లాస్టిక్ నిషేధించాలి

### సైన్స్ ఉపాధ్యాయుల ర్యాలీ

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):** పర్యావరణ పరిరక్షణ, మానవ మనుగడ కోసం ప్లాస్టిక్‌ను నిషేందించాలని జిల్లా సైన్స్ అధికారి బర్ల స్వామి, బయోలాజికల్ సైన్స్ ఫోరం జిల్లా అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి అన్నారు. బుధవారం కాటారం సబ్ డివిజన్ సైన్స్ ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించి పర్యావరణాన్ని కాపాడాలని అంశంపై ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్లాస్టిక్ మహమ్మారి జీవకోటిని అంతం చేయకముందే మనం దాన్ని పూర్తిగా నిషేధించాలని అన్నారు. ఐక్యరాజ్యసమితి నిర్దేశించిన సస్టినబుల్ డెవలప్మెంట్ గోల్స్ కు అనుగుణంగా ప్రపంచంలోని పౌరులందరు ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా నిషేధించి రాబోయే తరాలకు ప్రకృతి వనరులను సుస్థిరపరిచి అందించాలని అన్నారు. మండల విద్యాధికారి శ్రీదేవి మాట్లాడుతూ ప్లాస్టిక్ వల్ల రాబోయే ఇరవై ఏళ్లలో ఇంటికో క్యాన్సర్ రోగి ఉండే అవకాశాలున్నాయని అన్నారు.జిల్లా ఫిజికల్ సైన్స్ ఫోరం జనరల్



సెక్రెటరీ గండు రాజబాబు మాట్లాడుతూ ప్లాస్టిక్ భూతాన్ని నిర్మూలించి బట్టతో చేసిన బ్యాగులు ఉపయోగిస్తే కొంతైనా మానవాళికి మేలు జరుగుతుందని అన్నారు. ఈ ర్యాలీలో సీనియర్ ఉపాధ్యాయులు మడక మధు, రాజు నాయక్ వెంకటేశ్వర్లు, పద్మజ, మంజుల కాటారం, మహాదేవపూర్, మలహర్, మహాముత్తారం, పలిమెల మండలాల సైన్స్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ప్రతిభను వెలికి తీయడానికే ప్రతిభా పోటీలు

### ఎంఈఓ మందల రవీందర్‌రెడ్డి

**మహాముత్తారం, సెప్టెంబర్ 03(నినాదం):** విద్యార్థుల్లో దాగి ఉన్న అంతర్గత శక్తులు వెలికి తీయడానికి ప్రతిభా పాటవ పోటీలు దోహదం చేస్తాయని మండల విద్యాధికారి మందల రవీందర్ రెడ్డి అన్నారు. రాష్ట్ర విద్యా శాఖ ఆదేశం మేరకు మండల స్థాయి కళా ప్రతిభా పోటీలు మోడల్ స్కూల్ దొబ్బల పాడు లో కన్నుల పండువగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు అన్ని సాంస్కృతిక కార్యక్రమాలలో పాలు పంచుకుని తమ ప్రతిభను చాటాలని అన్నారు. వివిధ పోటీలకు పెద్ద ఎత్తున విద్యార్థులు తరలి రావడం అభినందనీయం అన్నారు. ములుగుపల్లి ఉన్నత పాఠశాల హెచ్ ఎం కే సాంబ శివ రావు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు మిగతా ప్రతిభ పోటీలలో సత్తా చాటి జిల్లా రాష్ట్ర స్థాయికి ఎదగాలని అన్నారు. వివిధ అంశాల్లో గ్రూప్ డాన్స్ సోలో డాన్స్ చిత్ర లేఖనం సోలో సాంగ్స్ స్టోరి టెల్లింగ్ దరువు లలో పోటీలు నిర్వహించగా న్యాయ నిర్ణేతలు గా కామిడి సతీష్ రెడ్డి, జాటోత్ రామ్ సింగ్, రామ్ నాయక్, వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో మహా ముత్తారం గెజిటెడ్ హెచ్ ఎం సురేందర్ రెడ్డి, మీనాజీ పేట హెచ్ ఎం సతీష్ ప్రకాష్, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ షరీఫ్, కే జి బి వి స్పెషల్ ఆఫీసర్ చైతన్య



ఉపాధ్యాయులు రవీందర్, రాజ శేఖర్ రాజు చంద్ర కళ పాల్గొన్నారు.

**విజేతలు వీరే...**

స్టోరీ టెల్లింగ్‌లో ప్రథమస్థానంలో బొల్లి శివ గ్రీష్మ ములుగుపల్లి, రెండవ స్థానంలో డి రక్షిత మోడల్ స్కూల్ దొబ్బలపాడు, సోలో సాంగ్ లో ప్రథమ అనురాధ ములుగుపల్లి, రెండవ స్థానంలో లాస్య కే జి బి వి గ్రూపు డాన్స్, ప్రథమ రిష్విక , టీమ్ మోడల్ స్కూల్, రెండవ స్థానం శివ గ్రీష్మ టీమ్ ములుగుపల్లి, సోలో డాన్స్ ప్రథమ రిష్విక, రెండవ స్థానం లావణ్య, చిత్ర లేఖనంలో కే పావని ప్రథమ ములుగుపల్లి, శృతిక రెండవ స్థానం మోడల్ స్కూల్ విజేతలుగా నిలిచారు. జిల్లా స్థాయి పోటీలకు గెలిచిన విజేతలు జిల్లా స్థాయి పోటీల్లో పాల్గొంటారని ఎంఈఓ తెలిపారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో.. యూత్ కాంగ్రెస్‌కు ప్రాధాన్యమివ్వాలి





**నర్సంపేట, సెప్టెంబర్ 3(నినాదం):** రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో యువజన కాంగ్రెస్ నాయకులకు 20 శాతం సీట్లు కేటాయించి అధిక ప్రాధాన్యమివ్వాలని టిఎస్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు శివచరణ్ రెడ్డి ఆదేశాల మేరకు బుధవారం ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డిని సగృహంలో కలిసి వినతి పత్రాన్ని అందించినట్లు నర్సంపేట నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు తుమ్మలపెల్లి సందీప్, వరంగల్ జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కొరవి పరమేష్ తెలిపారు.ఈ సందర్భంగా సందీప్ మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో యూత్ కాంగ్రెస్ కు 20శాతం సీట్లు ఇవ్వాలని కోరడం జరిగిందన్నారు.ఈ సందర్భంగా సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే దొంతి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఏ నిర్ణయం తీసుకున్న నేను తప్పక అమలు చేస్తానన్నారు.యూత్ కాంగ్రెస్ తోనే కాంగ్రెస్ పార్టీకి, దేశానికి బంగారు భవిష్యత్ అని కొనియాడారు.యువత కష్టపడి పని చేయాలని పిలుపునిచ్చారు. కష్టపడి పని చేసే ప్రతి యూత్ కాంగ్రెస్ కార్యకర్తకు కాంగ్రెస్ పార్టీలోనే అధిక ప్రాధాన్యత ఉంటుందని ఎమ్మెల్యే దొంతి పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ జాయింట్ సెక్రెటరీ మోడెం ఎల్లా గౌడ్, నల్లబెల్లి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పురుషోత్తం సురేష్, నర్సంపేట మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బొంత రంజిత్, నర్సంపేట పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎస్కె షఫిక్, దుగ్గొండి మండల యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు నరిగె ప్రవీణ్, శ్రీకాంత్, అవినాష్, ఇస్మాయిల్, తదితరులు పాల్గొన్నారు.

## మద్దిమడుగు దేవస్థానానికి నూతనంగా బస్సు ప్రారంభం

**చింతపల్లి, సెప్టెంబర్ 3 (నినాదం):** దేవరకొండ ఆర్టీసీ కొత్త బస్టాండ్ నుంచి నాగర్ కర్నూల్ జిల్లా లోని మద్దిమడుగు పుణ్యక్షేత్రమైన శ్రీ ఆంజనేయ స్వామి దేవస్థానానికి నూతనంగా ఏర్పాటు చేసిన సెమీ డీలక్స్ బస్సును డిపో మేనేజర్ తల్లాడ రమేష్ బాబు బుధవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవరకొండ నుంచి ఉదయం 9. 00 గంటలకు బయలుదేరి డిండి, అచ్చంపేట మీదుగా మధ్యాహ్నం 12:45 గంటలకు మద్దిమడుగు చేరుకుంటుందని తెలిపారు. తిరిగి అక్కడ నుంచి మధ్యాహ్నం 2. 00 గంటలకు బయలుదేరి సాయంత్రం 5:45 గంటలకు దేవరకొండ చేరుకుని, సాయంత్రం 6.00 గంటలకు మాచర్లకు బయలుదేరి రాత్రి 8.00 గంటలకు చేరుకుంటుందని తెలిపారు. మరుసటి రోజు ఉదయం 6:30 గంటలకు మాచర్లలో బయలుదేరి 8:30 గంటలకు దేవరకొండ చేరుకుంటుందని తెలిపారు. ఈ బస్సులో మహాలక్ష్మి పథకం వర్తించదని ఆయన వెల్లడించారు. ఈ అవకాశాన్ని దేవరకొండ ప్రాంత ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ పడాల సైదులు, అసిస్టెంట్ ఇంజనీర్ వెలుగు కృష్ణయ్య ,వెల్ఫేర్ బోర్డు మెంబర్లు సమద్ ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.



## ఉనికి కోసమే చౌకబారు ఆరోపణలు



**మహాముత్తారం, సెప్టెంబర్ 03(నినాదం):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండలంలో బిజెపి నాయకులు ఉనికిని కాపాడుకోవడం కోసం చౌకబారు అవగాహన లేని రాజకీయాలు చేస్తూ మంత్రిని విమర్శి స్తున్నారని కాంగ్రెస్ నాయకులు అన్నారు. బుధవారం వారు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ బీజేపీ నాయకులు ఏ మోడల్ స్కూల్ ముందు వారు నిలబడి ధర్నా చేశారో అదే మోడల్ స్కూల్లో ఇంటర్మీడియట్ ఉందని, కస్తూరిబాలో ఇంటర్మీడియట్ ఉందన్నారు. ఏ హాస్టల్ కోసం ధర్నా చేశారో ఆ హాస్టల్ 2014 నుండి ఇప్పటిదాకా పెండింగ్లో ఉంటే మంత్రి శ్రీధర్ బాబు అధికారంలోకి వచ్చిన వెనువెంటనే రెండు కోట్ల పది లక్షలు మంజూరు చేయించి రీటెండర్ వేయడం జరిగిందని తెలిపారు. వారం పది రోజులలో దానికి సర్క్యులర్ కూడా వచ్చిందని, పని స్టార్ట్ కావడం సిద్ధంగా ఉందన్నారు. అలాంటి విషయం కూడా తెలియకుండా కేవలం అవగాహన రాహిత్యంతో మండల వ్యవస్థలో మండలం ఉన్న విద్యా వ్యవస్థ మీద అవగాహన లేకపోవడంతో వారి ఉనికిని కాపాడుకోసం చేస్తున్నటువంటి చౌకబారూ రాజకీయాలని వారు స్పష్టం చేశారు. ఈ సమావేశంలో మండల పార్టీ అధ్యక్షుడు పక్కల సడవలి, నాయకులు బెల్లంకొండ కిష్టయ్య, ఎండి నజీర్ ఖాన్, జాటోత్ వంశీరాజ్ పాల్గొన్నారు.

## స్నేహభావంతో ఉత్సవాలు నిర్వహించుకోవాలి

### సిఐ ముత్యం రమేష్



**వెంకటాపురం(నూగూరు), సెప్టెంబర్ 3 (నినాదం):** గణేష్ ఉత్సవాలను స్నేహ భావంతో నిర్వహించుకోవాలని, మండప కమీటి సభ్యులు బాధ్యతగా వ్యవరించి నిమజ్జనాలు ప్రశాంతంగా పూర్తి చేసు కోవాలని సిఐ ముత్యం రమేష్ అన్నారు. అయన బుధవారం నాడు మండల కేంద్రంలోని కమ్మవారివీధి లోని విజయ గణపతి మండపం సందర్శించి, అన్న ప్రసాద కార్యక్రమంలో భాగస్వామ్యం అయి కమిటీ సభ్యులకు పలు సూచనలు చేశారు.విజయ గణపతి మండప కార్యక్రమంలో పాల్గొనడం పట్ల కమిటీ సభ్యులు ఆనందం వ్యక్తం చేయడంతో పాటు వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసారు.

## వైద్యశాలల ఆకస్మిక తనిఖీ



**చింతపల్లి, సెప్టెంబర్ 3( నినాదం):** మండలంలోని వి.టి. నగర్, పోలేపల్లిరాం నగర్ లలో ఉన్న పల్లె దవాఖానాలను జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన గర్భిణి స్త్రీల వివరాలు, హై రిస్క్ కేసుల డేటా,ఫీవర్ సర్వే, సంబంధిత రికార్డులను పరిశీలించారు. డెంగ్యూ, మలేరియా కోసం అందుబాటులో ఉన్న ఆర్ డి టి. కిట్ల నిల్వలను పరిశీలించారు.వాక్సిన్ సెషన్‌ను పరిశీలించి, రిజిస్టర్లను తనిఖీ చేశారు. సెషన్‌కు హాజరైన లబ్ధిదారులతో మాట్లాడి వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించి, అందుతున్నవైద్య సేవలపై ఆరా తీశారు. సీజనల్ వ్యాధుల దృష్ట్యా సబ్ సెంటర్ సిబ్బంది అప్రమత్తంగా,ఉండాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఉప జిల్లా వైద్య ఆరోగ్య అధికారి ,దేవరకొండ డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ వంశీకృష్ణ , సిబ్బంది పాల్గొన్నారు.

# మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు తోడ్పాటు అందించాలి

## జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే





**ఆసిఫాబాద్,సెప్టెంబర్ 3(నినాదం):**మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా తోడ్పాటు అందించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయం ఆవరణలో ఇందిరా మహిళ శక్తి పథకం క్రింద ఆసిఫాబాద్ మండలం బూర్గుడ గ్రామానికి చెందిన స్వయం సహాయక సంఘం సభ్యురాలు కుందారపు రాణికి 10 లక్షల రూపాయలతో మంజూరైన మొబైల్ చేపల విక్రయ వాహనం యూనిట్ ను జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి తో కలిసి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం మహిళా సంఘాలను ఆర్థికంగా బలోపేతం చేసే దిశగా ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా అనేక వ్యాపారాలు చేసేందుకు ప్రోత్సహించడం జరుగుతుందని తెలిపారు. స్వయం సహాయక సంఘాలను ఆర్థికంగా బలోపేతం చేసే దిశగా ప్రభుత్వం అందిస్తున్న రుణ సదుపాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. బూర్గుడ గ్రామానికి చెందిన స్వయం సహాయక సంఘం సభ్యురాలు 4 లక్షల రూపాయల సొంత నిధులు, 6 లక్షల రూపాయల ప్రభుత్వ రాయితీ నిధులతో సంచార చేపల విక్రయ వాహనం నిర్వహించేందుకు ముందుకు రావడం సంతోషంగా ఉందని, మహిళలు వ్యాపారాలు నిర్వహించి ఆర్థిక స్వావలంబన పొందడమే కాకుండా కుటుంబ అభివృద్ధికి కృషి చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి దత్తారావు, జిల్లా మత్స్యశాఖ అధికారి సాంబశివరావు, డిస్ట్రిక్ట్ ప్రాజెక్ట్ మేనేజర్లు యశోద, యాదగిరి సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



గణపతి నవరాత్రి ఉత్సవాలను

# భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలి

## గణనాథులను దర్శించుకున్న ఎమ్మెల్యే విజయ రమణారావు



**పెద్దపల్లి రూరల్,సెప్టెంబర్ 03 (నినాదం):**వినాయక నవరాత్రులను పురస్కరించుకొని బుధవారం పెద్దపల్లి నియోజకవర్గంలోని పెద్దపల్లి రాఘవపూర్,మున్సిపల్ పరిధిలో గల పలు మండపాలలో ఏర్పాటు చేసిన గణనాథులను ఎమ్మెల్యే సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.గణేష్ మండపాల నిర్వహకులు ఎమ్మెల్యే విజయరమణ రావు ను ఘనంగా శాలువాతో సత్కరించారు. అనంతరం ఆయా మండపాల వద్ద ఏర్పాటు చేసిన అన్న ప్రసాద వితరణ కార్యక్రమాలను ఎమ్మెల్యే విజయ రమణ రావు ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ గణపతి నవరాత్రి ఉత్సవాలను భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని,గణనాథుడి కృపతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాల తో రైతులు పాడిపంటలతో వర్ధిల్లాలని కోరుకున్నట్లు అయన తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆయా మండపాల కమిటీ సభ్యులు,మహిళలు,భక్తులు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# మంత్రిపై ఆరోపణలు చేస్తే సహించేది లేదు

## కాంగ్రెస్ పార్టీ నాయకుల హెచ్చరిక



**మంథని సెప్టెంబర్ 3 (నినాదం):** రాష్ట్ర ఐటీశాఖ మంత్రి శ్రీధర్ బాబు పై అసత్యపు ఆరోపణలు చేస్తూ వారి నాయకుడు మెప్పుకోసం ఇష్టం వచ్చినట్టు మాట్లాడితే అంబేద్కర్ చౌరస్తాలో తగిన గుణపాఠం చెప్తామని కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మంథని డివిజన్ అధ్యక్షుడు మంథని సత్యం మాజీ ఎంపీటీసీ చంద్రు రాజమల్లు హెచ్చరించారు.బుధవారం మంథని ప్రెస్ క్లబ్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి కోసం మంథని నియోజకవర్గం అభివృద్ధితో పాటు బడుగు బలహీన వర్గాల శ్రేయస్సు కోసం అహర్నిశలు కృషి చేస్తున్న మంత్రి పై అసత్యపు ఆరోపణలు చేస్తున్న కొండ రవీందర్ కారంగుల సురేష్ వారి స్థాయికి మించి మాట్లాడుతున్నారని మాట్లాడే స్థాయి మీది కాదన్నా రు. మీ జీవితాలు ఎలా మొదలైన యో ప్రస్తుతం ఎలా ఉన్నారో మేము మొదలుపెడితే మీకు పుట్టగతులు ఉండ యని, మీరు ఎవరు మెప్పు కోసం ఎవరి దగ్గర లాలూచీపడి మాట్లాడుతున్నారో అన్ని గమనిస్తు న్నామన్నారు. మంథని అంబేద్కర్ చౌరాస్తా లో తగిన గుణపాఠం చెప్పే రోజులు వస్తాయని వారు హెచ్చరించారు. బీఆర్ఎస్ పార్టీలో కొనసాగుతూ కాంగ్రెస్ పార్టీ మంత్రి వివేక్ తో కలుస్తూ వారి ఫోటోలు పెట్టుకొని గ్రూపు రాజకీయాలు చేస్తున్నారని మాల సామా జిక వర్గంలో చిచ్చులు పెట్టే విధంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. ఈ విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు మంథని రాకేష్, దాసరి గట్టయ్య, తోకల మల్లేష్, రోడ్డ రాజేశ్వర్, మంథని సమ్మయ్య, అక్కపాక సది, కాజీపేట బాపు, ఎరుకల రమేష్, గాడెపు బానేష్, జానీ, పానగంటి రమేష్ లు పాల్గొన్నారు.

# ఎస్‌జిఎఫ్ క్రీడల్లో ప్రతిభ చాటిన ఐపీఎస్ విద్యార్థులు

## అభినందించిన ఐపీఎస్ అధినేతలు మాటేటి కృష్ణప్రియ సంజీవ్ కుమార్



**సుల్తానాబాద్, సెప్టెంబర్ 03 (నినాదం):** సుల్తానాబాద్ మండల కేంద్రంలోని ఇండియన్ ప బ్లిక్ పాఠశాలలో మూడు రోజుల పాటు జరిగిన మండల స్థాయి క్రీడల్లో ఇండియన్ పబ్లిక్ ఉన్నత పాఠశాల విద్యార్థులు తమ ప్రతిభను చాటారు. మండల ఎస్జీఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కబ డ్డీ పోటీల్లో అండర్- 14 బాలికలు మొదటి బహు మతి, అండర్ -14 బాలురు మొదటి బహుమతి, వాలీ బాల్ పోటీలలో అండర్- 14 బాలికలు రెం డో బహుమతి, అండర్ 17 బాలికలు రెండవ బ హుమతి సాధించారు. అలాగే ఖో-ఖో పోటీలలో అండర్-17ఇయర్స్ బాలికలు మొదటి బహుమ తి గెలుపొందగా అండర్-14 ఇయర్స్ బాలికలు రెండవ బహుమతి గెలుపొందారు. గెలుపొందిన విద్యార్థులను ఐపీఎస్ అధినేతలు మాటేటి కృష్ణ ప్రియసంజీవ్ కుమార్ అభినందించారు. ఈకార్య క్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, వ్యాయామ ఉపాధ్యాయులు సత్యం,శివ, సతీష్,మమత వి ద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# మతిస్థిమితం కోల్పోయి మాట్లాడుతున్న పుట్ట మధు

## జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు, మాజీ జడ్పీటీసీ చొప్పరి సదానందం



**మంథని సెప్టెంబర్ 3 (నినాదం):** సిబిఐ కి కేసు అప్పగించడంతో పుట్ట మధుకు మతిభ్రమించిందని,అందుకే ఇష్టం వచ్చినట్టు మతిస్థిమితం కోల్పోయి మంత్రి శ్రీధర్ బాబు పై మాట్లాడుతున్నాడని జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు ముత్తారం మండలం మాజీ జెడ్పిటిసి ఆనందం కమా న్పూర్ మార్కెట్ వైస్ చైర్మన్ మద్దెల రాజయ్య లు అన్నారు.అధికారంలో ఉన్నన్నాళ్ళు కమిషన్ల కోసం కక్కుర్తి పడి బ్యారేజీల కింద భూములు కోల్పోయిన రైతులు నష్టపరిహారం చెల్లించాలని ఆందోళనలు చేస్తే అధికార మదంతో పోలీసులతో థర్డ్ డిగ్రీ ప్రయోగించిన నీ నీచపు చరిత్ర మంథని రైతులు ఇంకా మరువలేదని,పుట్ట మధు అధికారంలో ఉన్న పదేళ్ల కాలంలో ఏనాడు మంథని నియోజకవర్గంలో వంట నష్టం పరిహారం ఇచ్చిన పాపాన పోలేదని అన్నారు. మంథని నియోజకవర్గాన్ని,రక్తసిక్తంగా మార్చిన నీ రౌడీ రాజకీయాలు వద్దని పలుమార్లు మంథని ప్రజలు బుద్ధి చెప్పినా వ్యక్తిత్వాన్ని మార్చుకోకుండా అలాగే రౌడీ చేష్టలు చేస్తూ తన అజ్ఞానపు బుద్ధిని ప్రదర్శిస్తు దుద్దిల్ల కుటుంబం పై బురద చల్లే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు.మరోసారి దుద్దిళ్ల కుటుంబం పై పిచ్చి మాటలు మాట్లాడితే ఊరుకునే ప్రసక్తే లేదని హెచ్చరించారు.ఏది ఏమైనా నీకు సీబీఐ విచారణ లో శిక్ష తప్పదని అన్నారు.ఈ కార్యక్రమంలో కమాన్పూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు బొల్లినేని బుచ్చంరావు,జాగిరి సమ్మయ్య,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు బక్కతట్ల వినీత్,బీసీ సెల్ మండల అధ్యక్షులు అల్లం కుమారస్వామి,కిసాన్ సెల్ మండల అధ్యక్షులు గాదం శ్రీనివాస్,మాజీ సర్పంచులు మెడగొని సతీష్,వకులారాణి శంకర్,మాజీ ఎంపీటీసీ మల్యాల రాజయ్య,కాంగ్రెస్ నాయకులు మోహన్ రెడ్డి,పెగడ కుమార్,తాళ్లపల్లి కుమార్,రాపల్లి రాజయ్య,అంబటి చంద్రమౌళి తదితర కాంగ్రెస్ శ్రేణులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ వైఫల్యంతోనే యూరియా కొరత

## బీజేపీ సీనియర్ నాయకుడు పల్లె సదానందం



**పెద్దపల్లి ప్రతినిధి,సెప్టెంబర్ 03 (నినాదం):**రాష్ట్ర ప్రభుత్వం వైఫల్యంతోనే కృత్రిమ యూరియా కొరత ఏర్పడిందని భారతీయ జనతా పార్టీ పెద్దపల్లి జిల్లా సీనియర్ నాయకులు పల్లె సదానందం ఆరోపించారు.పల్లె సదానందం అధ్యక్షతన బుదవారం పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని ఏ.ఒ.డి. శ్రీనివాస్ కు యూరియా సమస్య పై వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా పల్లె సదానందం మాట్లాడుతూ కృతిమ కొరత సృష్టించడం వల్లనే సమస్య ఏర్పడిందని అన్నారు.సహజంగా రైతులకు ఆగష్టు నెలలో యూరియా అవసరం ఎక్కవగా ఉంటుందని గత ఖరీఫ్ రబీ సీజన్లో 12.47లక్షల మెట్రిక్ టన్నుల యూరియా ను కేంద్ర ప్రభుత్వం సరఫరా చేసినప్పటికీ కేవలం 10.43 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా మాత్రమే విక్రయం చేశారని ఆరోపించారు.2 లక్షల మెట్రిక్ టన్నుల బఫర్ స్టాక్ తో ఈ ఎడాది వ్యవసాయ సీజన్ ప్రారంభం అయ్యిందని రసాయనిక ధర పేరిగిన యూరియా ధర 267 రూపాయలకు కేంద్ర ప్రభుత్వం ఇస్తుందని, 2236 సబ్సిడీ ని కేంద్ర ప్రభుత్వం బరిస్తుందని తెలిపారు. పెద్దపల్లి జిల్లా లో యూరియా సమస్య ప్రదానంగా ఉందని, ఫార్టిలైజర్స్ షాప్ యాజమాన్యం రైతులకు అన్యాయం చేస్తు బయో ఫర్టిలైజర్స్ ను ప్రోత్సహిస్తూ అధికధరలకు యూరియాను విక్రయిస్తున్నారని మండిపడ్డారు.షాప్ యాజమాన్యంతో కుమ్మక్కై రైతులను ఇబ్బందికి గురి చేస్తున్నారని మేము పలు మార్లు జిల్లా వ్యవసాయఅధికారుల దృష్టికి తీసుకేళ్లిన పట్టించు కోవడం లేదని ఇప్పటికైనా తమరు సకాలంలో స్పందించి కేంద్ర ప్రభుత్వం నుండి సబ్సిడీ రూపం లో వస్తున్న యూరియా ను రైతులకు ఎటువంటి నిబంధన లేకుండ యూరియా పంపిన చేసి యూరియా ను అక్రమంగా విక్రయిస్తున్న ఫర్టిలైజర్ షాప్ యాజమాన్యం పై తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.లేని పక్షం లో భారతీయ జనతా పార్టీ పెద్దపల్లి జిల్లా ఆధ్వర్యంలో నీరసన కార్యక్రమలు చేస్తామని ఆ వినతి లో పేర్కొన్నారు.ఈ కార్యక్రమం లో భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు పర్శ సమయ్య,బెజ్జంకి దిలీప్,పెండ్యాల కుమార్,బండ కరుణాకర్,రేవల్లి సందీప్,బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

# విఘ్నేశ్వరుడి ఆశీస్సులతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలి

## గోదావరి అర్బన్ బ్యాంక్ మేనేజర్ అంతటి చిరంజీవి గౌడ్

### గౌడ వీధి గణపతి వద్ద అన్న ప్రసాద వితరణ



**సుల్తానాబాద్, సెప్టెంబర్ 03(నినాదం):** విఘ్నేశ్వరుడి ఆశీస్సులతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని సుల్తానాబాద్ గోదావరి అర్బన్ బ్యాంక్ మేనేజర్ అంతటి చిరంజీవి గౌడ్ స్వామి వారికి ప్ర త్యేక పూజలు నిర్వహించారు. గణేష్ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మంగళవారం సుల్తానా బాద్ మండల కేంద్రంలోని గౌడ యువసేన ఆధ్వ ర్యంలో నిర్వహిస్తున్న గౌడ వీధి శ్రీ గణపతి మండ పం వద్ద కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజ లు నిర్వహించారు. అనంతరం వేద బ్రాహ్మణుల వేదమంత్రాల మహోత్సవంగా మహిళలు భక్తి శ్ర ద్ధలతో మహిళ భక్తులు కుంకుమార్చన పూజ ని ర్వహించారు. ఈ సందర్భంగా గోదావరి అర్బన్ మేనేజర్ అంతటి చిరంజీవి కుటుంబ సభ్యులచే అన్న ప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో అంతటి సాగర్ గౌడ్, బత్తిని కృష్ణ గౌడ్, కొయ్యడ శ్రీనివాస్ గౌడ్, పొన్నం తిరుపతి గౌడ్, మంద మ ధుకర్ గౌడ్, మంద శివ గౌడ్, అంతటి లక్ష్మణ్ గౌడ్, పోడేటి శ్రీనివాస్ గౌడ్, బత్తిని నరేష్ గౌడ్, తో పా టు మహిళలు తదితరులు అధిక సంఖ్యలో పా ల్గొన్నారు.

# గణేష్ నిమజ్జనానికి పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

## ఎన్పీడీసీఎల్ ఎస్ఈ గంగాధర్



**పెద్దపల్లి ప్రతినిధి,సెప్టెంబర్03(నినాదం) :** ఎలాంటి విద్యుత్ ప్రమాదాలకు తావులేకుండా వినాయక నిమజ్జనానికి పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని ఎన్పీడీసీఎల్ ఎస్ఈ గంగాధర్ విద్యుత్ సిబ్బందిని ఆదేశించారు. రాఘవాపూరులోని ప్రొఫెసర్ జయశంకర్ సమావేశం మందిరంలో బుధవారం అధికారులతో జిల్లా విద్యుత్ సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్ఈ గంగాధర్ మాట్లాడుతూ, 5న జరగనున్న వినాయక శోభాయాత్ర సందర్భంగా రోడ్లకు అడ్డంగా ఉన్న విద్యుత్ తీగలను సరిచేయాలని సూచించారు.గణేష్ శోభాయాత్ర ముగిసే వరకు సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని స్పష్టం చేశారు. అదేవిధంగా తమ పరిధిలో పెండింగులో ఉన్న విద్యుత్ బకాయిలు వసూలు చేయాలని, వ్యవసాయ బావులకు నాణ్యమైన విద్యుతును అంతరాయం లేకుండా అందించాలని తెలిపారు.ఈ సమావేశంలో పెద్దపల్లి డివిజనల్ ఇంజనీర్ టెక్నికల్,పెద్దపల్లి, మంథని డివిజనల్ ఇంజనీర్, కనుస్ట్రక్షన్ అండ్ ఎంఆర్పి సీనియర్ అకౌంట్స్ అధికారి,అసిస్టెంట్ ఇంజనీర్స్,అసిస్టెంట్ ఇంజనీర్స్, అడిషనల్ అసిస్టెంట్ ఇంజనీర్స్, సబ్ ఇంజనీర్ అసిస్టెంట్స్,అకౌంట్ అధికారులు,జూనియర్ అకౌంట్స్ అధికారులు పాల్గొన్నారు.

# విద్యుత్ వినియోగదారుల సౌకర్యార్థం వాట్సాప్ 'చాట్ బాట్'

## విద్యుత్ శాఖ ఆసిఫాబాద్ సర్కిల్ సూపరింటెండెంట్ ఇంజనీర్ శేషరావు రాథోడ్



**కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 03 (నినాదం) :** వినియోగదారుల సౌకర్యార్థం తెలంగాణ నార్తర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ ఆధ్వర్యంలో ఆధునిక సాంకేతికతను వినియోగంలోకి తెచ్చి వాట్సాప్ చాట్ బాట్ ద్వారా సేవలు అందించడం జరుగుతుందని విద్యుత్ శాఖ ఆసిఫాబాద్ సర్కిల్ సూపరింటెండెంట్ ఇంజనీర్ శేషరావు రాథోడ్ ఒక ప్రకటనలో తెలిపారు. వినియోగదారులు తమ మొబైల్ వాట్సాప్ ద్వారా 7901628348 నంబర్ కు హాయ్ అని మెసేజ్ పంపగానే కాల్ సెంటర్ కు సందేశం అంది వివిధ ఆప్షన్లు వస్తాయని తెలిపారు. కంప్లైంట్, ఫాలో అప్, అదనపు సదుపాయాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు. వినియోగదారుడు తన యునిక్ సర్వీస్ నెంబర్ నమోదు చేసినట్లయితే ఫిర్యాదుకు సంబంధించిన విభాగాల మెనూ కనిపిస్తుందని, ఎంపికను ఎంచుకుని ఫిర్యాదు నమోదు చేయవచ్చని, ఏజెంట్ తో చాట్ చేయవచ్చని తెలిపారు. ఫిర్యాదు సంబంధిత ఐ.డి. వినియోగదారునికి సందేశం రూపంలో అందుతుందని తెలిపారు. ఫిర్యాదు అనంతరం తాను పొందిన ఫిర్యాదు ఐ.డి. ద్వారా సమస్య పురోగతిని పరిశీలించుకోవచ్చన్నారు. సమస్య పరిష్కారం అయిన తర్వాత వినియోగదారునికి ఐ.వి.ఆర్.ఎస్. కాల్ వస్తుందని, సమస్యపై అభిప్రాయం అడుగుతారని, వినియోగదారుడు సంతృప్తి చెందనట్లయితే, తిరిగి ఫిర్యాదులు రీఓపెన్ చేసుకునే అవకాశం ఉందని తెలిపారు. అధికారిక వెబ్సైట్ www.tgnpdcl.com లో వాట్సాప్ ఐకాన్ అందుబాటులో ఉంటుందన్నారు. వినియోగదారులు నేరుగా చాట్ చేయవచ్చని, అదనంగా టోల్ ఫ్రీ నంబర్ 1912 ద్వారా ఫిర్యాదు నమోదు చేయవచ్చని తెలిపారు. సాంకేతికతను సద్వినియోగం చేసుకొని వినియోగదారుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించడం, సమయాన్ని ఆదా చేయడం, పారదర్శకతను కాపాడటం జరుగుతుందని, నూతన సదుపాయాన్ని వినియోగదారులు వినియోగించుకుని వేగవంతమైన, నాణ్యమైన సేవలు పొందాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రాన్స్కో సిబ్బంది పాల్గొన్నారు.

# గణపతి నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలి

## పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు

### శివాలయం గణనాథుడిని దర్శించుకున్న ఎమ్మెల్యే



**సుల్తానాబాద్, సెప్టెంబర్ 03 (నినాదం):** గణపతి నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో జరు పుకోవాలనిపెద్దపల్లిఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావుప్రజలకు పిలుపు నిచ్చారు.వినాయ క నవరాత్రుల ఉత్సవాలనుపురస్కరించుకుని బు ధవారం ఆయన సుల్తానాబాద్ మున్సిపల్ పరిధి లో ని శివాలయంలో ఏర్పాటు చేసిన గణనాథుడిని సందర్శించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ,గణపతి నవరాత్రి ఉత్సవాలను భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని అలాగేగణనాథుడికృపతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో రైతులు పాడిపం టలతో వర్ధిల్లాలని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మన్ అంతటి అన్న య్య గౌడ్, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ మినుపాలప్రకాష్ రావు, పిఎసిఎస్ చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్, ఓదెల దేవాలయ కమిటీ సభ్యులు సామల హరికృష్ణ దంపతులు, శివాలయ చైర్మన్ అల్లంకి సత్యనారాయణ తో పాటు ఆలయ కమిటీ స భ్యులు దూడం లింగన్న, చేపూరి రవీందర్, ము స్త్యల రవీందర్, ఆర్యవైశ్య శ్రేణులు, అంతటి పు ష్పలత, పారుపల్లి జ్ఞానేశ్వరి, బిరుదు సమత, కాంగ్రెస్ యువ నాయకుడు విష్ణు, అంతటి ల క్ష్మణ్, తో పాటు మహిళా భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో గణేష్ నిమజ్జనోత్సవాలు ప్రశాంతంగా జరుపుకోవాలి

## జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్ ఐపీఎస్





**కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్3 (నినాదం) :** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలో గణేష్ నిమజ్జనోత్సవాలను శాంతి భద్రతల మధ్య సాఫీగా జరుపుకోవాలని జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్ ఐపీఎస్ తెలిపారు. బుధవారం ఎస్పీ కాంతిలాల్ పాటిల్ కాగజ్‌నగర్ లోని నిమజ్జన ప్రదేశమైన పెద్దవాగు ను కాగజ్ నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్ల, ఆసిఫాబాద్ ఏఎస్పి చిత్తరంజన్ తో కలిసి పరిశీలించి, సంబంధిత అధికారులకు, పోలీస్ అధికారులకు పలు సూచనలు చేశారు.ఎస్పీ మాట్లాడుతూ గణేష్ శోభాయాత్ర జరిగే మార్గాల్లో ఎలాంటి ఆటంకాలు లేకుండా అన్ని రకాల చర్యలు చేపట్టాలని, నిమజ్జన ప్రాంతం వద్ద ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తుగా ప్రత్యేక భద్రతా చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లా ప్రజలందరూ నిబంధనలు పాటిస్తూ, పోలీసులు ఇచ్చే సూచనలకు సహకరించి గణేష్ నిమజ్జనోత్సవాలను విజయవంతంగా జరుపుకోవాలని ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో కాగజ్ నగర్ మున్సిపల్ కమిషనర్ రాజేందర్, కాగజ్ నగర్ రూరల్ సిఐ కుమారస్వామి, కాగజ్ నగర్ టౌన్ సిఐ ప్రేమ్ కుమార్, డి.వై.ఈ.ఈ రమాదేవి, కాగజ్ నగర్ రూరల్ ఎస్సై సందీప్ కుమార్, పాల్గొన్నారు.

**గణేష్ నిమజ్జనానికి సర్వం సిద్ధం : ఎస్పీ కాంతిలాల్ పాటిల్**

గణేష్ నిమజ్జనోత్సవాలను శాంతి భద్రతల మధ్య సాఫీగా నిర్వహించేందుకు జిల్లా పోలీస్ శాఖ సంసిద్ధంగా ఉందని ఎస్పీ కాంతిలాల్ పాటిల్ తెలిపారు. కాగజ్‌నగర్ లోని నిమజ్జన ప్రదేశమైన పెద్దవాగు ను కాగజ్ నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్ల,ఆసిఫాబాద్ ఏఎస్పి చిత్తరంజన్ తో కలిసి పరిశీలించి, సంబంధిత అధికారులకు, పోలీస్ అధికారులకు పలు సూచనలు చేశారు. ఎస్పీ మాట్లాడుతూ గణేష్ శోభాయాత్ర జరిగే మార్గాల్లో ఎలాంటి ఆటంకాలు లేకుండా అన్ని రకాల చర్యలు చేపట్టాలని, నిమర్జన ప్రాంతం వద్ద ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తుగా ప్రత్యేక భద్రతా చర్యలు తీసుకోవాలని తెలిపారు. నిమర్జన ప్రాంతం వద్ద వినాయక ప్రతిమల నిమర్జనాల కోసం క్రేన్లు, లైట్ల ఏర్పాటు, నిమజ్జన ఘాట్ల వద్ద ఈతగాళ్లతో పాటు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయాలని తెలిపారు. జిల్లా ప్రజలందరూ నిబంధనలు పాటిస్తూ, పోలీసులు ఇచ్చే సూచనలకు సహకరించి గణేష్ నిమజ్జనోత్సవాలను విజయవంతంగా జరగడానికి సహకరించాలని ఎస్పీ విజ్ఞప్తి చేశారు.

# కుల మతాలకు అతీతంగా నిలిచిన ముస్లిం యువకుడు



**చెన్నూరు సెప్టెంబర్ 3(నినాదం) :** చెన్నూరు పట్టణంలోని శిశు మందిర్ స్కూల్ వీధిలో త్రినేత్ర యువ గణేష్ మండలికి,12వ వార్డు యువకుడు జలీల్ (జల్లు) 20,000 రూపాయల విరాళం అందించారు కులమతాలకు అతీతంగా సమాజ సేవలో ముందుండే యువకుడు జలీల్ ఈ సాయం అందించడం స్థానికంగా అందరూ అభినందించారు. త్రినేత్ర యువ గణేష్ మండలి సభ్యులు మాట్లాడుతూ కులమతాలకు అతీతంగా జలీల్ విరాళం ఇవ్వడం స్థానికంగా చెన్నూరులో అందరికీ ఆదర్శంగా నిలిచారు జలీల్ సహాయం నిజంగా ప్రశంసనీయం అని పట్టణ వాసులు అన్నారు ఇలాంటి విరాళాలు సమాజంలో ఐక్యతను పెంపొందిస్తాయి" అని అభినందించారు జలీల్ సేవా భావం 12వ వార్డుకే కాకుండా మొత్తం చెన్నూరు కి గర్వకారణమని వార్డు సభ్యుడు పట్టణ వాసులు అభినందించారు....

# మండలంలోని గణేష్ మండపాలను సందర్శించిన పడాల





**సుల్తానాబాద్, సెప్టెంబర్ 03 (నినాదం):** సుల్తానాబాద్ మండలంలోని నారాయణరావుప ల్లి, గర్రెపల్లి, భూపతిపూర్ గ్రామాలలో ఏర్పాటు చే సిన శ్రీ వినాయక మండపాలను బుధవారం కాం గ్రెస్ నాయకుడు, మండల సర్పంచుల ఫోరం మా జీ అధ్యక్షుడు పడాల అజయ్ గౌడ్ సందర్శించా రు. ఈ సందర్భంగా గ్రామాల ప్రముఖులతో కలిసి ప్రత్యేక పూజలు పాల్గొని గణనాధుని దీవెనలు పొందారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి డైరెక్టర్ బక్కయ్య,డీసీఎంఎస్ మాజీ డైరెక్టర్ జానీ,మాజీ స ర్పంచ్ రాజిరెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్ వెంకన్న పటేల్, సతీష్ రెడ్డి, చిన్నయ్య మాజీ ఉపసర్పంచ్ మధు తో పాటు మాజీ సర్పంచులు, ఉప సర్పం చులు, మాజీ ఎంపీటీసీలు, గ్రామ శాఖ అధ్యక్షులు మహిళా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కాకతీయుల కళా సంపద అద్భుతం





**శిల్ప సంపదను భావితరాలకు అందేలా చూడాలి**

**సాన్‌ఫ్రాన్సిస్కో, బ్రూనై భారత కాన్సుల్ ఐఎఫ్ఎస్ బృందం**

**కలెక్టర్‌తో కలిసి, రామప్ప, కోటగుళ్ల సందర్శన**

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):** యూనెస్కో గుర్తింపు పొందిన ప్రసిద్ధిగాంచిన రామప్ప ఆలయాన్ని భారత విదేశాంగ శాఖకు చెందిన సాన్‌ఫ్రాన్సిస్కోలోని భారత కాన్సుల్ జనరల్ శ్రీకర్ కె రెడ్డి, బ్రూనై భారత హై కమిషనర్ రాము అబ్బగానీ, ఐఎఫ్ఎస్ ఉన్నతాధి కారులు బుధవారం దేవాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా వారు రామప్ప దేవాలయ చారిత్రక ప్రాముఖ్యత, విశిష్ట శిల్పకళా నైపుణ్యాన్ని అడిగి తెలుసుకున్నారు. ఆలయ అర్చకులు స్వాగతంపలికి ప్రత్యేక పూజలు చేసి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఆలయ విశిష్టతను టూరిజం గైడ్ వివరించగా ఆలయ శిల్ప కళా అద్భుతంగా ఉందని కొనియాడారు. కాకతీయుల వారసత్వ సంపదను ప్రతిబింబించే ఈ అద్భుత కట్టడం యునెస్కో ప్రపంచ వారసత్వ సంపదగా గుర్తింపు పొందిన దేవాలయాన్ని దర్శించుకోవడం గర్వకారణమని వారు పేర్కొన్నారు.

**కాకతీయుల నిర్మాణాలు అద్భుతం**

కాకతీయుల నిర్మాణాలు ఎంతో అద్భుతమని భారత విదేశాంగ శాఖకు చెందిన సాన్‌ఫ్రాన్సిస్కోలోని భారత కాన్సుల్ జనరల్ శ్రీకర్ కె రెడ్డి, బ్రూనై భారత హై కమిషనర్ రాము అబ్బగాని ఉన్నతాధికారులు అన్నారు. బుధవారం కాకతీయుల కళాక్షేత్రం శ్రీభవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళను కలెక్టర్ రాహుల్‌శర్మతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా కోటగుళ్ల పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు పూర్ణ కుంభంతో ఘన స్వాగతం పలికారు. అనంతరం గణపతి, నందీ శ్వర, గణపేశ్వర, పూజలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. పూజా కార్యక్రమాల అనంతరం తాళ్ల పల్లి యాదగిరి గౌడ్ అధికారుల బృందానికి ఆలయ విశిష్టతను వివరించారు. ఆలయ ప్రాంగణంలో ఉన్న శివ ద్వారా పాలక విగ్రహాలను చూసి ఫోటోలు వీడియోలు చిత్రీ కరించుకున్నారు. పూజా కార్యక్రమాల అనంతరం అర్చకులు నాగరాజు అధికారుల బృందాన్ని శాలువాలు, పూలమాలతో ఘనంగా సన్మానించి ఆశీర్వచనాలు తీర్థ ప్రసాదాలను అందజేశారు. కార్యక్రమంలో గణపురం తహసిల్దార్ సత్యనారాయణ స్వామి, ఎంపీడీవో ఎల్ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

**విద్యార్థులతో భోజనం చేసిన కలెక్టర్**

**మధ్యాహ్న భోజన నాణ్యతపై కలెక్టర్ ఆరా**

**కలెక్టర్ బాదావత్ సంతోష్**




**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, సెప్టెంబర్3 (నినాదం):** నాగర్‌కర్నూల్‌జిల్లా మండలకేంద్రంలోని శ్రీపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను బుధవారం కలెక్టర్ బాదావత్ సంతోష్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. తనిఖీలు భాగంగా పాఠశాల పరిసరాలను పరిశీలించి, విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజన నాణ్యతను తనిఖీ చేశారు. భోజనం నాణ్యంగా ఉందా? మెనూ ప్రకారం ప్రతిరోజు సరైన వంటకాలు అందుతున్నాయా? అని విద్యార్థులను ప్రశ్నించి, వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. పాఠశాలలో ఆరోతరగతి నుండి తొమ్మిదవ తరగతి వరకు కొనసాగుతున్న ఉన్నతి లక్ష్యాలపై కలెక్టర్ ప్రధానోపాధ్యాయుడితో ఆరా తీశారు. సబ్జెక్టుల్లో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించి రానున్న వార్షిక పరీక్షలకు ఇప్పటినుండే విద్యా ర్థులను సంసిద్ధం చేసేలా ఉపాధ్యాయుల కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. ఉన్నతి లక్ష్యాలను అధిరోధించేలా సబ్జెక్టు ఉపాధ్యాయులు తమ బోధన నైపుణ్యాలతో విద్యార్థుల బోధన అభ్యసనాలను మరింతగా అభివృద్ధి పరచాలని కలెక్టర్ ఉపాధ్యాయులకు సూచించారు. తరువాత కలెక్టర్ విద్యార్థులతో కలిసి భోజనం చేస్తూ వారితో స్నేహపూర్వకంగా మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులను ప్రోత్సహిస్తూ, "ఉన్నత చదువులు చదివి పెద్దస్థాయికి ఎదగాలంటే విద్యార్థి దశ నుంచే క్రమశిక్షణతో ముందుకు సాగాలి" అని సూచించారు. పాఠశాల విద్య కేవలంపాఠ్యాంశాలకే పరిమితంకాకుండా, మంచి విలువలు, నైపుణ్యాలు కూడా అలవర్చు కోవాలని విద్యార్థులకు స్పష్టంగా చెప్పారు. క్రమశిక్షణతో పాటు ఆరోగ్యకరమైన ఆహారం కూడా విద్యార్థుల అభివృద్ధికి ఎంతో ముఖ్యమన్నారు. విద్యార్థుల సమస్యలను తెలుసుకోవడానికి ఎప్పుడూ తాము అందుబాటులో ఉంటామని కలెక్టర్ హామీ ఇచ్చారు. చదువుకుంటేనే విద్యార్థులకు మంచి భవిష్యత్తు ఉంటుంది. ప్రతివిద్యార్థి క్రమశిక్షణతో చదువుకుని ఉన్నత శిఖరాలు, అధిరోహించాలని ఆకాంక్షించారు. పాఠశాలకు విద్యార్థులు ప్రతిరోజు హాజరయ్యేలా చూడాలని పాఠశాలకు విద్యార్థులు గైర్హాజరయ్యకుండా తల్లిదండ్రులతో సమావేశం ఏర్పాటు చేసి వారి వివరాలను తల్లిదండ్రులకు వెల్లడించాలని ఉపాధ్యాయులకుతెలిపారు. కలెక్టర్ వెంట పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రమేష్, పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, అధికారులు పాల్గొన్నారు.

# ఈ కార్యాలయంలో స.హ చట్టం అధికారులు లేనట్లేనా..?

**బోర్డు ఉన్నా.. లేని అధికారుల పేర్లు..!**





**వనపర్తి ప్రతినిధి, సెప్టెంబర్ 3 (నినాదం)** ఈ కార్యాలయంలో సమాచార హక్కు చట్టం అధికారులు ఉన్నారా.. లేదా..అనే అనుమానం వ్యక్తంఅవుతుంది..? కార్యాలయం లోపలికి వెళ్లే ప్రధాన ద్వారం వద్దనే పెద్ద సైజులో బోర్డు ఏర్పాటు చేశారు.. కానీ అందులో సమాచార అధికారుల పేర్లు రాయలేదు..ఇది వనపర్తి జిల్లా కేంద్రంలోని కేడీఆర్ నగర్‌లో ఉన్న ఫారెస్ట్ రేంజ్ అధికారి కార్యాలయంలో స.హ చట్టం అమలు తీరుపై నిర్లక్ష్యం కనబడుతుంది. ప్రభుత్వ కార్యాలయాల్లో పారదర్శకత, జవాబుదారీతనం ఉండాలన్న ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం సమాచార హక్కు చట్టం–2005ను తీసుకొచ్చింది. ప్రభుత్వాల నుండి వివిధ అభి వృద్ధి, సంక్షేమ పథకాలకు వివిధ కార్యాలయాలకు నిధులు విడుదలచేస్తే అవి ఏఏ పనులకు ఎన్నినిధులు ఖర్చు పెట్టారు.. ఎంతమిగిలింది.. పనుల నాణ్యత తదితర వివరాలు ప్రజలు తెలుసుకునేందుకు ఈచట్టం ఉపయోగ పడుతుంది. కానీ వనపర్తి ఫారెస్ట్ రేంజ్ కార్యాలయంలో స.హ చట్టం క్రింద నియమించబడిన అధికారులు ఇక్కడి నుండి బదిలీ అయిన కొత్తవారికి సహాయ పౌర సమాచార అధికారి, పౌర సమాచార అధికారి, అప్పిలేట్ అధికారులను కొత్తవారిని నియమించి స.హ చట్టం బోర్డులో పేర్లు, హెూదా, సెల్ నెంబర్ రాయాల్సి ఉంటుంది. కానీ ఎంతోమంది అధికారులు ఇక్కడి నుండి బదిలీ అయిన బోర్డులో పేర్లు రాయకుండా అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహ రిస్తున్నారని విమర్శలు వస్తున్నాయి. ఈ కార్యాలయంలో సమాచార హక్కు చట్టం పనిచేస్తుందో లేదో అనే అనుమానం వ్యక్తం అవు తుంది. ఇటీవల రాష్ట్ర సమాచార హక్కు చట్టం కమిషనర్లు వనపర్తి వచ్చి కలెక్టర్ కార్యాలయంలో సమాచార అధికారులు, అప్పిలేట్ అధికారులకు సమాచార హక్కు చట్టం అమలు తీరుపై అవగాహన కల్పించారు. ప్రజల నుండి వచ్చే దరఖాస్తులకు తప్పకుండా సమాచారం ఇవ్వాలని, తమ కార్యాలయంలో లేని సమాచారాన్ని సంబంధిత కార్యాలయాలకు దరఖాస్తులు పంపించి సమాచారాన్ని ఇప్పిం చాలని, అడిగిన సమాచారం ఇవ్వకుండా ఉంటే చర్యలు తప్పవని వారు హెచ్చరించారు. కానీ అధికారుల తీరులో మార్పు రాలేదని తెలుస్తుంది. వనపర్తి అటవీ క్షేత్రాధికారి కార్యాలయంలో సమాచార హక్కు చట్టం బోర్డులో పేర్లు రాయకుండా ఉంచడంపై అధికారుల నిర్లక్ష్యం బయటపడుతుంది. సమాచార అధికారుల పేర్లు బోర్డులో ఉంటే ప్రజల నుండి దరఖాస్తులు వస్తాయనే లేక ఎవరికి స.హచట్టం గురించి తెలవకూడదా అనే అనుమానం వ్యక్తం అవుతుంది. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి వనపర్తి ఫారెస్ట్ రేంజ్ కార్యాలయంలో సమాచార హక్కు చట్టం బోర్డులోపేర్లు ఏర్పాటు చేయించాలని పలువురు కోరుతున్నారు.

## సంక్షేమ అభివృద్ధి కలలను
# వేగవంతం చేయాలి
## కలెక్టర్ వెంకటేష్ దోత్రే




**ఆసిఫాబాద్, సెప్టెంబర్ 3 (నినాదం):** జిల్లాలో చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలో గల వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి, కాగజ్ నగర్ సబ్‌కలెక్టర్ శ్రద్ధ శుక్లాలతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లాలోని మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, ఉపాధి హామీ పథకం ఎ.పి.ఓ.లు, సెర్ప్ ఎ.పి.ఎం.లు, హౌసింగ్ ఇంజనీరింగ్ అధికారులతో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం, లబ్ధిదారులకు బ్యాంకు లింకేజీ ద్వారా రుణ సదుపాయం, వన మహెూత్సవంలో భాగంగా మొక్కలు నాటడం, పారిశుద్ధ్య పనులపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని, 100 శాతం ఇండ్ల నిర్మాణ పనులు ప్రారంభించాలని తెలిపారు. బేస్‌మెంట్ నిర్మాణం ఆలస్యం చేసేవారిని గుర్తించి బ్యాంకు లింకేజీ, మండల సమాఖ్య ద్వారా ఇండ్ల నిర్మాణం ప్రారంభించని వారికి లక్ష రూపాయలు రుణము అందించే విధంగా చర్యలు తీసుకోవాలని, విడతల వారీగా లబ్ధిదారుల పాత్రలో నిధులు జమ చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రధాన మంత్రి జన్ మన్ పథకం క్రింద పి.వి.టి.జి లకు 100 శాతం ఇండ్లు మంజూరు చేయడం జరుగుతుందని, అర్హులైన లబ్ధిదారుల జాబితా అందించాలని తెలిపారు. పనుల జాతర కార్యక్రమంలోభాగంగా గ్రామపంచాయతీ కార్యాలయ భవనాలు, అంగన్వాడి కేంద్రాల భవనాలు, పశువుల షెడ్లు, పౌల్ట్రీ షెడ్, గోట్ షెడ్ల నిర్మాణం చేపట్టాలని, ఇంకుడు గుంతల నిర్మాణం చేయాలని తెలిపారు. ఇటీవల కురిసిన భారీ వర్షాల వలన రహదారులపై ఏర్పడిన గుంతలకు వెంటనే మరమ్మతులు చేపట్టాలని, గ్రామాలలో పారిశుద్ధ్య పనులు నిరంతరం నిర్వహించాలని తెలిపారు. గుంతలలో వర్షపు నీరు నిలువకుండా ఎప్పటికప్పుడు తొలగించాలని, దోమల వృద్ధిని అరికట్టే విధంగా ఆయిల్ బాల్స్, బ్లీచింగ్ పౌడర్ పిచికారి చేయాలని తెలిపారు. ఆయిల్ పామ్ పంట సాగుపై రైతులకు అవగాహన కల్పించి సాగు విస్తీర్ణం పెంపొందించే విధంగా ప్రోత్సహించాలని తెలిపారు. వనమహెూత్సవం 2025 కార్యక్రమంలో భాగంగా జిల్లాకు కేటాయించిన లక్ష్యాలను త్వరగా పూర్తిచేసే విధంగా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి దత్తారావు, జిల్లా పంచాయతీ అధికారి బిక్షపతి, హౌసింగ్ పి. డి. తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులతో వెట్టిచాకిరి చేయిస్తున్న ఉపాధ్యాయుడు




**వైరా, సెప్టెంబర్3 (నినాదం):** వైరా మున్సిపాలిటీ పరిధిలోని ఎనిమిదో వార్డు బ్రాహ్మణపల్లిలోని మండల పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో విద్యార్థినీలతో వెట్టిచాకిరి చేపిస్తున్న విష యం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. బుధవారం పాఠశా లలో విద్యార్థులతో రకరకాల పనులు చేయిస్తున్న విషయాన్ని మీడియా ప్రతినిధులు గమనించారు. ఈక్రమంలో విద్యార్థులతో ఎందుకు అలా పనిచేయిస్తున్నారు?.. చదువుకుందామని పాఠశాలకు వచ్చిన విద్యార్థినిలకు మీరు చెప్పే విద్యాబోధన ఇదా అని ప్రశ్నించగా... అంతా మా ఇష్టం మేము వెట్టిచాకిరి చేపించుకుంటాం... తర్వాతే చదువు చెబుతాం... ఎవరికి ఏమి చెప్పాల్సిన అవసరం మాకు లేదని ఉపాధ్యాయుడు అన్నారు. మేము చెప్పిందే ఇక్కడ వేదం అనే విధంగా అక్కడే ఉపాధ్యా యుడు విధానం కనిపిస్తుంది. ఓవైపు ప్రభుత్వం పిల్లలకు నాణ్యమైన విద్యను అందించాలని అన్నిసౌకర్యాలు కల్పిస్తుంటే దానికి విరుద్ధంగా ఇక్కడ ఉపాధ్యాయులు వారితో వెట్టిచాకిరి చేయించడం కనిపించింది. విద్యాబుద్ధులు నేర్పాల్సిన ఉపాధ్యాయులు విద్యార్థినిలతో ఇలా చాకిరి చేపిస్తే వారికి విద్య ఏ విధంగా అందుతుంది? సంబంధిత జిల్లా విద్యాశాఖ అధికారి తక్షణమే స్పందించి పాఠశాల ఉపాధ్యాయుడిపై చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రులు కోరుతున్నారు.



NINADAM CINEMA

## గ్యాంగ్‌స్టర్ నేపథ్యంలో
# నిశాంఛి





బాలీవుడ్ దర్శకుడు అనురాగ్ కశ్యప్ దర్శకత్వంలో రాబోతున్న తాజా చిత్రం 'నిశాంఛి' జార్ పిక్చర్స్ బ్యానర్‌పై అజయ్ రాయ్, రంజన్ సింగ్ నిర్మిస్తున్నారు. ఈ సినిమాతో ఆయిశ్వర్య థాకరే హీరోగా బాలీవుడ్‌కి పరిచయం అవుతుండగా, వేదిక పింటో, మోనికా పన్వార్, మహమ్మద్ జీషన్ అయ్యూబ్ , కుముద్ మిశ్రా(ఔషపష ఃరసశ) కీలక పాత్రల్లో నటించారు. ఈ సినిమా సెప్టెంబర్ 19న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ సందర్భంగా మూవీ నుంచి -ట్రైలర్‌ను విడుదల చేసింది చిత్రయూనిట్. గ్యాంగ్‌స్టర్ కథాంశంతో రాబోతున్న ఈ సినిమా ట్రైలర్ ప్రస్తుతం ఆకట్టుకుంటుంది.

# మళ్లీ నటించాలనే ఉంది
## గోవా బ్యూటీ ఇలియానా

గోవా బ్యూటీ- ఇలియానా గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. దేవదాసు సినిమాతో తెలుగు తెరకు పరిచయమైన ఈ నటి ఆ తర్వాత రాఖీ, పోకిరి, జల్సా వంటి సూపర్‌హిట్‌లను అందుకోవడమే కాకుండా స్టార్ నటిగా గుర్తింపు తెచ్చుకుంది. ఒకప్పుడు స్టార్ నటిగా రూల్ చేసిన ఈ భామ ప్రస్తుతం సినిమాలు మానేసి ఫ్యామిలీతో సమయం గడుపుతున్న విషయం తెలిసిందే. 2023లో మైఖేల్ డోలన్ అనే వ్యక్తిని వివాహం చేసుకున్న ఇలియానా ఇద్దరు బిడ్డలకు జన్మనిచ్చింది. అయితే గత కొన్ని రోజులుగా ఫ్యామిలీతోనే గడుపుతున్న ఈ భామ.. తాజాగా మళ్లీ సినిమాలు చేయబోతున్నట్లు ప్రకటించింది. ప్రస్తుతం తాను తన ఇద్దరు కొడుకుల సంరక్షణలో బిజీగా ఉన్నానని, అందుకే సినిమాలకు విరామం తీసుకున్నానని ఇలియానా చెప్పింది. అలాగే అభిమానులు నన్ను ఎంతగా మిస్ అవుతున్నారో నాకు తెలుసు. నటన అంటే నాకెంతో ఇష్టం. తెరపై కనిపించడం, విభిన్నమైన పాత్రలు పోషించడం, సెట్‌లో ఉండే సందడి... ఇవన్నీ నాకు చాలా ఇష్టం. నా కెరీర్‌లో ఎంతోమంది గొప్ప వారితో కలిసి పనిచేసే అవకాశం రావడం నా అదృష్టం అని ఇలియానా అన్నారు. అయితే పిల్లల బాధ్యతకు తాను మొదటి ప్రాధాన్యం ఇస్తున్నానని, అందుకే కొద్ది రోజులు ఆగి మళ్లీ వస్తానని ఆమె తెలిపారు. తిరిగి వచ్చే ముందు మానసికంగా, శారీరకంగా సిద్ధం కావడానికి కొంత సమయం పడుతుంది. ఏ పని చేసినా దానికి పూర్తిగా న్యాయం చేయాలనుకుంటాను అని ఆమె ఇలియానా తెలిపారు.

# అనుకున్న సన్నివేశాలు మిస్ అయ్యాం
## హరిహరవీరమల్లుపై దర్శకుడు క్రిష్



**పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ పాన్-ఇండియా సినిమాగా వచ్చిన హరి హర వీర మల్లు బాక్సాఫీస్ వద్ద అనుకున్నంతగా కలెక్షన్లను రాబట్టలేక పోయింది. కేవలం కలెక్షన్ల పరంగా మాత్రమే కాకుండా కంటెంట్ కూడా ప్రేక్షకుల అంచనాలకు ఏమాత్రం రీచ్ కాలేదని టాక్.**

ఈ సినిమాకు మొదట దర్శకుడిగా ఉన్న క్రిష్ జాగర్లమూడి సినిమా మధ్యలో తప్పుకోవడంతో, తర్వాత సినిమా దర్శక బాధ్యతలు జ్యోతి కృష్ణకి చేపట్టిన సంగతి తెలిసిందే. అయితే, తాజాగా ఘాటి సినిమా ప్రమోషన్స్ సందర్భంగా దర్శకుడు క్రిష్ హరి హర వీర మల్లులోని కొన్ని కీలక విషయాలను బయటపెట్టాడు. ఆయన చెప్పినదాని ప్రకారం.. తాను తెరకెక్కించిన ఎక్కువ సన్నివేశాలు ఢిల్లీ దర్బార్ నేపథ్యంలోనే జరుగుతాయి. అందుకోసం అన్నపూర్ణ స్టూడియోస్‌లో ప్రత్యేకంగా ఒక అద్భుతమైన సెట్ వేసి వాటిని తీశాం. ముఖ్యంగా పవన్ కళ్యాణ్ ఒక ఛాండెలియర్‌పై జరిగే ఫైట్ సీక్వెన్స్ లో అద్భుతంగా యాక్ట్ చేశారు. కానీ, ఈ ఎపిసోడ్ కథ ఢిల్లీకి వెళ్లిన తర్వాత వస్తుంది. ఇందుకు సంబంధించి దాదాపు 40 నిమిషాల ఫుటేజ్ సెకండ్ పార్ట్ కోసం ఉంచామని తెలిపారు.

అలాగే పవన్ కళ్యాణ్ స్వయంగా ఫైట్స్‌లో పాల్గొని అద్భుతంగా పని చేశారన్నారు. ఆయన ఔరంగజేబ్ దర్బార్‌కి వెళ్లి సూటిగా సవాల్ చేస్తారని, మొఘల్ చక్రవర్తి కోసం ప్రత్యేకంగా చేసిన సింహాసనంపై కూర్చొని, అక్కడి నుండి కోహినూర్ వజ్రం దొంగిలించే సన్నివేశం ఉందంటూ సినిమా విశేషాలను రివీల్ చేశారు. ఇలాంటి ఎన్నో మంచి సన్నివేశాల ఫుటేజ్ ఇంకా ప్రేక్షకుల ముందుకు రావాల్సి ఉందని ఆయన అన్నారు. నేను పవన్ కళ్యాణ్ పై నా ప్రేమను ఈ సినిమాతో చూపించాను అని క్రిష్ వెల్లడించారు.


# సుదీప్....మార్క్ సినిమా టైటిల్ గ్లింప్స్ విడుదల



కన్నడ స్టార్ హీరో కిచ్చా సుదీప్ నటిస్తున్న 47వ చిత్రానికి 'మార్క్' టైటిల్ ఖరారు చేశారు. సినిమా – టైటిల్ గ్లింప్స్ రిలీజ్ చేశారు. 'మార్క్' చిత్రాన్ని టీజీ త్యాగరాజన్ సమర్పణలో సత్యజ్యోతి ఫిలింస్, కిచ్చా క్రియేషన్స్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. సెంథిల్, త్యాగరాజన్, అర్జున్ త్యాగరాజన్ నిర్మాత లుగా వ్యవహరిస్తున్నారు. భారీ యాక్షన్ డ్రామా కథతో దర్శకుడు విజయ్ కార్తికేయా ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నారు. 'మార్క్' సినిమా ఈ క్రిస్మస్ పండగకు పాన్ ఇండియా స్థాయిలో గ్రాండ్ థియే ట్రికల్ రిలీజ్‌కు రెడీ అవుతోంది.

# ప్రపంచానికి కెన్యా ప్రకృతి దృశ్యాలు

**రాజమౌళి సినిమాపై ఆ దేశ మంత్రి వ్యాఖ్య**



మహేశ్‌బాబు హీరోగా రాజమౌళి తెరకెక్కిస్తున్న చిత్రం 'ఎస్ఎస్ఎంబి29' (వర్కింగ్ టైటిల్). భారీ బడ్జెట్‌తో ఈ సినిమా రూపొందుతున్న సంగతి తెలిసిందే. అదే స్థాయిలో విడుదల చేసేందుకు రాజమౌళి ప్లాన్ చేశారు. కెన్యాలో షూటింగ్ చేస్తున్న సందర్భంగా.. ఆ దేశ మంత్రి ముసాలియా ముదావాదిని మూవీ టీమ్ మర్యాదపూర్వకంగా కలిసింది. భేటీ అనంతరం ముఖ్యాంశాలను సోషల్ మీడియాలో అక్కడి మంత్రి పోస్టు చేశారు. రెండు దశాబ్దాలుగా రాజమౌళి సినీ ఇండస్ట్రీలో కొనసాగుతున్నారు. చాలా శక్తిమంతమైన కథనా లను, విజువల్స్‌ను, లోతైన సాంస్కృతిని ప్రపంచానికి చాటిచెప్పడంలో ఆయన ఎంతో ప్రసిద్ధి చెందారు. తూర్పు ఆఫ్రికా అంతటా పర్యటించిన అనంతరం 120 మందితో కూడిన రాజమౌళి టీమ్ కెన్యాను ఎంచుకుంది. మసాయి మరా మైదానాల నుంచి మొదలు సుందరమైన నైవాషా, ఐకానిక్‌అంబోసెలి వంటి ప్రాంతాలు ఆసియాలోనే అతిపెద్ద చలన చిత్రంగా తెరకెక్కుతున్న మూవీలో భాగం కాబోతున్నాయి. 120 దేశాల్లో ఈ మూవీని విడుదల చేసేందుకు చిత్రబృం దం ప్లాన్ చేస్తోంది. ఈ చిత్రం ప్రపంచ వ్యాప్తంగా 100 కోట్ల మందికిపైనే చేరువయ్యే అవకాశం ఉంది. కెన్యాలో షూటింగ్ చేయడం ఒకమైలురాయిగా నిలిచిపో తుంది. ప్రపంచ వేదికపై మా దేశ అందాలను, ఆతిథ్యాన్ని, సుందర దృశ్యాలను చూపడంలో ఈ సినిమా శక్తిమంతంగా పని చేయనుంది. ఎస్ఎస్ఎంబీ 29 చిత్రంతో కెన్యా తనచరిత్రను ప్రపంచంతో పంచుకోవడానికి సిద్ధంగా ఉంది. ఈ విషయంలో గర్వంగా ఉంది అని ముసాలియా ముదావాది పేర్కొన్నారు. అమెజాన్ అడవుల నేపథ్యంలో సాగే ఈ కథలో పలువురు విదేశీ నటులు కనిపించనున్నారు. భారతీయ భాషలతోపాటు, విదేశీ భాషల్లోనూ దీనిని అనువదించ నున్నట్లు ఇప్పటికేవార్తలు వచ్చిన విషయం తెలిసిందే. భారతీయ చిత్ర పరిశ్రమలో ఇప్పటివరకూ చూడని సరికొత్త ప్రపంచాన్ని రాజమౌళి చిత్రంతో ఆవిష్కరించనున్నారనిరచయిత విజయేంద్రప్రసాద్ గతంలో ఓ ఇంటర్వ్యూలో తెలిపారు.

# వస్తాను..ఎలా అన్నది చెప్పను

**మంత్రి నిమ్మల కూతురు పెళ్లికి ఆహ్వానంపై బాలకృష్ణ**



త్వరలో ఏపీలో మంత్రి, పాలకొల్లు శాసన సభ్యుడు నిమ్మల రామనాయడు కుమార్తె వివాహం జరగనుంది. ఈ క్రమంలో ఆయన నందమూరి బాలకృష్ణను వివాహానికి ఆహ్వానించారు. దీంతో ఆయన ఆసక్తికరంగా స్పందించారు. వస్తానని ఎలా వస్తానో చెప్పనని తెలిపారు. ఈ విషయాన్ని రామానాయుడు సోషల్ మీడియా వేదికగా షేర్ చేశారు. ఈ మేరకు బాలకృష్ణను ఆహ్వానిస్తున్న వీడియో సైతం షేర్ చేశారు. హైదరాబాద్ ప్రసాద్ ల్యాబ్స్ లో హిందూపురం ఎమ్మెల్యే, సినీ హీరో బాలకృష్ణ గారు ను కలిసి పాలకొల్లులో ఈనెల 24వ తేదీన జరగబోయే నా కుమార్తె శ్రీజ వివాహ శుభలేఖ అందజేసి రమ్మని ఆహ్వానించగా వస్తానని ఎలా వస్తానో చెప్పనని తెలిపారు. మరియు ప్రముఖ చిత్ర దర్శకుడు బోయపాటి శ్రీను గారు ను కూడా రమ్మని ఆహ్వానించడం జరిగింది అని రామానాయుడు పేర్కొన్నారు.

Printed, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai EnterprisesPlot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S).
Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, PRGI.REGN.NO. APTEL /2003/11288, Gmail: ninadamnews@gmail.com, CELL : +91 83330 68787